# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఇప్పటి దాకా కృష్ణుడు అర్జునుడికి సాంఖ్యయోగము, కర్మయోగము బోధించాడు. మొదట కర్మయోగము అంటే నిష్కామ కర్మయోగము అనుసరించియున్నాడు. దానితో చిత్తము నిర్మలము అవుతుంది. జ్ఞానము ఉదయిస్తుంది. కర్మయోగములో అనుసరించవలసిన పద్ధతులు, చిత్తశుద్ధికి కావలసిన కర్మాచరణము అన్నీ చక్కగా చెప్పాడు. అంటే జ్ఞానము సంపాదించడానికి పునాది వేసాడు భగవానుడు ఇప్పుడు జ్ఞానయోగాన్నిబోధిస్తున్నాడు. ఈ ఆధ్యాయంలో జ్ఞానం గురించి ఎక్కువగా చెప్పబడినా అక్కడక్కడ కర్మయోగం గురించి కూడా చెప్పబడింది. ఈ విషయాలన్నీ చెప్పబోయే ముందు కృష్ణుడు అర్జునుడి మనసును కాస్తంత దారి మళ్లించాడు. ఎందుకంటే 2.3 అధ్యాయాలు చాలా క్లిష్టమైనవి. ఇంకా అదే మాదిరి చెప్పుకుంటూ పోతే అర్జునుడికి విసుగు రావచ్చు అందుకని చిన్న డైవర్షన్ అది కూడా అర్థవంతమైన డైవర్షన్. ఈ జ్ఞాన కర్మయోగములు ఇప్పటివి కావు అతి ప్రాచీనమైనవనీ, కాల వశాత్తు కాలగర్భంలో కలిసిపోగా ఇప్పుడు తాను మరలా దానిని అర్జునుడి ద్వారా లోకానికి తెలియబరుస్తున్నాను అని పలికాడు భగవానుడు, ఆమాట అనగానే అర్జునుడికి చిన్న సందేహం కలిగింది. అదేమిటో చూద్దాం.

*శ్రీగగనానువాచ:*

*1. ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ |*
*వివస్వాన్మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ || ||*

అర్జునా! పైన చెప్పబడిన యోగమును నేను ఇంతకు ముందు సూర్యునికి ఉపదేశించాను సూర్యుడు దానిని మనువుకు ఉపదేశించాడు. మనువు ఆ యోగమును ఇక్ష్వాకువుకు చెప్పాడు. ఇప్పటి దాకా చెప్పబడిన సాంఖ్యయోగము, కర్మయోగము ఈ నాటిది కాదు. నేను ఈ నాడు నీకోసం చెబుతునది కాదు. ఈ జ్ఞానం పరంపరగా వస్తూ ఉంది. ఈ జ్ఞానాన్ని నేను ఏనాడో సూర్యునికి చెప్పాను. దానిని సూర్యుడు వైవస్వత మనువునకు ఉపదేశించాడు. మనువు ఇక్ష్వాకువునకు బోధించాడు. (ఈ ఇక్ష్వాకువు శ్రీరామచంద్రుని వంశకర్త, ఆయన అయన సూర్యవంశ క్షత్రియుడు, అందుకే ఇనకుల తిలకా అని కూడా అంటారు.) ఆ ప్రకారంగా ఈ యోగము. లోకములో విస్తరించింది. కాలానుగుణంగా ఆ జ్ఞానం నశించిపోయింది. అందుకే ఇప్పుడు నీకు ఈ జ్ఞానాన్ని బోధిస్తున్నాను. అని అన్నాడు కృష్ణుడు, ఈ యోగమును అభ్యాసము చేసిన వారందరూ ఋషులు. రాజర్షులు. వైవన్వత మనువు, ఇక్ష్వాకువు ఇద్దరూ క్షత్రియులు. చక్రవర్తులు. అర్జునుడు కూడా క్షత్రియుడు,

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



కాబట్టి ఈ యోగమును ఆచరించడానికీ, ఋషి కావడానికి కులముతో వర్ణముతో సందింధము లేదు. బాహ్మణులైనా క్షత్రియులైనా వారు ఋషిత్వము పొందనచ్చు క్షత్రియుడు అయిన విశ్వామిత్రుడు బ్రహ్మజ్ఞానము పొంది బ్రహ్మర్షి అనిపించుకున్నాడు అని మనకు తెలుసు. కాబట్టి ఈ యోగమును అచరిస్తే వారందరూ ఋషులు అవుతారు అని అన్నాడు భగవానుడు.

2. ఏవం పరంపరాప్రాప్తమిమం రాజర్షయో విదుః |
స కాలేనేహ మహతా యోగో నష్టః పరంతప || ||

ఈ ప్రకారంగా సూర్యుని నుండి వైవస్వత మనువుకు, ఆయన నుండి ఇక్ష్వాకు మహారాజు ఆయన నుండి ఆయన కుమారులు, శిష్యలకు పరుపరాగతంగా అభించింది. వారంద్దరు ఈ యోగమును భక్తి శ్రద్ధలతో ఆచరించి రాజర్షులు అయ్యారు. ఈ యోగము ఈ ప్రకారంగా పరంపరానుగతంగా లోకానికి సంక్రమించింది. కాలం గడిచేకొద్దీ, ఈ యోగము అంతరించి పోయింది. ఎవరికీ తెలియకుండా పోయింది.

ఈ యోగము మొట్టమొదట రాజర్షులకు ఉపదేశించబడింది. రాజర్షి అంటే ఎవరు క్షత్రియుడిగా జన్మ ఎత్తి తరువాత ఋషిగా మారిన వాడు రాజర్షి అని పిలువబడతాడు. విశ్వామిత్రుడు రాజర్షి అని పలువబడతాడు. (తరువాత బహ్మర్షి అయ్యాడు). పుట్టుకతో రాజుగా పుట్టినా ఆధ్యాత్మ విద్యయందు ఆశక్తి కలిగి ఉంటే అతడు రాజర్షి అవుతాడు. అంటే క్షత్రియత్వము, ఋషిత్వము రెండూ కలిగి ఉంటే వాడు రాజర్షి. ఋషి అనేది ఒక బిరుదు. నిష్కామ కర్మయోగము అవలంబించడం ద్వారా ఆ బిరుదు ఎవరైనా పొందవచ్చును. సామాన్య మానవుడు కూడా మహర్షి కాగలడు. దానికి కావలసిన లక్షణములు ఏవంటే నిష్యామకమ్మ ఇంద్రియ నిగ్రహము, చిత్తము స్వాధీనములో ఉంచుకోవడం, కామ,క్రోధనములు లోభము విడిచిపెట్టి ఆత్మలో మనసును ఐక్యం చేసిన వాడే ఋషి అని పిలువబడతాడు కానీ మహర్షి అని పేరు పెట్టుతున్నంచ మాత్రన ఋషి కాలేడు. పూర్వ కాలంలో ఎందరో రాజులు ఋషులుగా మారారు ముక్తిని పోందరు. కోంత మంది తాము దైనందిన వ్యవహరములలో మునిగి తేలుతున్నామనీ ఈ యోగము ఆచరించడానికి సమయం లేదనీ అది కేవలము సన్యాసులకే సాద్యయమని అంటుంటారు. అది పొరపాటు. నిష్కామ కర్మ ఎవరైనా ఆచరించవచ్చును. పరిపాలనా కార్యక్రామాలు నిర్వహిస్తూ, ఈ యోగము రాజులు అవలంబించగా లేనిది సామాన్యమానవులు అవలంబించడం పెద్ద పని కాదు. రాజులు తెలుసుకొని ఆచరించగలిగిన నిష్కామ కర్మ, ఆత్మజ్ఞానము సామాన్యులకు ఎందుకు సాధ్యపడదు. ఇప్పుడు కూడా అర్జునుడు క్షత్రియుడు కాబట్టి ఆ జ్ఞానమును అర్జునుడి ద్వారా లోకానికి అందించాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



భగవానుడు. కాలామగతంగా ఈ యోగము నష్టము అయింది. అని అన్నారు. అంటే నశించి పోయింది అని కాదు. ఒక సారి పరశురాముడు క్షత్రియులు అందరినీ నాశనం చేసాడు. మిగిలిన ఒకరిద్దరు క్షత్రియులకు ఈ యోగము తెలిసి ఉండదు. ఆ కారణం చేత ఈ యోగము అంతరించి పోయి ఉండవచ్చు, ఇప్పుడు కృష్ణుడు అర్జునుడికి బోధించడం ద్వారా వ్యాప్తిలోనికి వచ్చింది.

దీనినే మరొక విధంగా కూడా చెబుతారు. కాలక్రమేణా ఈ యోగమును ఆచరించే వాళ్లు తక్కువై, కాలానుగుణంగా ఎవరూ ఆచరించని కారణంగా నష్టమైపోయింది. ఈ యోగం ఒకటి ఉన్నది అనీ కూడా ఎవరికీ తెలియని పరిస్థితి వచ్చింది. ఇప్పుడు కృష్ణుడు అర్జునుడికి చెప్పడం ద్వారా మరలా వెలుగులోకి వచ్చింది అని అనుకోవచ్చు.
(ఇది కృష్ణుడి స్వంతము కాదు. పరంపరానుగతంగా వచ్చింది అని ఘంటాపథంగా కృష్ణుడు చెబితే, భగవద్గీతలో కృష్ణుడు హింసాకాండను, పోత్సహించాడు, అని ఇటీవల ఎక్కడో దావా కూడా వేసారు. అలాగే, ఘంటసాల గారు పవిత్రహృదయంతో మృదుమధురంగా ఆలపించిన భగవద్గీత, ఎవరైనా మరణించినపుడు రేడియోలలో, టివిలలో, శ్మశానాలలో పెడుతున్నారు. ఇదంతా ఈ నాటి మానవుల అజ్ఞానానికి నిదర్శనం.)

**3. స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః |**
**భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ || ||**

ఇప్పుడు కూడా నేను నీకు ఎందుకు చెబుతున్నాను అంటే నీవు నాకు బంధువు, మిత్రుడవు, భక్తుడవు. పైగా ఇప్పుడే నన్ను గురువుగా స్వీకరించావు. ఆ కారణం చేత పురాతనమైన ఈ యోగమును నేను నీకు చెప్పాను. ఈ యోగము అతి రహస్యమైనది, అతి ముఖ్యమైనది, ఎవరికీ తెలియనిది అని తెలుసుకో. ఇందులో పురాతనము అనే పదం వాడబడింది. పురాతనము అంటే చాలా కాలం నుండి అమలులో ఉన్నది ప్రస్తుతం నష్టం అయింది అంతే కానీ పాతబడి పోయింది. పనికిరానిది, ఈ నవయుగానికి ఆచరణయోగ్యం కానిది అని అర్థం చేసుకోకూడదు. పురాతనము అంటే మరొక విధంగా కూడా చెప్పవచ్చు ఇది కాల పరీక్షకు నిలిచిన యోగము. పురాతనమైనా ఎప్పటికీ నవీనంగా, కొత్తగా అనిపించేది. పైగా ఎంతో మంది రాజర్షులు ఆచరించి ముక్తిపొందినది కాబట్టి ఈ యోగము అందరికీ ఆచరణయోగ్యము. ఈ యోగము పనిచేస్తుందా లేదా అని ఎవరూ సందేహపడవలసిన పని లేదు. ఎందుకంటే ఎంతో మంది రాజర్షులు దీనిని అనుసరించారు. మంచి ఫలితములను పొందారు. కాబట్టి మనం అందరం కూడా ఆచరించవచ్చు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



మరి అందరినీ వదిలిపెట్టి అర్జునుడికే ఎందుకు చెప్పవలసి వచ్చింది అనే ప్రశ్న మనందరికీ రావచ్చు, ఆ సందర్భాన్ని అర్జునుడే కల్పించుకున్నాడు. మామూలుగా అందరు శంఖాలు పూరించగానే యుద్ధం మొదలు అయి ఉంటే కృష్ణుడికి భగవద్గీత చెప్పే అవకాశం వచ్చి ఉండేది కాదు. తన సైన్యాన్ని, ఎదుటి సైన్యాన్ని చూచి అర్జునుడు మోహంలో పడి పోవడం, విషాదం చెందడం, కాళ్లు చేతులు వణుకుతుంటే, కళ్లనుండి నీరు కారుతుంటే ధనుర్బాణాలు కిందపడేసి చలికిలపడితే, నీవే తప్ప నితం బెరుగ అనే రీతిలో నేను ఏది మంచి ఏది చెడు నిర్ణయించుకోలేక పోతున్నాను, నన్ను నీ శిష్యునిగా స్వీకరించి నాకు తపోభోద చెయ్యి అని అర్జునుడు ప్రాథేయపడితే, అప్పుడు చెప్పాడు కృష్ణుడు, అదీ కూడా అర్జునుడు తనకు మిత్రుడు. తనను గురువుగా స్వీకరించాడు. తన మీద భక్తి శ్రద్ధ కలిగి ఉన్నాడు. అందుకని అర్జునుడు భగవద్గీతను వినడానికి యోగ్యుడు అని తలంచి చెప్తాడు కానీ ధర్మరాజుకు కానీ, విదురుడికి కానీ, ఎవరికంటే వారికి బోధించలేదు.

అర్జున ఉవాచ:

4. అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః |
కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి || ||

ఇప్పుడు అర్జునునికి ఒక సందేహం కలిగింది. దానిని మెల్లగా బయట పెట్టాడు. ఓ కృష్ణా! నీవు పుట్టింది, పెరిగింది నాకూ తెలుసు, అందరికీ తెలుసు. నీవు ఈ కాలంనాటి వాడివి మరి సూర్యుడు, ఆయన కుమారుడు చాలా పురాతనులు. ఈ కాలంలో పుట్టిన నీవు, ఎప్పుడో పుట్టిన సూర్యునికి కర్మ యోగమును ఉపదేశించడం ఎలా సాధ్యం అయింది. కొంచెం వివరించు. అని అడిగాడు.

ఇటువంటి సందేహము సహజంగా ఎవరికైనా వస్తుంది. ఎవరైనా మన దగ్గరికి వచ్చి నువ్వు చాలా గొప్పవాడివి, మీ తాతగారు, మీ ముతగారు నీ గురించి చాలాగప్పగా చెబుతుంటారు అని అన్నారు అనుకోండి, లేద నేను చాలా తెలివికలవాడిని మా తాతకు, ముత్తాతకు కూడా సలహాలు ఇచ్చేవాడిని అని ఎవరన్న అన్నారనుకోండి, మనం నవ్వుకుంటాము. ఎందుకంటే నా ముత్తాత కాలంలో నేను ఉండే అవకాశం లేదు. నాకు మా తాతగారు సరిగా తెలియదు. మరి ముత్తాత నా గురించి గొప్పగా చెప్పడం ఏమిటి? అలాగే వాడికి కూడ వాడి తాతగారే సరిగా తెలియదు. ఇంక ముత్తాతకు సలహాలు ఏం ఇస్తాడు. ఈ సందేహం చాలా సహజం. అటువంటి సందేహమే అర్జునుడికి వచ్చిది. తన ఎదురుగా నిలబడి ఉన్న తన వయసు వాడైన కృష్ణుడు సనాతనుడు అయిన సూర్యునికి ఈ యోగం గురించి చెప్పడం ఏమిటి హాస్యాస్పదం కాకపోతే: అని అనుకున్నాడు. అదే ప్రశ్నఅడిగేసాడు. అప్పుడు కృష్ణుడు అర్జునుడికి ఆత్మ తత్వమును ఉపదేశించాడు.

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



శ్రీభగవానువాచః

5. బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున |
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప || ||

అర్జునా! నీవు, నేను, ఈ నాటి వాళ్లము కాము. నీకు నాకు ఎన్నో జన్మలు గడిచిపోయాయి. కాని గడిచిపోయిన జన్మల గురించి నాకు తెలుసు. నీకు తెలియదు అంతే తేడా.

ఆత్మ జీవాత్మ రెండూ ఒక్కటే. ఆత్మ పరమాత్మస్వరూపము. ఆత్మ దేహంలో ప్రవేశించగానే, ఆదేహములో ఉన్న మనోబుద్ధి అహంకారాలను బట్టి ప్రవర్తిసుంది. అదే మాయ మాయతో కప్పబడిన ఆత్మ జీవాత్మగా పిలువబడుతుంది. పరమాత్మ అధీనంలో మాయ ఉంటుంది. మాయతో కప్పబడి ఉంటుంది జీవాత్మ. పరమాత్మ మాయను ఆధారంగా చేసుకొని ఎన్నో అవతారములను ధరిస్తుంటాడు. పరమాత్మకు ఆయన ఇదివరకు ఎత్తిన జన్మలు అన్నీ బాగా తెలుసు. జీవాత్మకు పూర్వ జన్మ జ్ఞానము ఉండదు. ఎందుకంటే జీవుడు మాయతో, అజ్ఞానముతో కప్పబడి ఉంటాడు. కాబట్టి ఏ శరీరంలో ఉన్నాడో ఆ విషయములే జ్ఞాపకం ఉంటాయి కానీ అంతకు ముందు జన్మలు గుర్తుండవు. పరమాత్మ తాను కోరుకున్న జన్మఎత్తగలడు. జీవుడు తన పురాకృత పాప పుణ్యాలను అనుసరించి మాత్రమే జన్మ ఎత్తగలడు. పరమాత్మకు స్వతంత్రత ఉంది. జీవాత్మకు లేదు. నిజానికి ప్రతి జీవికి కొన్ని కోట్లజన్మలు గడిచిపోయాయి. ఎందరో తల్లులు తండ్రులు ఉన్నారు. కానీ ఏదీ గుర్తు ఉండదు. ప్రస్తుతం మనం మానవ జన్మలో ఉన్నాము. ఈ జన్మలో విషయాలే గుర్తుంటాయి. ఇంతకు ముందు జన్మ విశేషములు గుర్తుండవు.

పుట్టడం వేరు అవతరించడం వేరు. పుట్టడంలో మన ఇష్టం అంటూ ఏమీ లేదు. మన పూర్వజన్మవాసనలను బట్టి వివిధములలైన యోనులలో పుడుతూ ఉంటాము. కాని పరమాత్మ అవతరిస్తాడు. తాను ఎక్కడ పుట్టాలో ఏమి చేయాలో తనకు తానుగా నిర్ణయించుకొని ఆ యోనిలో జన్మిస్తాడు. అవతరించడం పరమాత్మ ఇష్టం మేరకు జరుగుతూ ఉంటుంది. సాధారణ మానవుడికి ఆ స్వతంత్రత లేదు. మానవునికి తాను ఉన్న జన్మగురించే తెలుసు. పరమాత్మకు అంతకు ముందు ఎత్తిన అన్ని అవతారముల గురించి తెలుసు. అందుకే కృష్ణుడు అవతరించాడు. అర్జునుడు పుట్టాడు అని అంటారు. అవతార పురుషుడు అయిన కృష్ణుడికి తాను ఇంతకు ముందు ఎత్తిన అన్ని జన్మల గురించి క్షుణ్ణంగా తెలుసు. కాని అర్జునుడు

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



సామాన్యమానవుడు కాబట్టి కేవలం అర్జునుడుగా పుట్టిన జన్మగురించి మాత్రమే తెలుసు. అంతకు ముందుజన్మల గురించి అర్జునుడికి తెలియదు.

ఇంకొంచెం వివరంగా చెప్పాలంటే పరమాత్మ అవతరించడానికి కారణము లోక కల్యాణము, ధర్మ సంస్థాపన. జీవాత్మ దేహం పొందడానికి అంటే జన్మించడానికి కారణం అతని ప్రారబ్ధ కర్మ. ఆ కర్మలు అనుభవించడానికే జన్మిస్తాడు. పరమాత్మ తన ఇష్టం వచ్చిన రూపంలో, ఇష్టం వచ్చిన చోట జన్మించగలడు. కాని జీవాత్మ తన ప్రారబ్ధ కర్మలను అనుసరించి ఎక్కడ జన్మించాలని ఉంటే ఆ దేహము పొందుతాడు. పరమాత్మ ఈ లోకములోకి వచ్చిన తరువాత ఆయనకు ఈ ప్రాపంచిక విషయములు ఏవీ అంటవు. కేవలం సాక్షిగా చూస్తుంటాడు. కానీ జీవాత్మ దేహం ధరిం చిన తరువాత ప్రాపంచిక విషయాలలో, సంసారంలో కూరుకుపోతాడు. ఇదే అవతారానికి, జన్మించడానికి ఉన్న భేదము.

*6. అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్ |*
*ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా || ||*

నేను ఈ అనంత విశ్వమునకు అధిపతిని. నాకు పుట్టుక చావు లేదు. ఈ ప్రకృతి నా స్వాధీనంలో ఉంది. అయినా నా మాయాశక్తితో నేను పుడుతున్నాను. మరణిస్తున్నాను.

ఇంతకు ముందు శ్లోకంలో నాకు కూడా ఎన్నో జన్మలు గడిచాయి అని కృష్ణుడు తన గురించి తాను చెప్పుకున్నాడు. దానిని గురించి విపరిస్తున్నాడు. నాకు పుట్టుక లేదు. నాకు చావు లేదు. నేను అందరికీ ఈశ్వరుడను. నేను ఎవరి అధీనములో లేను. ప్రకృతి నా అధీనములో ఉంది, మాయ నా అధీనంలో ఉంది. నా మాయతో నేను నాకు కావలసిన చోట కావలసిన విధంగా అవతరిస్తుంటాను. అని స్పష్టంగా చెప్పాడు పరమాత్మ. దీని వలన మనం తెలుసుకోవలసినది మన పుట్టుక, చావు మన చేతుల్లో లేవు. పరమాత్మకు మన మాదిరి పుట్టుక చావు లేదు . వయసుతో వచ్చే మార్పులు లేవు. ఆయన ఇష్టం వచ్చినట్టు పుడతాడు. వచ్చినపని అయిపోగానే వెళ్లిపోతాడు. మనకు ఉన్న తేడా. కాబట్టి కృష్ణుడు వసుదేవుని కుమారుడు, నందుని ఇంట్లోపెరిగాడు. గోపికలతో రాసు లీలలు చేసాడు. 8 మందిని పెళ్లి చేసుకున్నాడు అని మాత్రమే మనం తెలుసుకుంటాము. కాని కృష్ణుడు జగద్గురువు. వేదములు ఉపనిషత్తులు, యోగవిద్య సారమంతా భగవద్గీతగా మనకు బోధించాడు అని గుర్తుపెట్టుకోవాలి కానీ ఆయన చేసిన మహిమలు లీలలు కాదు.

ఇక్కడ మరొక విషయం గురించి చెప్పారు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ప్రకృతిం స్వాం అధిష్ఠాయ అంటే ప్రకృతి అంటే మాయ నా అధీనంలో ఉంది. అందుకని అలాగే మనం అందరం మాయ అధీనంలో  ఉన్నాము. కాని మాయ పరమాత్మ అభినంలో ఉంది. అంతే తేడా. కాబట్టి మనం మాయ

అధీనంలో ఉండి పుడుతూ చస్తూ ఉంటాము. కాని వరమాత్మ మాయను తన అధీనంలో ఉంచుకొని, తన ఇష్టం వచ్చిన చోట ఇష్టమైన రూపంలో అవతరిస్తుంటాడు.. మరి ఈ వరమాత్మకు వేరు పనిలేదా. ఎందుకు అవతరిస్తున్నాడు. ఎందుకు వెళ్లిపోతున్నాడు. అని మనకు సుదేహం రావచ్చు. దానికి సమాధానమే ఈ శ్లోకము.

7. యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత |
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ || ||

ఎప్పుడప్పుడు ధర్మమునకు హాని కలుగుతుందో, ఎప్పుడెప్పడు అధర్మము తల ఎగరేస్తుందో, అప్పుడప్పుడు నన్ను నేనే సృష్టించుకుంటాను. ఇది పరమాత్మ భూలోకమునకు రావడానికి కారణం.

సాధారణ ధర్మం, అందరూ ఆచరించవలసిన ధర్మం ఏమిటంటే, ఇతరులు తన పట్ల ఏ పని చేస్తే తనకు కానీ, తన శరీరానికి కానీ బాధ, హాని కలుగుతుందో, ఆ పని తాను ఇతరుల పట్ల చేయకుండా ఉండటం. దీనినే సాధారణ ధర్మం అంటారు. ఆధ్యాత్మికంగా చెప్పుకోవాలంటే అంటే ఎవరి పనులు వాళ్లు చేయడం. చేయవలసిన పనులు చేయడం, చేయకూడని పనులు చేయక పోవడం, చేసే పనులు నిష్కామంగా, కర్తృత్వభావన లేకుండా, స్వార్థబుద్ధితో కాకుండా, సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని, చేయడం, ధర్మం అంటే సాక్షాత్తు పరమాత్మ స్వరూపము. ఇంక, అధర్మం అంటే చేయవలసిన పనులు చేయకపోగా, చేయకూడని పనులు చేయడం ఇతరులకు హాని చేయడం, తన చేతల వలన సమాజానికి హాని కలిగించడం. పరమాత్మను మరిచిపోవడం. మానవుని ధర్మం ఏమిటంటే తాను ఎవరో తాను తెలుసుకోవడం. అందరిలో పరమాత్మ ఆత్మ స్వరూపుడుగా ఉన్నాడని భావించడం. ఒక్కమాటలో చెప్పాలంటే మానవుడు మానవుడిగా మానవత్వంతో జీవించడం. కాని మానవుడు ఆ పని చేయకపోగా, మానవత్వం మరిచి పోయి, చేయకూడని పనులు అంటే ఇతరులను హింసించడం, ధనం కోసం చేయరాని పనులు చేయడం, ఇతరుల శరీరము. మనసు. కష్టపెట్టడం, హింసకు ప్రతి హింస చేయడం చేస్తున్నాడు. ఇదే అధర్మము. ఇటువంటి అధర్మము పెచ్చరిల్లిపోతుంటే, ధర్మానికి హాని కలుగుతుంది

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



పరమాత్మను నమ్ముకున్న సాధుజనులకు నష్టం కలుగుతుంది. కాబట్టి అధర్మాన్ని అణచడానికి పరమాత్మ తనకు తానే సృష్టించుకుంటాడు.
(ఈ రోజుల్లో కూడా, ఏదైనా వార్తాపత్రికలో కానీ, న్యూస్ ఛానల్ లో గానీ, ఎక్కడైనా అధర్మం జరిగినట్టు అనిపిస్తే, హైకోర్టు ఆ వార్తను తనకు తానుగా ( స్యూ మోటో అంటే తనకు తానుగా దావా వేయడం) రిట్ పిటిషన్‌గా స్వీకరించి విచారించడం దీని కిందికే వస్తుంది.)
ద్వాపరంలో పరమాత్మ కృష్ణుడుగా అవతరించాడు అని మనకు తెలుసు. మరి కలియుగంలో ఎందురు అవతరించడం లేదు ఆని కొంతమంది ప్రశ్న. ద్వాపరంలో కృష్ణుడు అవతార పురుషుడు అని ఎంతమందికి తెలుసు అని ఎప్పుడన్నా విచారించారా చాలా మందికి తెలియదు. అదీకూడా కృష్ణుడు ద్వాపరయుగాంతంలో అవతరించాడు. ఈ కలియుగంలో ఎప్పుడెప్పుడు ధర్మానికి హాని కలుగుతూ ఉందో, అప్పుడప్పుడు పరమాత్మ అవతరిస్తూనేఉన్నాడు. నాస్తికత్వం పెచ్చరిల్లినపుడు ప్రజలకు పరమాత్మ మీద నమ్మకం సన్నగిల్లినపుడు, శంకరాచార్యులుగా ఉద్భవించి అద్వైతాన్ని స్థాపించారు. ఈ రోజుల్లో కూడా ఒక ప్రభుత్వం అవినీతిమయం అయితే ఆ ప్రభుత్వాన్ని ఎన్నికల రూపంలో తొలగించి మరొక కొత్తప్రభుత్వం స్థాపించడం, ప్రజలందరూ కలిసి పరమాత్మ అవతారం ఎత్తడమే అని అనుకుంటే ఇటుంటి సందేహములు రావు. ఒక ప్రభుత్వాధినేత తన మాటకు ఎదురులేదని విర్రవీగి ప్రజాక్షేమం మరచిపోతే, అవినీతి పరుడయితే,అతడి పాపం పండేదాకా వేచిఉండి, అతడిని పదవినుండి దించడమో లేక తన దగ్గరకు రప్పించుకోవడమో పరమాత్మ చేస్తూనే ఉన్నడు, మనం చూస్తూనే ఉన్నాము. కాకపోతే కారణాలు అనేకం. వివరాలలోకి వెళ్లకపోవడం మంచిది.

ఇక్కడ ఒక విషయం మనం గమనించాలి. తదాత్మనం సృజామ్యహమ్ అంటే ఎటువంటి ఆకారంలేని పరమాత్మ ఒక ఆకారం ధరిస్తాడు. అది అప్పటికప్పుడు ధరించడం కావచ్చు లేక ఒక, శిలావిగ్రహ రూపం కావచ్చు. హిరణ్యకశివుడి నుండి లోకాన్ని విముక్తి కలిగించడానికి అప్పటికప్పుడు నరసింహావతారం దాల్చాడు.ఆ పని కాగానే ఆ అవతారం ఉపసంహరించాడు. రాముడిగా,కృష్ణుడిగా మాతృగర్భవాసాన జన్మించి ఎన్నో సంవత్సరాలు భూమి మీద నడయాడాడు. రాముడిగా, కృష్ణుడిగా నేటికీ అందరిచేతా పూజింపబడుతున్నారు. ఏడుకొండల మీద శ్రీవేంకటేశ్వరుడిగా ఒక విగ్రహరూపంలో ఆవతరించి కలియుగాంతం వరకు నిలిచి ఉండి, ప్రజలలో భక్తిభావాన్నిపెంపొందింపజేస్తున్నాడు. ఇవన్నీపరమాత్మ తనకు తానుగా సృష్టించుకున్న అవతారాలే. ఎప్పుడు, ఎలా, ఏ రూపంలో ఎక్కడ అవతరించాలో ఆ పరమాత్మ ఇష్టం.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఎప్పుడెప్పుడు ధర్మానికి హాని కలుగుతుందో, అధర్మం తలెత్తుతుందో అప్పుడప్పుడు నన్ను నేను సృష్టించుకున్నాను అని చెప్పిన పరమాత్మ, ఎప్పుడెప్పుడు ఏ యుగంలో తనను తాను సృష్టించుకుంటాడు, ఏయే పనులు చేస్తాడు అనే విషయాన్ని కింది శ్లోకంలో వివరిస్తున్నాడు.

**8. పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ |**
**ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే || ||**

సాధువులను అంటే మంచివారిని రక్షించడం, దుష్కృతులను అంటే దుర్మార్గులను నాశనం చేయడం, తద్వారా ధర్మమును స్థాపించడం, దీని కొరకు పరమాత్మ యుగయుగములోనూ సంభవిస్తుంటాడు అంటే అవతరిస్తుంటాడు. సాధుజనులను, సన్మార్గులను, మంచి వారిని, ధర్మాత్ములను, పరమాత్మ ఎల్లప్పుడూ రక్షిస్తుంటాడు. దుర్మార్గులను, హింసచేసేవారిని, మంచి వారిని హింసించేవారిని, పాపాలు చేసేవారిని, అకృత్యాలు చేసేవారిని పరమాత్మ నాశనం చేస్తుంటాడు. దీని వలన ధర్మము రక్షింపబడుతుంది. ఈ పని చేయడానికి పరమాత్మ ప్రతి యుగములో అవతరిస్తుంటాడు. ఈ శ్లోకంలో పరమాత్మ అవతిరించడానికి మూడు కారణాలు చెప్పారు.

1. సన్మార్గులకు హాని కలుగుతున్నప్పుడు వారి రక్షించడానికి,
2. దుర్మార్గులు పేట్రేగిపోతున్నప్పుడు వారిని శిక్షించడానికి,
3. అడుగంటి పోతున్న ధర్మమును తిరిగి పునరుద్ధరించడానికి, పరమాత్మ ఎప్పుడు అవసరంఅయితే అప్పుడు అవతరిస్తాడు.

వరమాత్మ జ్ఞానస్వయూవుడు అని మనం నేర్చుకున్నాము. జ్ఞానమే వరమాత్మ. మానవునిలో ప్రతిక్షణం మంచి చెడు, సన్మార్గము,దుర్మార్గము,వీటి మధ్య ఘర్షణ జరుగుతూ ఉంటుంది. మనసు ఇంద్రియములు ఒకటి అవుతాయి. అప్పుడు మానవునిలో ఉన్న విచక్షణా జ్ఞానము, వివేకము, బుద్ధి రూపంలో అవతరించి మానవుని సన్మార్గంలో నడిపిస్తుంది. ఒక్కొక్కసారి బుద్ధికూడా ఈ విషయంలో విఫలమౌతుంది. ఎలాగంటే అవతారమూర్తి అయిన కృష్ణుడు స్వయంగా కురు సభకు వెళ్లి సుయోధనునికి నయానా భయానా ఎన్ని చెప్పినా వినలేదు. మనసు, ఇంద్రియాలు చెప్పినట్టు విన్నాడు. బుద్ధిని ఉపయోగించలేదు. బుద్ధిః కర్మానుసారిణి అని బుద్ధికూడా మనసును ఇంద్రియాలను అనుసరించింది. తుదకు శ్రీకృష్ణుని బంధించడానికి కూడా సిద్ధపడ్డాడు. తద్వారా సర్వ నాశనం అయ్యాడు.

అలాగే ధర్మరాజు కూడా మనసు, ఇంద్రియములు చెప్పినట్టు జూదం ఆడాడు.

అమరనాథ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



బుద్ధిని, అలోచనా శక్తిని, విచక్షణా బుద్ధిని ఉపయోగించలేదు. రాజసూయయాగంలో తమ్ములు నలుదిక్కులకు వెళ్లి సంపాదించిన ధన,కనక,వస్తు, వాహనముల మీద, రాజ్యముల మీద తనకు ఏ అధికారము లేకపోయినా, అధర్మంగా, అక్రమంగా, జూదంలో పణంగా పెట్టాడు. అన్నదమ్ములు అందరికీ ధర్మపత్నిఅయిన ద్రౌపదిని తన ఒక్కడి భార్యగానే భావించి పందెంలో ఒడ్డాడు. కనీసం పందెం పెట్టేటప్పుడు తన తమ్ములతో గానీ, భార్యతోగానీ సంప్రదించలేదు. వరుసగా పందెములు ఓడిపోతున్నప్పుడు, ఇది ఎందుకు, ఎలా జరుగుతూ ఉంది అని ఆలోచించలేదు. ఆట మానేద్దాము అనే ఆలోచన రాలేదు. అహంకారము, ఉక్రోషము, ఉద్వేగము లో మునిగిపోయాడు. తన బుద్ధిని సంప్రదించలేదు. కేవలం శరీరం, మనసు చెప్పినట్టు ఆడాడు. ఫలితంగా పనవాసము, అజ్ఞాత వాసము అనుభవించాడు.

ఎవరిలోనైనా అధర్మం తలెత్తితే, ముందు పరమాత్మ బుద్ధిరూపంలో ఆ అధర్మాన్ని నివారించడానికి, ధర్మాన్ని నిలబెట్టడానికి ప్రయత్నం చేస్తాడు మాట వినకపోతే అధర్మాన్ని నిర్మూలిస్తాడు. దీనికి రెండుపద్ధతులు ఉన్నాయి మొదటివి దుర్మార్గులను సన్మార్గులుగా మార్చడం దీనినే ఈ రోజుల్లో రిఫార్మేటరీ సిస్టమ్ అని అంటారు) ధర్మరాజులో అధర్మం తాత్కాలికుగా పొడసూపింది. అందుకని ఆ అధర్మాన్న రపుమాపడానికి అతనికి 12ఏళ్ల వనవాసం విదించి, ఋషుల సాంగత్యంలో ధర్మాచరణకు అవకాశం కల్పించాడు పరమాత్మ.

రెండవది. ఎన్నటికీ సన్మార్గంలోకి రాలేని వాడిని నిర్మూలించడం. సుయోధనునిలోని అధర్మం అతని నరనరాలలో జీర్ణించుకుపోయి ఉంది. వాడు ఎన్నటికీ మారడు. మారలేడు అందుకని అతడు ఆచరించిన అధర్మం అతని రాజ్యభ్రష్టత్వానికీ, మరణానికీ దారి తీసింది సుయోధనుడు గుడ్డిగా నమ్మిన అతని మేనమామ శకుని రూపంలో సుయోధనుడి రాజ్యపాలనకు జీవితకాలానికి 13ఏళ్లకే చరమ గీతం పాడించాడు. కాబట్టి సమాజంలో కానీ, శరీరంలో కానీ ధర్మానికి హాని కలిగి, అధర్మం పెచ్చరిల్లితే, ఆ అధర్మాన్ని నిర్మూలించడానికి పరమాత్మ ఏదో ఒక రూపంలో తనను తాను సృష్టించుకొని, ధర్మాన్ని స్థాపిస్తాడు. ఇది ఒక యుగంలో కాదు ప్రతి యుగంలో జరుగుతూ ఉంటుంది. అనే విషయం మనకు ఈ శ్లోకం తెలియజేస్తుంది. ఇది మనం లౌకికంగా చెప్పుకోవాలంటే, మనకు రాజ్యాంగం ఉంది. అందులో ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని 3,4 అధికరణాలు ఉన్నాయి. అవి సాధుజనులయొక్క ధర్మాత్ముల యొక్క (లా అబైడింగ్ సిజజన్స్) రక్షణ కొరకు నిర్దేశింపబడ్డాయి. అలాగే పీనల్ ఆర్టికల్లు ఉన్నాయి అని దుర్మార్గులను(లా బ్రేకర్స్) శిక్షించడానికి నిర్దేశింపబడ్డాయి. అంటే పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ చ దుష్కృతామ్ కొరకు ప్రతి దేశానికి ఒకరాజ్యాంగం ఉంది. దానిని అమలు చేయడానికి ప్రభుత్వం ఉంది.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన ఆ పభుత్వం అవినీతిమయం అయితే, ప్రజలకు నష్టం, హాని, కలిగిస్తుంటే, మరలా ధర్మాన్ని

స్థాపించడానికి, ప్రజలను రక్షించడానికి, యుగే యుగే అంటే ఐదేళ్లకోసారి, ఎన్నికల రూపలో, ప్రజాశక్తి రూ ంపలలో పరమాత్మ అవతరించి, పరిస్థితులను చక్కదిద్దుతాడు. దీనిని మనం ఇటీవల ఎన్నికలలోనే చూచాము. కాబట్టి పరమాత్మ ఏరూపంలో ఎలా ఎప్పుడు ఎక్కడ అవతరిస్తాడో చెప్పలేము. అది ఆయన ఇష్టం.

9. జన్మ కర్మ చ మే దివ్యమేవం యో వేత్తి తత్త్వతః |
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున || ||

ఎవరైతే నా గురించి నా పూర్వజన్మల గురించి, అయాజన్మలలో నేను చేసిన కర్మల గురించి సంపూర్ణంగా తెలుసుకోగలుగుతున్నాడో, అటువంటి వాడు ఈ జనన మరణ చక్రం నుండ విడివడి నన్నే పొందుతున్నాడు.

కృష్ణుడు పరమాత్మ అవతారము అని తెలునుకున్నాము. కృష్ణుడి గురించి ఆయన పూర్వ ఆవతారముల గురించి తెలుసుకోవడం అంటే పరమాత్మ గురించి తెలుసుకోవడమే. ఒక సారి పరమాత్మ తత్వం తెలుసుకుంటే అతడికి పరమాత్మ గుణాలు సంక్రమిస్తాయి. అతడు పరమాత్మలో లీనం అవుతాడు. పరమాత్మను గురించి తెలుసుకోడానికి తగిన మార్గం సాధన. సాధన చేస్తే లభ్యం కానిది ఏదీ లేదు. కేవలం శాస్త్రములు చదవడం వలన ప్రయోజనం లేదు అందులో చెప్పబడిన విషయాలను సాధన చేయలి. కేవలం జ్ఞానం సంవాదించడం వలన లాభం లేదు. విజ్ఞానం అంటే ఆచరణ ముఖ్యం. కాబట్టి ఆత్మజ్ఞానం గానీ, పరమాత్మను గురించి తెలుసుకోవడం కానీ చెయ్యాలంటే సాధన, ధ్యానం ముఖ్యం.

చాలా మంది మాకు దేవుడు కనిపించాడు, మేము దేవునితో మాట్లాడుతాము, అని అంటుంటారు. అది నిజం కాదు. ఎందుకంటే దేవుడి గురించి ఆయన తత్వము గురించి తెలుసుకోగలము అంతే కానీ చూడటం మాట్లాడటం సాధ్యంకాదు. ఎందుకంటే దేవుడు ఒక రూపం కాదు, శరీరంకాదు. కేవలం అవయవాలు ఉంటేనే చూడ్డం, మాట్లాడటం జరుగుతుంది. కాబట్టి భగవంతుని చూచాను, మాట్లాడాను అనడం నిజం కాదు. భగవంతుడు ఆత్మస్వరూపుడుగా ప్రతి వాడిలో ఉన్నాడు. భగవంతుని చూడాలంటే ఆత్మజ్ఞానం కలగాలి. మనసును ఆత్మలో స్థిరంగా ఉంచాలి. అప్పుడే ఆత్మదర్శనం అవుతుంది. అదే పరమాత్మ దర్శనం.

ఇక్కడ దివ్యమైన నా జన్మను గురించి ఎవరు తెలుసుకున్నారో అని ఉంది.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



జన్మలేని వాడి జన్మను గురించి తెలుసుకోవడం ఏమిటి అనే పశ్న వస్తుంది. పరమాత్మకు జన్మఅనేది లేదు తాను అనుకుంటే, తన ఇష్టం ప్రకారం, అవతరిస్తాడు. ధర్మసంస్థాపన చేస్తాడు అని తెలుసుకుంటే పరమాత్మ జన్మరహస్యం తెలిసినట్టే అని అర్థం. బయట ఉంటే పరమాత్మ. శరీరంలో ఉంటే ఆత్మ ఆత్మకు ప్రాపంచిక విషయాల ప్రభావం వలన వాసనలు అంటుకుంటే ఆత్మ జీవాత్మగా పరిణామం చెందుతుంది. దాని వలన జనన మరణాలు కలుగుతాయి. వాననలు అన్నీ సమూలంగా అంతరిస్తే అంటే వాననల నుండి మోక్షం కలిగితే, జీవాత్మ తన స్వస్వరూపమైన ఆత్మగా పరిణామం చెంది, పరమాత్మలో లీనం అవుతుంది. సూక్ష్మంగా ఇదీ ఆత్మతత్వము. ఈ తత్వం తెలుసుకున్నవాడికి పరమాత్మలో లీనం కావడం తేలిక. అలా కాకుండా పరమాత్మ తనకంటే వేరుగా ఎక్కడో ఉన్నాడు అనీ, పరమాత్మ నాతో మాట్లాడుతాడనీ అనుకుంటూ ఉంటే, "ఉన్నావా! నీవున్నావా!" అంటూ పాటలు పాడుతుంటే....అతను అజ్ఞానంలో పడి కొట్టుకుంటున్నాడు అని అర్థం. అంటే తాను వేరు పరమాత్మ వేరు అనే అజ్ఞానంలో ఉన్నాడు, అహం బహ్మాస్మి అనే సూత్రం అర్థం చేసుకోలేదని అర్థం. అందుకనే నా గురించి నా జన్మల గురించి (అంటే నాకు జన్మ అంటూ లేదు, అంతా లీల అని తెలుసుకోవడం) నా కర్మల గురించి అసలైన తత్వం ఎవరు తెలుసుకుంటాడో వాడు నన్నేపొందుతున్నాడు అంటే వాడి ఆత్మ నాలో ఐక్యం అవుతుంది అని స్పష్టంగా చెప్పాడు కృష్ణుడు.

ఇక్కడ తత్వం తెలుసుకోవడం అంటే ఆత్మస్వరూపం గురించి అసలు విషయం తెలుసుకోవడం సము(దం, అలలు అనేవి మనకు కనిపించే అవతారాలు. అసలు ఉన్నది నీరు అని తెలుసుకోవడం.అంటే పరమాత్మ ఒక్కడే అతడు నిరాకారుడు, మనకు కనిపించే అవతారాలు అన్నీ ఆయన లీలలు అని తెలుసుకోవడం. మరి అలా తెలుసుకోవడానికి ఏమేం చేయ్యాలో తరువాతి శ్లోకంలో చెప్పాడు.

10. వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః |
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః || ||

ఎవరైతే రాగము, భయము, కోపము విడిచిపెడతాడో, ఎవరైతే తన చిత్తమును నా యందు లగ్నం చేస్తాడో, నన్ను ఆ(శయిస్తాడో, అటువంటి వారు జ్ఞానము అనే తపస్సు చేత పవిత్రులౌతారు. తుదకు నన్నే పొందుతారు.

ఈ శ్లోకంలో జ్ఞానయోగ విశిష్ఠతను గురించి తెలియజేసాడు కృష్ణుడు. జ్ఞానము అనేది ఒక తవస్సు, జ్ఞానము ఆర్జించడం ఒక తపస్సులాగా చేయాలి.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



శరీరానికి మురికి అంటుకుంటే నీటితో శు(భం చేస్తాము. అలాగే మనసుకు మురికి అంటుకుంటే దానిని జ్ఞానము అనే తపస్సు
చేసి శుభ్రం చేసుకోవాలి. అప్పుడు మనస్సు, శరీరము పవిత్రము అవుతాయి. మరి ఈ జ్ఞానము అనే తపస్సు చేయడానికి ముందు ఏం చేయాలి అంటే మమకారము, కోరికలు, భయము, కోపము విడిచిపెట్టాలి. ఇది మొదటి లక్షణము. ఇవి ఉంటే మనసు నిర్మలంగా ఉండదు. చంచలంగా ఉంటుంది. అందుకని ముందు వీటిని వదలాలి. తరువాత మనస్సును ఆత్మయందు స్థిరంగా ఉంచాలి. పరమాత్మనే ఆశ్రయించాలి. ఈ మూడు లక్షణాలు ఉంటే జ్ఞానము అనే తపస్సు సిద్ధిస్తుంది. ఇది కేవలం కృష్ణుని మాటలు కాదు. ఇంతకు ముందు ఎంతో మంది ఈ జ్ఞానతపస్సును ఆచరించి పరమాత్మలో లీనం అయ్యారు అని చెబుతున్నాడు పరమాత్మ .

ఈ శ్లోకంలో మన్మయా, మామ్ ఉపాశ్రితా: అనే పదాలు వాడారు. మన్మయా అంటే నీ మనసు నా యందు లగ్నం చెయ్యి, మామ్ ఉపాశ్రితాః అంటే నన్నే ఆశ్రయించు. ఈ రెండు పనులు చేయాలంటే ముందు రాగము, భయము, కోపము వదిలిపెట్టాలి. అవి వదిలిపెడితేనే గానీ మనసు పరిశుద్ధం కాదు. మనసు పరిశుద్ధం కావాలంటే బయట ఉన్న కోరికలను, ఇష్టాయిష్టాలను భయాభయాన్ని, కోపాన్ని వదిలి పరమాత్మను ఆశ్రయించాలి. అప్పుడు మనసు నిర్మలం అయి పరమాత్మ యందు లగ్నం అవుతుంది. ఇదంతా జరగాలంటే జ్ఞానం కావాలి. పరమాత్మను గురించి పరమాత్మ తత్వం గురించి తెలుసుకోవాలి. దానికి శాస్త్రములు అధ్యయనం చేయాలి. గురువుల వద్ద ఉపదేశం పొందాలి. గురుముఖతా శాస్త్రములను అధ్యయనం చేసి అవగాహన చేసుకోవాలి. ఈ జ్ఞానమును ఒక తపస్సు లాగా ఆర్జించాలి. అంతే కానీ ఏదో ఆషామాషీగా నేర్చుకోవడం కాదు. శాస్త్రములను ఏకాగ్రతతో,శ్రద్ధతో చదవాలి, అర్థం చేసుకోవాలి. ఆచరణలో పెట్టాలి. ఈ విధంగా జ్ఞాన తపస్సును చేసిన వారు తమ మనస్సును పరమాత్మ యందు నిలపగలరు. ఇదంతా కష్టం ఎవరి వల్లాకాదు అని అనుకోవడానికి వీలులేదు. ఎందుకంటే, ఆటువంటి వారు పూర్వము చాలా మంది ఉన్నారు. వారంతా పైన చెప్పబడిన విధంగా ఆచరించి నన్ను చేరుకున్నారు. నాలో ఐక్యం అయ్యారు. అని పరమాత్మ బోధించాడు.

దీనిని మనం కొంచెం వివరంగా తెలుసుకుందాము. అసలు వరమాత్మను గురించి తెలుసుకోవడం ఎలా? అని ప్రశ్నవేసుకుంటే దానికి రెండు మార్గాలు గోచరిస్తాయి. ఒకటి సగుణోపాసన. రెండవది నిర్గుణోపాసన. కొంత మంది మొదటిది ఆచరించి తరువాత రెండవ దానికి వెళతారు. అంటే సగునోపాసనతో మొదలు పెట్టి, క్రమక్రమంగా నిర్గుణోపాసన వైపుకు మళ్లుతారు. మరి కొంతమంది నేరుగా రెండవ దానికి వెళతారు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



సగుణోపాసన చేసిన వారు నేను ఈశ్వరుని గురించి తెలుసుకున్నాను అని ఎవరన్నా అంటే వారు ఈశ్వరుని గురించి కొంచెమే తెలుసుకున్నారనీ, పూర్తిగా తెలుసుకోలేదనీ అర్థం సగుణోపానన అంటే ఏకరూపంగా పరమాత్మను అర్చించడం. రాముడు, కృష్ణుడు, లక్ష్మీదేవి, దుర్గ పార్వతి, శివలింగము, వినాయకుడు, కుమారస్వామి మొదలగు దేవతామూర్తులను అర్చన మూర్తిగా ఇంటిలో పెట్టుకొని, వారికి ఆవాహన, అర్చన మొదలగు షోడశ ఉపచారములను చేస్తూ పూజించడం. పరమాత్మను ఒక రూపంలో పూజించడం. ఆయనే సర్వస్వం అనుకొని పూజించడం. ఈ అర్చన మూర్తులను పూజించడం పరమాత్మ సాక్షాత్కారానికి ఒక మెట్టు మాత్రమే కానీ ఇదే ముఖ్యం కాదు. కాని ఈ రోజుల్లో చాలా మంది ఇక్కడే ఆగి పోతున్నారు. అర్చన మూర్తులకు చేసే అలంకారాలమీదా, ఉత్సవాలమీదా, ఆ విగ్రహాల విశిష్ఠత మీదా, మహిమల మీదా దృష్టిపెడుతున్నారు వాటి వెనుక ఉన్న వరమాత్మ తత్వము గురించి తెలుసుకోవడానికి ప్రయత్నం చేయడం లేదు. దీని గురించి శాస్త్రములు స్పష్టంగానే చెబుతున్నాయి కానీ మన తాత్కాలిక ప్రయోజనాలకు, మన కోరికలు తీరడం కోసం ఇదే ముఖ్యం అనుకొని ఇక్కడే ఆగిపోతున్నాము. శాస్త్రము ముందు సగుణోపాసనతో మొదలు పెట్టి, తరువాత నిర్గుణోపాసన వైపువెళ్లమని చెబుతుంటే, మనం సగుణోపాసనతోనే ఆగిపోతున్నాము. ఇదంతా శాస్త్రములను సరిగా అవగాహన చేసుకోకపోవడం వలన కలిగే అపోహ తప్ప వేరుకాదు.

సగుణోపాసనలోనే తరువాతి ఘట్టం.. మన ఇంట్లో మన పూజాగృహంలో ఉన్న చిన్ని విగ్రహం, అర్చన మూర్తి ఎవరో కాదు అంతటా నిండి ఉన్న పరమాత్మ స్వరూపము అని తెలుసుకోవాలి. ఆ పరమాత్మ ఒక్కడే, వేరు వేరు రూపాలు కాదు. మన సౌకర్యాన్ని బట్టి మనం వేరు వేరు రూపాలలో అర్చనమూర్తులుగా పూజిస్తున్నాము అనే జ్ఞానం రావాలి. ఇందుగలడందులేదని సందేహము వలదు చక్రి సర్వోపగతుండు అనే భావన రావాలి. ఈ భావన రావడానికి తొలిమెట్టు సగుణోపాసన పరమాత్మ ఒకడు ఉన్నాడు అనే భావన మనలో కలగడానికి ముందు సగుణోపానన ప్రతివాడికీ అవసరమే. మానవుడు కూడా ఏడాది వయసు నుండి ఐదేళ్లదాకా తల్లి వేలువట్టుకొని నడుస్తుంటాడు. వేలు వదిలిపెట్టడు. ఎందుకంటే అది ఆ వయసులో అవసరం. కాని పాతికేళ్లు వచ్చిన తరువాత కూడా తల్లి వేలుపట్టుకొని నడవాలని అనుకోడు. ఎందుకంటే ఒక వయసు దాకా తల్లిరక్షణ అవసరం. తరువాత స్వతంత్రంగా ఎక్కడికైనా వెళ్లగలడు. అలాగే పరమాత్మ ఉన్నాడు అని తెలుసుకోవడానికి సగుణోపాసన అవసరం కాని అదే పరమార్థం కాదు. జీవితాంతం సగుణోపాసన చేస్తుంటే మనకు వయసు వచ్చినా మనలో చిన్నపిల్లవాడి మనస్తత్వము, మరొకరి మీద ఆధారపడే తత్వము పోనట్టే కదా! కాబట్టి ప్రతివాడూ ఈ స్థితి నుండి బయట పడి విశ్వచైతన్యస్వరూపుడు,

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



సర్వశక్తిమంతుడు, సర్వవ్యాపి, అవ్యయుడు, నిరాకారుడు, నిర్గుణుడు, అయిన పరమాత్మను దర్శించడానికి పయత్నం చేయాలి. అప్పుడు ఆత్మతత్వము తెలుసుకుంటాడు. తనకు పరమాత్మకు భేదం లేదు అని తెలుసుకుంటాడు. తానే పరమాత్మ అనే స్థితికి వస్తాడు. ముందు తన లో ఉన్న గుణములను అన్నీ పోగొట్టుకొని నిర్గుణుడు, నిరాకారుడు అయిన పరమాత్మలో ఐక్యం కావడం, అదే సగుణోపాసన నుండి నిర్గుణోపాసన వైపు మళ్లడం. ఇదే శాస్త్రము మనకు బోధించింది. కాని మనం శాస్త్రములను సరిగా అర్ధం చేసుకోకుండా, మనకు తెలిసిందే వేదం అనుకుంటూ ఉన్నాము.

నిర్గుణను అంటే ఏ గుణము లేకపోవడం, ఏదో ఒక గుణము ఉంటే అది పరమాత్మతత్వము కాదు. భూమికి శబ్ద, స్పర్శ,రూప, రస,గంధములు అనే ఐదు గుణాలు ఉన్నాయి భూమి గుణము గంధము అంటే మట్టివాసన. దాని పైన ఉన్నది జలము. దానికి వాసన లేదు అంటే ఒక గుణము లేదు. దాని పైన ఉన్నది అగ్ని దానికి వాసన, రుచి రెండూ లేవు. అంటే రెండు గుణాలు లేవు. దాని పైన ఉన్నది వాయువు. దానికి వాసన, రుచి, రుపము లేవు. దాని పైన ఉన్నది ఆకాశము. దానికి వాసన, రుచి, రూపము, స్పర్శలేవు. ఆకాశము పైన ఉన్నది పరమాత్మ. ఆకాశమునకు ఉన్న శబ్ద గుణము కూడా పరమాత్మకు లేదు. కాబట్టి పరమాత్మ నిర్గుణుడు. ఏ గుణము లేనివాడు అందుకని సగుణోపాసన ముందు ఆచరించి, నిష్కామ కర్మలను చేస్తూ, కర్మఫలములను భగవంతుడికి అర్పిస్తూ, క్రమక్రమంగా నిర్గుణోపాసన వైపు మళ్లాలి అదే ప్రతి మానవుడి కర్తవ్యము.

దీనికి భగవానుడు ఒక చక్కటి మార్గం ఉపదేశించాడు. దానినే మన్మయా అని అన్నారు. అంటే ఎల్లప్పుడూ పరమాత్మనే ధ్యానించాలి. దైనందిన కార్యక్రమాలు ఏం చేస్తున్నా, పరమాత్మను ప్రధానంగా మనసులో నిలుపుకోవాలి. సాధారణంగా మానవులకు ఏపని చేస్తున్నా పరమాత్మ తప్ప అందరూ గుర్తుకువస్తారు.మానవులకు కోరికలు కోరుకునేటప్పుడు మాత్రమే పరమాత్మ గుర్తుకు వస్తాడు. మిగిలిన సమయాలలో భార్య, సంతానము, బంధువులు, మిత్రులు, పక్కింటి వాళ్లు, తీరని కోరికలు గుర్తుకువస్తాయి కానీ భగవంతుడు మాత్రం గుర్తుకు రాడు. కాబట్టి ప్రతి మానవుడికీ ఏ పని చేస్తున్నా ఉద్యోగంల చేస్తున్నా, వ్యాపారం చేస్తున్నా ఏం చేసినా ప్రధానంగా మనసులో ఈశ్వరధ్యానం ఉంటే చాలు.
దీనికి చిన్న ఉదాహరణ చెప్పుకోవచ్చు. ఒక తల్లి పసిబిడ్డను ఉయ్యాలలో పడుకోబెట్టి నిద్రబుచ్చి ఎక్కడో పని చేసుకుంటూఉంది. ఆమె ఏ పని చేస్తున్నా మనసు మాత్రం ప్రధానంగా బిడ్డమీదనే ఉంటుంది. చిన్న సవ్వడి అయినా, చిన్న ఏడుపు లాంటిది వినిపించినా ఏ పని చేస్తున్నా సరే ఆ పని వదిలిపెట్టి పరుగు పరుగున ఉయ్యాల దగ్గరకు వెళుతుంది. మనం కూడా

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఏ పని చేస్తున్నామన మనసును ప్రధానంగా పరమాత్మయందు లగ్నం చేయాలి. ఎన్ని పనులు చేస్తున్నా ఇదంతా ఆ పరమేశ్వరుని కొరకు చేస్తున్నను అనే బుద్ధితో చేయలి.
మంచి పనులు చేసేటప్పుడు ఎన్నో అడ్డంకులు వస్తాయి. అప్పుడు నిరుత్సాహపడి పోకూడదు. మరి ఏం చేయాలి. భగవంతునీ ఆశ్రయించాలి."మామ్ ఉపాశ్రి తా: "అంటే దేవా! నీవే నాకు ఆధారము. నీవే ఈ ఆడ్డంకులు తొలగించి నన్ను కాపాడాలి అని పరమాత్మను ఆశ్రయించాలి. ఎలాగా అంటే దేవతలు దానవులు కలిసి మంథర పర్వతుతో క్షీరసాగర మధనం చేస్తుంటే, ఆ మంథర పర్వతం మునిగిపోతోంది. అప్పుడు వారు పరమాత్మను ఆశ్రయించారు. పరమాత్మ కూర్మంగా ఆ ముంధర పర్వతము కింద ఉండి దానిని మునిగిపోకుండా ఆపాడు. అలాగే మనం కూడా పరమాత్మను ఆశ్రయిస్తే మన ప్రమేయం లేకుండానే అన్ని అడ్డంకులు తొలగిపోతాయి. ఒకవేళ అడ్డంకులు ఉన్నా వాటి గురించి మరిచిపోతాము. పరమాత్మ నాకు అండగా ఉన్నాడు నాకే తక్కువ అంటూ రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాము. (తక్కువేమి మనకూ రాముడు చెంతనుండు వరకూ అని రామదాసు ఎలుగెత్తి పాడాడు) అప్పుడు మనకు రాగము, భయము, కోపము ఉండవు రాగము అంటే సంగమము. అటాచ్మెంట్. అది ఇష్టం ఇది ఇష్టంలేదు అనే భావన రావాల్సింది రాకపోతే కోపము, వచ్చింది పోతుందేమో అన్న భయము, నాకు ఇష్టంవచ్చింది రాలేదే అన్న దిగులు మనసు పరమాత్మయందు లగ్నం అయితే ఇవన్నీ ఉండవు. మనసు ప్రశాంతంగా నిర్మలంగా పరిశుద్ధంగా ఉంటుంది.

ఈ పరిశుద్ధమైన మనసుకు జ్ఞానం తోడు కావాలి. జ్ఞానం అనేది ఒక తపస్సు చదివినందువలన, అధ్యయనం చేసినందువలన, అర్థం చేసుకొన్నందువల్ల, జ్ఞానం వస్తుంది. దానినికూడా ఒక తపస్సులాగా అధ్యయనం చేయాలి. అందుకే దానిని "జ్ఞాన తవసా" అంటే జ్ఞానతపస్సు అని అన్నారు. ఈ ప్రకారంగా మనసును పరమాత్మలో లగ్నం చేసి, పరమాత్మను ఆశ్రయించి, రాగము,భయము, కోపము వదిలిపెట్టి, జ్ఞానమును ఒక తపస్సులాగా సంపాదించుకుంటే అటువంటి వాడు "పూతా మద్భావమాగతా" అంటే పునీతుడు, పవిత్రుడు అవుతాడు. అటువంటి వాడు నా స్వరూపాన్ని, నా స్థితిని పొందుతాడు. ఈ ప్రకారంగా పరమాత్మను పొందిన వారు చాలా మంది ఉన్నారు. అని కృష్ణుడు అర్జునుడికి వివరించాడు.

**11. యే యథా మాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్ |**
**మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః || ||**

ఓ పార్థా! ఏయే మానవులు నన్ను ఏ ప్రకారంగా సేవిస్తారో ఆశ్రయిస్తారో, వారికి ఆ ప్రకారంగానే అనుగ్రహిస్తాను. అందుకే ఈ మానవులు అందరూ నన్నే అనుసరిస్తూ నన్నే సేవిస్తున్నారు. ఇక్కడ ఎవరికి ఎంత ప్రాప్తమో అంతే లభిస్తుంది అనే సూత్రాన్ని వివరించాడు

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



పరమాత్మ. ఎవరెవరికి ఎంతెంత భక్తి శ్రద్ధ ఏకాగ్రత ఉంటాయో వాటిని బట్టే వాలని నేను అనుగ్రహిస్తాను అని అన్నాడు. దీనిని మనం లౌక్యంగా తీసుకుంటే మనం ఏ పనిని ఎంత శ్రద్ధతో, భక్తితో, ఏకాగ్రతతో చేస్తామో పరమాత్మ కూడా ఆ మేరకు తన వంతు సహకారం అందిస్తాడు. అంతే కానీ సంవత్సరం అంతా పుస్తకం పట్టకుండా, పరీక్షల సమయంలో ప్రతిరోజూ గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసి, పాడ్ పెన్ దేవుడి ముందర పెట్టి పూజిస్తే దేవుడు ఎటువంటి సాయం చెయ్యడు. విద్యార్థులు ఇది గ్రహించాలి. అలాగే ఉద్యోగస్థులు కూడా వారు తమ పనిని సమర్థవంతంగా, ఏకాగ్రతతో, శ్రద్ధాభక్తులతో చేస్తే పరమాత్మ తన వంతు సాయం చేసి అతడి ఉన్నతికి తోడ్పడతాడు. అలాగే వ్యాపారస్థులు కూడా ధర్మంగా న్యాయబద్ధంగా వ్యాపారం చేస్తే వారి వ్యాపారం వృద్ధి చెందడానికి పరమాత్మ సాయం తప్పకుండా ఉంటుంది. అలా కాకుండా అన్యాయాలు అక్రమాలు చేసి సంపాదించి అందులో కొంత భాగం పెట్టి దేవుడికి వజ్రకిరీటాలు చేయించినా, జైలు జీవితం తప్ప మరే ఫలితం ఉండదు అలాగే సాధకులు కూడా అడవికి పోయి తపస్సు చేసినా, మనస్సు ఇంటి మీదనే ఉంటే వారికి ఆ సాధన ఫలించదు. ఇంట్లో ఉన్నా నిష్కామంగా కర్మలు చేస్తూ, మనస్సును ఆత్మయందు లగ్నం చేస్తే ముక్తి లభిస్తుంది. ఆఖరున మరొక మాట చెప్పాడు. మానవులు అందరూ నన్నే అనుసరిస్తున్నారు అంటే నన్నే పూజిస్తున్నారు కాని వారి వారి పూజలను బట్టి వారిని ఆనుగ్రహిస్తాను అని భావము.

దీన్ని కొంచెం వివరంగా చెప్పుకోవాలంటే మనం అందరం దేవాలయాలకు వెళ్లి, పరమాత్మకు పూజలు చేసి అనేకకోరికలు కోరుకుంటాము. ఈ కోరికల అన్నింటి పరమార్థము ఏమిటంటే మనకు ఉన్న దు:ఖాలు, కష్టాలు తీరాలి. సుఖాలు రావాలి. ఏ కోరిక కోలనా ఫలితం మాత్రం నాకు సుఖం కావాలి. దుఃఖంపోవాలి. అంటే దుఃఖముల నుండి కష్టముల నుండి విముక్తి , మోక్షం కోరుకుంటున్నాడు. అంతే కదా! ఇది మానవుని పాధమిక స్థితి. ఈ స్థితిలో కూడా వీడికి తెలియకుండానే "మోక్షం" కోరుకుంటూన్నాడు. బాగా పరిణతి చెందని మానవుడు ఈ జనన మరణ చక్రము నుండి మరణ చక్రము నుండి మోక్షము , విముక్తి కోరుకుంటే, పరిణతి చెందని మానవుడు ఈ దు:ఖముల నుండి, కష్టములు నుండి మోక్షము, విముక్తి కోరుకుంటాడు. ఇంతే తేడా.

మానవుడు తన కష్టముల నుండి దుఃఖముల నుండి విముక్తి. మోక్షము పొందడానికి ఏ కోరిక కోరినా అది ధర్మబద్ధంగా ఉండాలి. ఇతరులకు హాని కలిగించకూడదు సమాజానికి నష్టం కలిగించకూడదు. అటువంటి కోరికలు పరమాత్మ తీరుస్తాడు."యథామాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజామ్యహమ్" అంటే నన్ను ఎవరెవరు ఏయే కోరికలు కోరుతారో,
వారిని ఆయా విధములుగా తృప్తిపరుస్తాను. ఇక్కడ భజామ్యహమ్ అంటే భజన చేస్తాను అని కాదు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



తృప్తిపరుస్తాను అని అర్థం. కాని ఆయా కోరికలు ధర్మబద్ధంగా ఉండాలి. ఎందుకంటే అధర్మాన్ని పరమాత్మ ఎప్పుడూ పోత్సహించడు ధర్మమును స్థాపించడానికి నేను యుగయుగాలలో అవతరిస్తాను అని అంటుంటే, అధర్మాన్ని పరమాత్మ ఎందుకు ప్రోత్సహిస్తాడు? కాబట్టి పరమాత్మ మనం ఏ కోరిక కోరినా అది ధర్మసమ్మతము, సమాజహితము అయితే తప్పక తీరుస్తాడు.

కాని ఇక్కడ ఒక సందేహము. పరమాత్మ జ్ఞానము, సాయుజ్యము, నిష్కామ కర్మ అని చెబుతూ మరలా ఈ ప్రాపంచికమైన కోరికలు తీర్చడం ఏమిటి అని మీకు సందేహము. రావచ్చు. ఎవరైనా మనకు ఒక పని చేసి పెడితే వాడికి సంతోషంగా పదిరూపాయలు ఇస్తాము. అంతే కానీ వాడు దానితో ఏం చేస్తాడు. తాగుతాడా! జూదం ఆడుతాడా అని ఆలోచించము. వాడు మనకు సాయం చేసాడు. మన దారిలోకి వచ్చాడు. మనం చెప్పినట్టు చేసాడు. ఇదే ఆలోచిస్తాము. ఇక్కడ కూడా పరమాత్మ." మమ వర్తాను వర్తన్తే " అంటే వీడు నన్ను పూజించాడు అర్చించాడు. కోరికలు కోరాడు. అవి ధర్మబద్ధంగా ఉన్నాయి. వీడు నా దారిలోకి వచ్చి నన్ను పూజించాడు కాబట్టి వాడి కోరికలు తీర్చడం నా విధి అనుకుంటాడు. అందుకే వాడి కోరికలు వాడి వాడి పూజలను బట్టి తీరుస్తాడు. ఇలా తీరుస్తుంటే కొన్నాళ్లకు వాడికి విరక్తి పుట్టి ఈ ప్రాపంచిక విషయాలనుండి మోక్షం పొందుతాడేమో అనే ఆశ. కాబట్టి పరమాత్మ మానవులనందరినీ బాగుచేయాలనే కోరికతో ఉంటాడు. మన క్షేమం కోరుతుంటాడు. పరమాత్మ మార్గము ధర్మమార్గము. మనం కూడా పరమాత్మ మార్గాన్ని అంటే ధర్మ మార్గాన్ని అనుసరిస్తే ఆయన మన కోరికలు తీరుస్తాడు. కాని మనమే పరమాత్మను అనుసరించడం లేదు. మన ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించి, కోరరాని కోరికలు కోరుకుంటూ, అవి తీరకపోతే కోపము, మోహములో పడిపోతూ, కోరి కోరి కష్టాలు కొనితెచ్చుకుంటున్నాము.

12. కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః |
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా || ||

ఫలితమును కోరి కర్మలు చేసే మానవులు ఈ ప్రపంచములో వివిధములైన దేవతా మూర్తులను ఆరాధిస్తున్నరు. ఎందుకంటే ఆ దేవతామూర్తులను ఆరాధిస్తే వారికి తొందరగా ఫలితములు లభిస్తున్నాయి.

భారతీయ-సనాతన-ధర్మం
SANATANA DHARMAM

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఈ లోకంలో ప్రతి వారూ ఏదో ఒక ఫలితమును ఆశించి కర్మలు చేస్తుంటారు. వివిధములైన దేవతలను, దేవతా మూర్తులనుపూజిస్తుంటారు. ఆ ప్రకారం వినిధ దేవతా మూర్తులను పూజించడం వలన వారు చేసిన కర్మలకు ఫలితం త్వరగా కలుగుతంది. కొంత మంది నిరాకారుడను నిర్వికల్పుడను అయిన నన్ను ధ్యానిస్తుంటారు. వారిని కూడా వారి వారి కర్మలను అనుసరించి అనుగ్రరహిస్తుంటాను. ఈ ప్రకారంగా మానవులు వి,విధములైన పద్ధతులలో, రీతులలో, వివిధ దేవతామూర్తుల రూపములలో నన్ను పూజించి, ఆరాధించి, తగిన ఫలములను పొందుతూ ఉంటారు. ఎవరు ఏ రీతిగా ఏ రూపములో నన్ను ఆరాధించినా వారిగి తగిన ఫలములను నేను ఇస్తూ ఉంటాను.

కాని, మానవులు నన్ను ఏ విధంగా, ఏ రూపంతో పూజించినా, వారు కోరే కోరికలు సిద్ధిస్తే కలిగే సంతోషమును, లభించింది పోతుందేమో అనే భయమును, సిద్ధించకపోతే కలిగే కోపమును విడిచి పెట్టి, ధర్మబుద్ధితో, నిష్కల్మష హృదయంతో నన్ను పూజించాలి. మానవులు మొదట వివిధ రూపములతో ఆరాధించి, క్రమక్రమేణా ఇంద్రియములను, మనసును జయించి, కామములను పక్కన పెట్టి, నిష్కామ కర్మలు ఆచరిస్తూ, నిశ్చయాత్మక బుద్ధి కలిగి నన్ను ఆరాధిస్తే, తుదకు వారు నన్నే చేరుకుంటారు. ఇదీ పరమాత్మను పుంజించే విధానము.

సాధారణంగా మానవులు తమకు దుఃఖాలు, కష్టాలు పోవాలనీ, సుఖాలు కలగాలనీ వివిధ దేవతా మూర్తులను పూజిస్తుంటారు. ఎన్నెన్నోకోరికలు కోరుతుంటారు. వారి కోరికలు ధర్మబద్ధం అయితే అవి వెనువెంటనే తీరుతుంటాయి. కాబట్టి తొందరగా తమ కోరికలు తీరాలి అనుకునే వాళ్లు వివిధములైన దేవతామూర్తులను ఆరాధిస్తుంటారు. కాని ఈ బంధముల నుండి మోక్షం కోరుకునే వాళ్లు ముందు దేవతామూర్తులను నిష్కామంగా పూజించి క్రమక్రమేణా నిర్గుణుడు అయిన పరమాత్మయందు మనసు లగ్నం చేసి ఈ బంధనముల నుండి విముక్తి పొంది, పరమాత్మతో సాయుజ్యం పొందుతారు.

ఇక్కడ మనం ఒక విషయం అర్థం చేసుకోవాలి. పరమాత్మ కానీ, మనం పూజించే దేవతలు కానీ మన కోరికలు తీరుస్తారు. నిజమే. అవి ఎంతకాలం ఉంటాయి. ఎంత సుఖాన్ని ఇస్తాయి. మన దు:ఖాలను పోగొడతాయా అని ప్రశ్నించుకుంటే సమాధానం ప్రతికూలంగా వస్తుంది. సుఖం ఎప్పుడూ దు:ఖంతో అంతం అవుతుంది అనేది సర్వసాధారణం.
తమకు చావు లేకుండా వరాలు పొందిన అసురులు అందరూ, మొదట సంతోషించినా, ఆఖరుకు ఆ పరమాత్మ చేతిలోనే మరణించారు. కాబట్టి మనకు ఏవి లభించినా దాని వలన కలిగేది తాత్కాలిక సుఖమే. ఎందుకంటే లభించింది జారిపోతే వెంటనే దు:ఖం వస్తుంది. ధనం వస్తుంది సంతోషం. దానిని దాచి పెట్టలేక అవస్థ. పోతే దుఃఖము. కొడుకు పుట్టాడు సంతోషం. నాడు వెధవ అయితే దుఖం. వాడు పోతే దు:ఖము ఎన్నో పూజలు, వ్రతాల

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఈ లోకంలో ప్రతి వారూ ఏదో ఒక ఫలితమును ఆశించి కర్మలు చేస్తుంటారు. వివిధములైన దేవతలను, దేవతా మూర్తులనుపూజిస్తుంటారు. ఆ ప్రకారం వినిధ దేవతా మూర్తులను పూజించడం వలన వారు చేసిన కర్మలకు ఫలితం త్వరగా కలుగుతంది. కొంత మంది నిరాకారుడను నిర్వికల్పుడను అయిన నన్ను ధ్యానిస్తుంటారు. వారిని కూడా వారి వారి కర్మలను అనుసరించి అనుగ్రరహిస్తుంటాను. ఈ ప్రకారంగా మానవులు వి,విధములైన పద్ధతులలో, రీతులలో, వివిధ దేవతామూర్తుల రూపములలో నన్ను పూజించి, ఆరాధించి, తగిన ఫలములను పొందుతూ ఉంటారు. ఎవరు ఏ రీతిగా ఏ రూపములో నన్ను ఆరాధించినా వారిగి తగిన ఫలములను నేను ఇస్తూ ఉంటాను.

కాని, మానవులు నన్ను ఏ విధంగా, ఏ రూపంతో పూజించినా, వారు కోరే కోరికలు సిద్ధిస్తే కలిగే సంతోషమును, లభించింది పోతుందేమో అనే భయమును, సిద్ధించకపోతే కలిగే కోపమును విడిచి పెట్టి, ధర్మబుద్ధితో, నిష్కల్మష హృదయంతో నన్ను పూజించాలి. మానవులు మొదట వివిధ రూపములతో ఆరాధించి, క్రమక్రమేణా ఇంద్రియములను, మనసును జయించి, కామములను పక్కన పెట్టి, నిష్కామ కర్మలు ఆచరిస్తూ, నిశ్చయాత్మక బుద్ధి కలిగి నన్ను ఆరాధిస్తే, తుదకు వారు నన్నే చేరుకుంటారు. ఇదీ పరమాత్మను పుంజించే విధానము.
సాధారణంగా మానవులు తమకు దుఃఖాలు, కష్టాలు పోవాలనీ, సుఖాలు కలగాలనీ వివిధ దేవతా మూర్తులను పూజిస్తుంటారు. ఎన్నెన్నోకోరికలు కోరుతుంటారు. వారి కోరికలు ధర్మబద్ధం అయితే అవి వెనువెంటనే తీరుతుంటాయి. కాబట్టి తొందరగా తమ కోరికలు తీరాలి అనుకునే వాళ్లు వివిధములైన దేవతామూూర్తులను ఆరాధిస్తుంటారు. కాని ఈ బంధముల నుండి మోక్షం కోరుకునే వాళ్లు ముందు దేవతామూర్తులను నిష్కామంగా పూజించి క్రమక్రమేణా నిర్గుణుడు అయిన పరమాత్మయందు మనసు లగ్నం చేసి ఈ బంధనముల నుండి విముక్తి పొంది, పరమాత్మతో సాయుజ్యం పొందుతారు.

ఇక్కడ మనం ఒక విషయం అర్ధం చేసుకోవాలి. పరమాత్మ కానీ, మనం పూజించే దేవతలు కానీ మన కోరికలు తీరుస్తారు. నిజమే. అవి ఎంతకాలం ఉంటాయి. ఎంత సుఖాన్ని ఇస్తాయి. మన దు:ఖాలను పోగొడతాయా అని ప్రశ్నించుకుంటే సమాధానం ప్రతికూలంగా వస్తుంది. సుఖం ఎప్పుడూ దు:ఖంతో అంతం అవుతుంది అనేది సర్వసాధారణం.
తమకు చావు లేకుండా వరాలు పొందిన అసురులు అందరూ, మొదట సంతోషించినా, ఆఖరుకు ఆ పరమాత్మ చేతిలోనే మరణించారు. కాబట్టి మనకు ఏవి లభించినా దాని వలన కలిగేది తాత్కాలిక సుఖమే. ఎందుకంటే లభించింది జారిపోతే వెంటనే దు:ఖం వస్తుంది. ధనం వస్తుంది సంతోషం. దానిని దాచి పెట్టలేక అవస్థ. పోతే దుఃఖము. కొడుకు పుట్టాడు సంతోషం. నాడు వెధవ అయితే దుఖం. వాడు పోతే దు:ఖము ఎన్నో పూజలు, వ్రతాల

అమరనాథ్ అమర్



పలంగా తనకు పెళ్లి అయినందుకు సంతోషించాలా, ఇన్నేళ్లొచ్చినా అమ్మ కొంగువదలని మొగుడిని చూచి ఏడవాలా, అత్త ఆడపడుచులు పెట్టే, ఆరళ్లకు దు:ఖించాలా తెలియని అమ్మాయిలు ఎంతో మంది ఉన్నారు.ఈ ప్రకారం సంయోగవియోగాలతో సుఖదు:ఖాలు నిరంతరం వస్తుంటాయి.

కాబట్టి పరమాత్మ చెప్పేది ఏమిటంటే, మీరు నన్ను వివిధరూపాలలో పూజించండి. నేను ఆయాదేవతా మూర్తుల రూపంలో మీ కోరికలు తీరుస్తాను. కాని అవి మీకు శాశ్వతానందాన్ని ఇవ్వవు. మీరు ధర్మబద్ధంగా అడిగారు కాబట్టి మీ కోరికలు నేను తప్పక తీరుస్తాను. కాకు అవి బంధాలు పెంచుతాయి కాని తుంచవు. మీరు కోరుకోవాల్సింది శాశ్వత ముఖాలను కానీ తాత్కాలిక సుఖాలను కాదు. అని ఒక విధంగా మనలను హెచ్చరిస్తున్నాడు పరమాత్మ.

*13. చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః |*
*తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్ || ||*

ఈ అనంత విశ్వము నా చేత సృష్టించబడింది. ఈ విశ్వములో ఉన్న మానవులు వారి వారి గుణములను బట్టి, వారు చేసే కర్మలను బట్టి నాలుగు వర్ణములుగా విభజింపబడ్డారు. ఆ సృష్టికి నేనే కర్తను అయినప్పటికినీ, అన్ని జీవులలో ఆత్మస్వరూపుడుగా నిలిచిఉన్నప్పటికినీ, నిజానికి నేను ఏ కర్మా చేయను. ఏ కర్మా చేయవలసిన అవసరం నాకు లేదు.
ఇక్కడి నుండి పరమాత్మ టాపిక్ మార్చాడు. తనకు కర్మత్వభావన లేదు అనే విషయాన్ని ఇక్కడ విశధీకరించాడు. ఈ పకృతిలో మూడు గుణములు అంటే సత్వ,రజస్,తమోగుణములు ఉన్నాయని తెలుసుకున్నాము. అంటే మానవులలోనే కాదు జంతువులు, పక్షులు,చెట్లలో కూడా ఈ మూడు గుణములు నిగూఢంగా ఉన్నాయి. మానవులలో మాత్రం ప్రకటితమౌతున్నాయి. వారి వారి గుణములను బట్టివారు చేసే కర్మలను బట్టి మానవులను మాత్రము నాలుగు వర్ణములుగా విభజింపబడ్డారు. అవే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్ర వర్ణములు. ఇవి పుట్టుకతో వచ్చినవి కావు వారి వారి గుణములు, వారు చేసే కర్మలను బట్టి ఏర్పడ్డాయి.
1.సత్వగుణం ప్రధానంగా ఉంటూ, రజోగుణము.తమోగుణము అత్యంత అల్ప పరిమాణంలో ఉంటూ, స్వచ్ఛమైన వాక్కుకలిగి, తెలివి తేటలు ఆధికంగా ఉండి, బుద్ధి వికసించి, ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటూ, బ్రహ్మ విద్యను అంటే వేదములను, శాస్త్రములను తాము అధ్యయనము చేసి, వాటిని ఇతరులకు బోధించి, వేదములలో చెప్పబడిన యజ్ఞములను, యాగములను, పూజలను వ్రతములను తాము చేస్తూ ఇతరులతో చేయించే గుణము బ్రహ్మణ గుణము

భారతీయ-సనాతన-ధర్మం
SANATANA DHARMAM

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



అటువంటి గుణములు కలవారిని బాహ్మణులు అని అన్నారు. ఋత్విక్కులు, పురోహితులు, గురువులు, మంత్రాంగము చేసేవారు, న్యాయాధికారులు, శాస్త్రవేత్తలు ఈ వర్ణమునకు చెందుతారు. వీరందరూ తమ బుద్ధి తెలివి, విచక్షణ ఉపయోగించి ధర్మంగా కర్మలు చేస్తారు. వీరిలో పరోపకార బుద్ధి తప్ప స్వార్థ బుద్ధి ఉండదు.

2.రజోగుణము ప్రధానంగా కలిగి ఉండి, సత్వగుణము పాతిక వంతు, తమోగుణము పాతిక వంతు కలిగి ఉండి, మంచి భుజబలము, ధైర్యము, శైర్మము, బలపరాక్రమములు కలిగి ఉండి, రాజ్యములను పాలిస్తూ మంచి వారిని రక్షిస్తూ, దుష్టులను శిక్షిస్తూ, పరాయి రాజుల దండయాత్రల నుండి తన ప్రజలను రక్షించే వారిని క్షతియ వర్ణము అని అన్నారు. వీరిలో స్వార్థగుణము ఉంటుంది కానీ తక్కువ మోతాదులో ఉంటుంది.
3. తమోగుణము ఎక్కువగా, రజోగుణము కొద్దిగా, సత్వము స్వల్పంగా, కలిగి ఉండి, వ్యాపారము వ్యవసాయము, పశుసంపద కలిగి ఉండి, ధనము సంపాదిస్తూ మిగిలిన వర్ణములకు ధనము సమకూరుస్తూ, వారి అవసరాలను తీరుస్తూ, శారీరకం, మానసికంగా అధిక శ్రమ చేసేవారిని వైశ్యులు అని అన్నారు. వీరిలో తమస్సు ఉంటుంది కాబట్టి, వీరు తమ స్వార్థం అంటే తమ లాభాలు చూసుకుంటూ సమాజశ్రేయస్సుకు పాటుపడతారు. తమకు లాభం లేని పని చేయడానికి ఇష్టపడరు. తాము కొంత తీసుకొని సమాజానికి మిగిలింది పంచుతారు. అంటే బ్రాహ్మణులకు దక్షిణల రూపంలోనూ, క్షత్రియులకు పన్నుల రూపంలోమా ఇస్తారు.
4. తమోగుణము అధికంగా, రజోగుణము, సత్వగుణము స్వల్పంగా కలిగి ఉండి, క్షత్రియులకు రాజ్యపాలనలో సాయపడుతూ, ఉద్యోగములు చేస్తూ ప్రజలను సేవించే వారిని (అంటే నేటి ఉ ద్యోగస్థులను) శూద్రులు అని అన్నారు. తమోగుణము ప్రధానంగా స్వార్ధపూరితంగా ఉంటుంది. వీరినే వర్కింగ్ క్లాస్ అన్నారు. వీరు ఒకచోట కూర్చుని పని చేస్తారు. చెప్పిన పని చేస్తారు. స్వతంత్రించరు.తమకు రావలసిన వేతనముల కొరకు పని చేస్తారు. ఊరికే పనిచేయరు. చేసిన పనికి వేతనం పుచ్చుకుంటారు. ఎక్కువ పనిచేస్తే ఎక్కువ వేతనం అడుగుతారు. రాజులు తాము పన్నుల రూపంలో తీసుకున్న దనములో కొంత భాగం వీరికి వేతనముల రూపంలో చెల్లిస్తారు. ఈ విదంగా పరమాత్మ వర్ణవ్యవస్థను ఏర్పటు చేసాడు. మానవులలో ఇటువంటి వర్ణవ్యవస్థను సృష్టించినప్పటికినీ, తాను అందులో లేడు. ఆ వర్ణవ్యవస్థకు ఆయనకు ఎటువంటి సంబంధము లేదు. ఆయన ఏ కర్మచేయడు.

దీనిని ఇంకా వివరంగా చెప్పుకోవాలంటే మానవులు తప్ప మిగిలిన జంతువులు, పక్షులు అన్నీ తమతమ దర్మములను సక్రమంగా నిర్వర్తిస్తున్నాయి. ధర్మం తప్పేది ఒక్క మానవుడే అందుకే మానవులను ధర్మమార్గంలో, క్రమశిక్షణలో ఉంచడానికి వర్ణవ్యవస్థ ఏర్పరచబడింది. ఎందుకంటే

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



మానవులు తమతమ పరిధులను నిరంతరం దాటడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. వినోదం కోసం జంతువులు ఉండే చోటికి పోయి వాటిని వేటాడుతున్నాడు. జంతువులు ఉండాల్సిన అరణ్యాలను నరికి ఇళ్లు కట్టుకుంటున్నారు. ఆ జంతువులకు ఎక్కడకు వెళ్లలో తోచక జనావాసాలలోకి వస్తున్నాయి. ఇంకా మరి కొంతమంది విప్లవ సిద్ధాంతాల పేరుతో జంతువులు ప్రశాంతంగా జీవిస్తున్న అరణ్యాలలో తిరుగుతున్నారు. అక్కడి ప్రశాంత వాతావరణన్ని తుపాకీ మోతలతో కలుషితం చేస్తున్నారు. మానవుడు ఎక్కడ కాలుపెడితే అక్కడ ధర్మం సర్వనాశనం అవుతూ ఉంది. జంతువులు కూడా పారిపోతున్నాయి.
కాబట్టి ఈ మానవులను ఒక క్రమపద్ధతిలో పెట్టవలసిన అవసరం కలిగింది పరమాత్మకు. ఎవరి పని వాళ్లు చేయాలని నియమ నిబంధనలు అవసరము అయ్యాయి. దానికి ఒక ప్రణాళిక అవసరము అయింది. ఆ ప్రణాళిక పేరు వర్ణవ్యవస్థ.

(కాని మానవుడు ఈ వర్ణవ్యవస్థను కూడా తన స్వార్థానికి వినియోగించుకుంటూ మనిషి మనిషికీ అడ్డుగోడలు కట్టాడు. అగ్రవర్ణాలని, దళిత కులాలనీ విభజించి విద్వేషాలు రెచ్చగొట్టాడు. విద్య, ఉద్యోగం. వివాహం ఈ వ్యవస్థలలో ఈ కులవివక్ష రాజ్యమేలుతూ ఉంది. కులఘర్షణలు, పరువు హెత్యలు దీని వలననే జరుగుతున్నాయి.)
ఈ వర్ణవ్యవస్థ మనిషి మనిషికి మధ్య విభేదాలు కలిగించడానికి ఏర్పరచబడలేదు. మానవుడు ఆధ్యాత్మికంగానూ ఆర్థికంగానూ, సామాజికంగానూ అభివృద్ధి చెందడానికి ఏర్పరచబడ్డాయి.

(కాని కాలానుగుణంగా ఆ వర్ణవ్యవస్థ మనదేశంలో వికృతరూపం దాల్చింది. ఇతర దేశాలలో కూడా ఈ వర్ణవ్యవస్థ ఉంది. మనం ఇక్కడ బ్రాహ్మణులు అంటే విదేశాలలో ప్రీస్ట్ క్లాస్ అంటారు. క్షత్రియులను, వారియర్ క్లాస్ అంటారు. వైశ్యులను బిజినెస్ క్లాస్ అంటారు. శూద్రులను వర్కింగ్ క్లాస్ అంటారు. వ్యవస్థ ఒకటే. పేర్లుమార్పు.)

కాబట్టి వర్ణవ్యవస్థ అంటే సమాజము సక్రమంగా నడవడానికి అభివృద్ధిచెందడానికి ఏర్పరచబడిన వ్యవస్థ అని అర్థం చేసుకోవాలి. సమాజంలో ఏ వర్ణము ఎక్కువ కాదు. ఏ వర్ణము తక్కువ కాదు. అన్ని వర్ణముల వారు తమ పని తాము సక్రమంగా నిర్వర్తిస్తేనే సమాజం సజావుగా నడుస్తుంది. లేకపోతే అస్తవ్యస్తము అవుతుంది. ఉదాహరణకు వీధులు ఊడ్చే కర్మ చేసేవాడు ఒక రోజు రాకపోతే ఏమవుతుందో మనందలకీ తెలుసు. కాబట్టి అన్ని కర్మలు గొప్పవే. అన్నికర్మలు పుణ్యకర్మలే. ఎవడూ తక్కువ కాదు. ఎవరూ ఎక్కువకాదు. కర్మలను బట్టి మానవులలో ఎక్కువతక్కువలు కల్పించడం అమానుషం.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఈ వర్ణవ్యవస్థ గురించి పురుష సూక్తంలో ఉంది. పురుషసూక్తం ఋగ్వేదంలోది. ఋగ్వేదము అతి ప్రాచీసమైనది. అందులో ఈ వర్ణవ్యవస్థను అత్యంత నైపుణ్యంతో వర్ణించారు. బ్రాహ్మణోస్య ముఖమాసీత్ అంటే బ్రాహ్మణులు ముఖం నుండి ఆవిర్భవించారు. ముఖము ప్రదానంగా వాక్కు అంటే విద్యకు ప్రతిక. వేదవిద్య శాస్త్రవిద్య, వీటిని అందరికీ బోధించ ఆచరింవజేసి పని బాహ్మణులది. అందుకని బాహ్మణోస్య ముఖమాసీత్ అని అన్నారు.తరువాత బాహూరాజన్యకృతః అంటే రాజులు బాహుబలం కలిగి ఉండాలి. అప్పుడు రాజ్యరక్షణ, దేశరక్షణ, ప్రజల రక్షణ చక్కగా చూడగలరు. శరీరంలో శక్తి కలిగి ఉండేవి బాహువులు. అందుకే బాహు బలము అని అన్నారు. అందుకే బాహువులను క్షత్రియులకు ప్రతీకగా చెప్పారు. ఊరూ తదస్యయద్వైశ్యః అంటే వైశ్యులు మన శరీరంలో ఊరువులతో అంటే తొడల భాగంతో సమానము. శరీరాన్ని మోసేది తొడల బాగం. అవి బలంగా లేకపోతే నిలబడలేడు. సమాజానికి ధనము, ధాన్యము, ఐశ్వర్యము సమకూర్చేది వైశ్యులు. ఈ సమాజానికి తొడలవంటి వారు. తరువాత పద్భ్యాగ్ం శూద్రో అజాయత. శూద్రులు పాదముల వంటి చారు. ఎక్కడికిపోవాలన్నా, ఏపని చేయాలన్నా గతిమంతములైన పాదములే శరణ్యము. అందుకని శరీరంలో పాదముల ప్రాముఖ్యం అంతా ఇంతా కాదు. తల్లి, తండి గురువు, దైవము వీల పాదములకు నమస్కరిస్తాము. నమాజం సక్రమంగా నడవాలంటే విరాట్ పురుషుని పాదములలో మండి ఉద్భవించిన శూదులే ముఖ్యము.

కాబట్టి అన్ని వర్ణములు సమానమైనవే. ఒకటి ఎక్కు మరొకటి తక్కువ కాదు. దేని ప్రాధాన్యత దానిదే అని తెలుసుకోవాలి. అందుకనే విరాట్పురుషుని శరీరంలోని ముఖ్యమైన నాలుగు భాగాలు(తల, చేతులు, తొడలు, కాళ్లు) నాలుగు వర్ణాలకు ప్రతీకలుగా వర్ణించారు. వీటిలో భేదాలు కల్పించడం మన అజ్ఞానానికి పరాకాష్ఠ. కాలిలో ముల్లుగుచ్చుకుంటే కళ్లలో నీళ్లు తిరుగుతాయి. చెయ్యి ఆ ముల్లు తియడానికి ప్రయత్నిస్తుంది. తొడలు మోకాళ్లు వంగి చేతులకు కాళ్లు అందేటట్టు చేస్తుంది. అవయవాలు అన్నీ ఒకదానితో ఒరటి ఇలా సహరరించుకుంటాయి. మనమే తిన్నది అరక్క కులాల పేరుతో దెబ్బలాడుకుంటున్నాము. ఇంతెందుకు ప్రతి మనిషిలోనూ నాలుగు వర్ణాలు ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదేమో, ఎలాగంటే, పిల్లలకు పాఠాలు చేప్పేటప్పుడు, నీతి వాక్యాలు చెప్పేటప్పుడు, సాటివారికి నాలుగు మంచి మాటలు చెప్పేటప్పుడు అతడు బ్రాహ్మణుడు. ఎవరైనా తన మీదికి కానీ, తన కుటుంబం జోలికిగానీ వస్తే, ధైర్యంగా ముందుకు దూకినపుడు, అతడు క్షత్రియుడు. తన కుటుంబానికి ధనం సంపాదించేటప్పుడు, వ్యవసాయం, వ్యాపారం చేసేటప్పుడు వైశ్యుడు. ఉద్యోగం చేసేటప్పుడు సమాజ సేవ చేసేటప్పుడు శూద్రుడు. అంటే ప్రతి మనిషిలో నాలుగు వర్ణాలు ఉన్నాయి.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



అని కూడా చెప్పుకోవచ్చు. సందర్భానుసారంగా మరొక విషయం కూడా చెప్పుకుందాము. మానవులను, వారి వారి గుణములు, చేసే కర్మల తోపాటు జాతి ప్రకారంగా కూడా శుభజంచవచ్చు కాని పరమాత్మ ఆ విషయం చెప్పలేదు. కేవలం వారి గుణములను బట్టి, కర్మలను బట్టి మాత్రమే వర్ధ వ్యవస్థను ఏర్పాడు చేసాడు. కాని ఈ నాడు కేవలం పుట్టుకతో మాత్రమే కులమును నిర్ణయిస్తున్నాము. జాతి అంటూ పుట్టుకతో వచ్చేది. జ అంటే పుట్టుక. ఒక వ్యక్తి తన గుణము ప్రకారము గురువుగా ఉన్నాడు. పురోహితుడుగా ఉన్నాడు. ఆయన గుణబాహ్మణుడు. ఆయనకు పుట్టిన కుమారుడు కూడా బావ్మణజాతికి చెందినవాడు కావాలి.

కాని ఆయన క్షత్రియ గుణములు అలవరచుకుంటాడు. అటునంటప్పుడు ఆయన జాతిరీత్యా బ్రాహ్మణ జాతి అయినా గణములో క్షత్రియుడు (పరశురాముడు, ద్రోణుడు, అశ్వత్థామ.) అలాగే జాతి రీత్యా క్షత్రియుడు అయినా గుణముల రీత్యా బాహ్మణత్వము స్వీకరించి బ్రహ్మర్షి అయ్యాడు. ఆయనే విశ్వామిత్రుడు. కృష్ణుడు కూడా జన్మత: క్షత్రియుడు. కానీ శూద్రవృత్తి అయిన సారధ్యం చేసాడు. బ్రాహ్మణ వృత్తి అయిన వేదాంతం బోధించాడు. వైశ్యవృత్తి అయిన పశుపాలన, గోవులను కాయడం చేసాడు. కాబట్టి ఒకే వ్యక్తిలో అన్ని గుణాలు ఉండవచ్చు. ఈ నాడు మనలో కూడా పుట్టుక రీత్యా బ్రాహ్మణుడు అయి ఉండి, వ్యాపారం చేస్తుంటే అతడు గుణ,కర్మ వైశ్యుడు. రక్షణ, పరిపాలనా రెంగులో ఉంటే గుణ,కర్మ క్షత్రియుడు .ఈ ప్రకారంగా గుణముల ప్రకారము వర్ణములు మారిన వారు ఈనాడు కూడా చాలామంది కనిపిస్తారు.

అంతాచెప్పిన తరువాత ఆఖరున పరమాత్మ ఒక మాట అన్నాడు. ఇదిఅంతా నేనే చేసాను. ఈ వర్ణ్యవస్థకు నేనే కారకుడిని. ఇది నా సృష్టి. కాని నేను ఏమీ చేయలేదు. నన్ను ఏమీచేయని వాడిగా, దీనితో ఏమీ సంబంధం లేనివాడిగా భావించు అని అన్నాడు. ఈవిరుద్ధ భావాల అంతరార్ధాన్ని తరువాతి శ్లోకంలో వివరించాడు పరమాత్మ.

14. న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా ।
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే ॥ ॥

ఓ అర్జునా! నాకు ఏ కర్మలు గానీ వాటి ఫలములు గానీ అంటవు. నాకు కర్మచేయాలనే కోరిక కూడా లేదు. అవసరం అంతకన్న లేదు. నా లక్షణములను గురించి తెలునుకున్న వాడు, ఎటువంటి కర్మల చేతా బంధింపబడడు. ఎందుకంటే సాధకుడు ఎల్లప్పుడూ నా యొక్క లక్షణములను అనుకరిస్తాడు. ఆచరిస్తాడు. ఆయన కర్మలు చేసినా నా మాదిరి ఎటువంటి ఆసక్తిలేకుండా, ఫలాపేక్షలేకుండా చేస్తాడు. నేనేమిటో నా లక్షణాలేమిటో, నేను ఏ మాదిరి సంగం లేకుండా కర్మలు చేస్తానో తెలుసుకుంటాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



నేను కర్మలు చేసినా నాకు కర్మఫలములు ఎందుకు అంటడం లేదో ఆ రహస్యం తెలుసుకుంటాడు. అపుడు అతడు కూడా నా మాదిరే ఈ కర్మల చేతా, కర్మఫలముల చేత బంధింపబడడు. తుదకు నన్నే పొందుతాడు.

15. ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః |
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్ || ||

పైన చెప్పిన విధంగా నన్ను అనుసరించిన ముముక్షువులు, మనులు ఎంతో మంది నిష్కామ కర్మలు ఆచరించి ముక్తి పొందారు. నీవు కూడా నీ పూర్వులు ఆచరించిన మాదిరి ఆచరించు.

ఈ శ్లోకాన్ని పైశ్లోకంతో అన్వయించుకోవాలి పై శ్లోకంలో పరమాత్మ నేను ఈ విశ్వాన్ని సృష్టించాను, వారి వారి గుణములను, చేసే కర్మలను బట్టి వారు నాలుగు వర్ణములుగా విభజింపబడ్డారు. నేను అందరిలో ఆత్మస్వరూపుడుగా ఉన్నాను. కాని నేను ఏ కర్మాచేయను. చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే నాకు కర్మలు చేయవలసిన అవసరము, ఆ కర్మల మీద ఆసక్తి లేదు. ఆ కర్మఫలములను నేను ఆశించను. ఒక వేళ నేను కర్మలు చేసినా ఆ కర్మఫలములు నన్ను అంటవు. ఇదీ నా తత్త్వము. నా తత్వమును తెలుసుకొని నన్ను అనుసరిస్తే అంటే నేను చేసినట్టు కర్మలను ఆసక్తి లేకుండా, నిష్కామంగా చేస్తే, వారిని కర్మబంధనములు అంటవు. వారు నిరంతరము నా మాదిరి ఆనంద స్వరూపులుగా ఉంటారు.
ఓ అర్జునా! మరలా చెబుతున్నాను. ఇదేదో నేను నీకు చెబుతున్నతత్వము కాదు. ఈ తత్వము ఈనాటిది కాదు. అతి పురాతనమైనది. ఎంతో మంది ఋషులు ముముక్షువులు అంటే మోక్షం కోసం ప్రయత్నం చేసిన వారు. నేను పైన చెప్పిన తత్వమును తెలుసుకొని. ఆ తత్వము. ప్రకారము కర్మలను ఆచరించారు. ముక్తులయ్యారు.

పరమాత్మ ఇలా చెప్పడానికి కారణం ఏమిటంటే, మోక్షసాధనకు నిష్కామ కర్మ పునాది. నిష్కామ కర్మ ఆచరించడం వలననే మోక్షము అనే భవన నిర్మాణము మొదలవుతుంది. మోక్షము కావాలనుకొనే వారు ముందు నిష్కామ కర్మ ఆచరించాలి. ఇదే మార్గాన్ని కృష్ణుడు అర్జునుడికి కూడా ఉపదేశించాడు. నీవు కూడా ఎటువంటి కోరికలు, మమతానురాగములు లేకుండా, ఎటువంటి ఫలితమును ఆశించకుండా, ఎటువంటి ఆసక్తి లేకుండా, నీ స్వధర్మము, నీ కర్తవ్యము అయిన యుద్ధము చేసి కీర్తి గడించు నీ పూర్వీకులు కూడా ఇదే మాదిరి చేసారు. వారు నీ మాదిరి సన్యాసం తీసుకుంటాను అని అనలేదు. వారూ రాజ్యపాలనచేసారు. నిష్కామ కర్మలు చేసారు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఎటువంటిసంగం లేకుండా కర్మలు చేసారు. ముక్తిని పొందారు. నీవు కూడావారి మార్గాన్నే అనుసరించు. అని ఉపదేశించాడు.

16. కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః |
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ || ||


కర్మ అంటే ఏమిటి? అకర్మ అంటే ఏమిటి? అర్జునా అ విషయంలో వేదములు శాస్త్రములు చదువుకున్న పండితులు కూడా ఏమీ తెలుసుకోలేక పోయారు. తెలిసీ తెలియని మోహంలో, భ్రాంతిలో ఉన్నారు. ఏది తెలుసుకుంటే నీకు ఈ కర్మబంధనముల నుండి విముక్తి కలుగుతుందో, దాని గురించి చెబుతాను. శ్రద్ధగా విను.

ఈ కర్మ రహస్యం చాలా నిగుఢమైనది. బాగా శాస్త్రజ్ఞానము కలిగిన వారికే పూర్తిగా తెలియదు. అందరికీ అసలే తెలియదు. దీనిని తెలుసుకుంటేనే కానీ సంసార బంధనముల నుండి విముక్తుడు కాలేడు. ఈ సంసార బంధనముల నుండి బయటపడటానికి ప్రయత్నిస్తున్న ప్రతి వాడూ ఈ కర్మ రహస్యాన్ని తెలుసుకోవాలి. కాబట్టి ఆ కర్మరహస్యమును నేను నీకు చెబుతాను శ్రద్ధగా విను. మనం ఇంతకు ముందు జ్ఞానయోగం గురించి తెలుసుకున్నాము. మనకు ఎటువంటి జ్ఞానం కావాలి అనే విషయం ఇక్కడ చెబుతున్నాడు. మనకు కర్మకు సంబంధించిన జ్ఞానం కూడా అవసరమే. కర్మ అంటే ఏమిటి? అది ఎలా చేయాలి? దాని స్వరూప స్వభావాలు ఏమిటి? అకర్మ అంటే ఏమిటి? ఏ పని చేయాలి. ఏ పని చేయకూడదు. చేస్తే ఎందుకు చేయాలి. ఎలా చేయాలి. చేయకూడని పని ఎందుకు చేయకూడదు. చేస్తే ఏమవుతుంది. దీనికి సంబంధించిన జ్ఞానం గురించి ఇక్కడ చర్చించబోతున్నాడు పరమాత్మ. కాబట్టి మానవునికి ఆత్మజ్ఞానముతో పాటు కర్మల గురించి జ్ఞానం కూడా అవసరమే అని తెలుస్తు ఉంది. ఎందుకంటే అందరూ ఎన్నో కర్తలు చేస్తారే కానీ, దాని గురించి ఎవరూ తెలుసుకోలేదు. తెలుసుకోడానికి కనీసం పయత్నించలేదు. బాగా చదువుకున్న పండితులుకూడా దీని గురించి పూర్తిగా తెలుసుకోలేకపోయారు. కర్మ గురించిన జ్ఞానం నీవు తెలుసుకుంటే, నీకు శ్రేయస్సు కలుగుతుంది. అజ్ఞానం నుండి, అన్ని రకముల దుఃఖముల నుండి బయట పడతావు. అని కర్మల గురించిన జ్ఞానాన్ని అర్జునుడికి ఉపదేశించాడు కృష్ణుడు.

పూర్వం చెట్టు కింద కూర్చున్న వ్యక్తి చెట్టుమీదినుండి ఒక యాపిల్ పండు కిందపడగానే అందరి మాదిరి దొరికింది కదా అని, దానిని తీసుకొని తినలేదు. అది ఎందుకు కింద పడింది అని ఆలోచించాడు.

అమరనధ్ అమర్


అలాగే ఒక కుర్రాడు టీ కెటిల్ లో నీరు మరుగుతూ ఆవిరి బయటకు వచ్చి, కెట్టిల్ మీద పెట్టిన మూతను పైకి ఎగరకొడుతుంటే, ఆ మూత అలా ఎందుకు ఎగురుతూ ఉంది అని నీటి ఆవిరికి ఉన్న శక్తిని గురించి ఆలోచించాడు. మరొకాయన నీటి తొట్టిలో పడుకున్న తన శరీరం తేలికగా ఉండటం గమనించాడు. మరొకాయన పక్షులు ఆకాశంలో రెక్కలు విప్పుకొని ఎలా తిరగగలుగుతున్నాయి అని ఆలోచించాడు. ఈ ఆలోచనలే నేడు మానవసమాజ వికాసానికి, పురోభి వృద్ధికి తోడ్డడ్డాయి. అలాగే కర్మల గురించిన జ్ఞానం తెలుసుకుంటే, ఆ కర్మల వలన కలిగే బంధనముల నుండి విడివడి, మోక్షము పొందడానికి శాశ్వతానందము పొందడానికి మార్గం తెలుస్తుంది. అందుకే కృష్ణుడు అంటున్నాడు ఓ అర్జునా! కర్మ అంటే ఏమిటో, కర్మ చేయకుండా ఉండటం అంటే ఏమిటో, నీకే కాదు, బాగా చదువుకున్న పండితులకు కూడా సరిగా అర్థం కాలేదు కాబట్టి, ఆ విషయాలన్నీ నీకు వివరిస్తాను. ఇవన్నీ నీకు పొద్దుపోక చెప్పడం లేదు. ఇవి తెలుసుకుంటే నీవు చేయవలసిన కర్మలు చేసి, కర్మల గురించిన జ్ఞానం పొంది, ఈ ప్రాపంచిక విషయముల నుండి విముక్తి పొంది, తుదకు మోక్షం పొందుతావు. అని అన్నాడు.












www.sanatanadharm.com

సనాతన ధర్మ గ్రంథాలను ప్రతి ఒక్కరికి చేరువ చేసేందుకు అమర్నాథ్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ప్రారంభించడం జరిగింది. ఇందులో హిందూ ధర్మానికి చెందిన అన్ని గ్రంథాల సమాచారం ఉంటుంది. మన గ్రంథాల్లోని ప్రతి విషయాన్నీ విపులంగా వివరిస్తూ.. అందరికి  అర్థమయ్యే విధంగా తయారు చేయడం జరిగింది. అనేక గ్రంథాలను చదివి.. అందరికి అర్థమయ్యే రీతిలో దీనిని రాయడం జరిగింది. మీరందరు ఆదరిస్తారని, ఆశిస్తున్న, ఇట్లు మీ అమర్నాథ్ అమర్ ........

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



**17. కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః।**
**అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః॥**

కర్మలు మూడు విధములు. మొదటిది కర్మ అంటే ప్రతి వాడూ చేయతగిన పని దీనినే విహిత కర్మ అని కూడా అంటారు అంటే చేసే వాడికి, ఎదుటి వాడికి, హితమును మంచిని మేలును చేకూర్చే కర్మ. రెండవది వికర్మ అంటే చేయకూడని కర్మ. అంటే నిషేధించబడిన కర్మ చేయకూడని, నేరపూరితమైన, అపనీతి కరమైన, అసాంఘికమైన, కర్మ. మూడవది అకర్మ. చేయవలసిన పని చేయకపోవడం. ఏ పనీ చేయకుండా సోమరిగా ఉండటం. వేదాంతానికి వక్రభాష్యం చెప్పేవారు ఈ పని చేస్తుంటారు. అన్ని దేవుడే చూసుకుంటాడు, నారుపోసిన వాడు నీరు పోయకపోతాడా అని చేతులు ముడుచుక్కూర్చుంటారు. తమ సోమరి తనానానికి వేదాంతాన్ని అడ్డం పెట్టుకుంటారు.

పరమత్మ ఈ మూడు రకములైన కర్మలను చెప్పి, ఈ మూడు రకములైన కర్మల యొక్క తత్వమును తెలుసుకోవడం చాలా కష్టము. ఎందుకంటే ఇది చాలా లోతైన జ్ఞానము అని అన్నాడు. అందుకే పరమాత్మ ఇక్కడి నుండి కర్మలయొక్క తత్వములను గురించి, విశిష్ఠతను గురించి వివరిస్తున్నాడు. ఏదో పుట్టాము పెరుగుతున్నాము మంచో చెడ్డో కర్మలు చేస్తున్నాము, ఇష్టమైన దేవుళ్లను ఆరాధిస్తున్నాము, ఆరాధనకు తగిన ఫలములను పొందుతున్నాము, సంసారంలో పడి ఈదుతున్నాము తుదకు మరణిస్తాము అని అనుకోకుండా, కర్మల యొక్క రహస్యములను తెలుసుకోని, ఏ కర్మలు చేస్తే ఈ నంసార బంధనముల నుండి విముక్తి పొందుతామో తెలుసుకోవాలనే ఆభిలాష కలవారికి పరమాత్మయొక్క ఈ వివరణ ఉపయోగపడుతుంది.

కర్మణో గతి: అంటే కర్మయొక్క గతి అంటే పోకడ, స్వభావము. కర్మ ప్రవర్తించే తీరు. కర్మ మనకు ఇచ్చే ఫలితము దీని గురించి తెలుసుకోవడం. గహనా అంటే ఆత్యంత రహస్యమైనది. అంటే ఎవరికి చెప్పకుండా రహస్యంగా ఉంచారని కాదు. అర్థం చేసుకోవడం కష్టము. అంత సులభంగా అర్థం కాదు. ఎక్కడో చదువుకుంటే తెలిపేది కాదు. గురువుద్వారా నేర్చకోవలసినది అని అర్థం.

ఎలాగంటే మనం అందరం పుట్టినప్పటి నుండి కర్మలు చేస్తూనే ఉన్నాము. చేయాల్సిన కర్మల కన్నా చేయకూడని కర్మలే ఎక్కువ చేస్తున్నాము. చేసి బాధపడుతున్నాము. పశ్చాత్తాప పడుతున్నాము. కానీ మరలా అదే చేస్తున్నాము. కాని కర్మ స్వభావం ఏమిటి కర్మలు ఎలా చేయాలి అని తెలుసుకోడానికి ప్రయత్నించలేదు. తప్పుచేసి బాధపడటం తప్ప, దానిగురించి ఎప్పుడూ ఆలోచించలేదు. దృష్టి పెట్టలేదు. ఆ కర్మల యొక్క జ్ఞానం గురించి పరమాత్మ వివరంగా తెలియజేస్తున్నాడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



**18. కర్మణ్యకర్మ యః పశ్యేదకర్మణి చ కర్మ యః |**
**స బుద్ధిమాన్మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ || ||**

ఎవరైతే కర్మలో అకర్మను, అకర్తలో కర్మను చూస్తుంటాడో, అతడు వివేకము కలవాడు. యుక్తుడు అని అనబడతాడు. అతడు సకలతర్మలను ఆచరించిన వాడు అవుతాడు. కర్మ అకర్మ అనే రెండు రకములైన కర్మలు పైన చెప్పారు. కర్మ అంటే విహిత కర్మ అంటే చేయవలసిన కర్మ, చేసినందువలన హితమును కూర్చే కర్మ, రెండవది అకర్మ అంటే ఏ పనీ చేయకుండా ఉండటం. ఇప్పుడు పరమాత్మ కర్మలో ఆకర్షమను, అకర్మలో కర్మను చూడాలి అని అంటున్నాడు. అటువంటి వాడు జ్ఞాని. వివేక వంతుడు, యుక్తుడు. అటువంటి వాడు కృత్స్కకర్మ కృత్ అంటే అన్నికర్మలు చేసినట్టే అని అన్నాడు.

ఇది కొంచెం కంఫ్యూజన్గా ఉంది కదూ. వివరంగా తెలుసుకుందాము. మనం ఇదివరకే చెప్పుకున్నాము. ప్రతి వాడికి అహంకారము ఉంటుంది అనీ, ఈ పని నేను చేస్తున్నాను నేను తప్ప వేరేఎవరూ ఈ పని చేయలేరు, నేను చేసే ఈ పనికి ఈ ఫలితం వస్తుంది అని అనుకుంటూ ఉంటారు. దీనిని కర్తృత్వ భావన, ఫలాపేక్ష అని అంటారు. ఈ రెండు భావనలతో కర్మ చేస్తే ఆ కర్మలు బంధనములను కలుగచేస్తాయి. ఈ కర్తృత్వ భావన లేకుండా, ఫలాపేక్ష లేకుండా, అనాసక్తంగా కర్మలు చేస్తే ఎటువంటి బంధనములు అంటవు. అటువంటి కర్మలు చేసినా చేయనట్టే లెక్క. దీనినే కర్మలో అకర్మను చూడటం. కర్మచేస్తున్నాడు కానీ ఏకర్మాచేయనట్టే ఉంటున్నాడు. అన్నీ భగవంతునికి అర్పిస్తున్నాడు. భగవంతుని పరంగా చేస్తున్నాడు. ఈ భావన ప్రతి వాడికీ రావాలి. కాబట్టి గొప్ప వారు, ముముక్షువులు లోకంలో కర్మలు చేస్తుంటారు. కాని నిష్కామంగా, కర్తృత్వభావన లేకుండా చేస్తుంటారు. కాబట్టి వారు ఏ కర్మా చేయనట్టే అవుతుంది కానీ వారు కర్మలు చేసినట్టు కాదు. ఆ కర్మల వలన వారికి ఎటువంటి బంధనములు కలుగవు. దీనిని తెలుసుకోవడమే కర్మలో అకర్మనుచూడటం.

ఇంకా వివరంగా చెప్పాలంటే నేను చేస్తున్నాను అనే అహంకారంతో, కర్తృత్వబుద్ధితో, ఆసక్తితో, సంగమంతో, చేసే కర్మలే బంధనములు కలుగచేస్తాయి కానీ, నిరాసక్తంగా, నిష్కామంగా చేసే కర్మ ఎటువంటి బంధనములను కలుగచేయదు. ఈ ప్రకారంగా ఎవరైతే కర్మలో అకర్మను చూస్తారో, అతడే జ్ఞాని వివేకవంతుడు, యుక్తుడు అని పిలువబడతాడు.. నిష్కామకర్మ చేయడం ద్వారా, నిరాసక్తంగా కర్మలు చేయడం ద్వారా జ్ఞానం వస్తుందనీ, చిత్త శుద్ధి, ఆత్మతత్వము, నిశ్చయాత్మకబుద్ధి అలవడుతుందని అదే ముక్తికి మార్గము అనీ తెలుసుకున్నాము. దానికి మూలమే ఈ కర్మలో అకర్మను చూడటం.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఇంక రెండవది అకర్మలో కర్మను చూడటం. పుట్టిన ప్రతి మానవుడు కర్మచేయక తప్పదు. మానవులు ఇది వరకు ఎన్నో జన్మలు ఎత్తారు. ప్రస్తుతం మానవ జన్మలో ఉన్నారు. ఇంతకు ముందుజన్మలలో ఎన్నో కర్మలు చేసి ఆ కర్మల తాలూకు వాసనలను తమతోపాటు తెచ్చుకుంటారు. అవి ఈ జన్మలో అనుభవిస్తుంటారు. వాటికి తోడు ఈ జన్మలో కూడా పాపంచిక విషయములలో లీనమై కొత్త కర్మలు చేస్తుంటారు. మరి కొందరు సోమరులుగా ఉండి ఏ పనీ చేయకుండా ఉంటారు. ఏ పనీ చేయక పోవడం అకర్మ అని మనం చెప్పుకున్నాము. వాస్తవానికి ఇది అకర్మ కాదు.. ఎందుకంటే కేవలం ఇంద్రియములతో కర్మలు చేయనంత మాత్రాన కర్మలు ఏమీ చేయనట్టు కాదు. వారి మనసులలో సంకల్పములు, కోరికలు, పూర్వజన్మ వాసనలు సుడులు తిరుగుతుంటాయి. శరీరం మాత్రం ఒకచోటనే ఉంటుంది. మనసు ప్రపంచం అంతా విహరిస్తూ ఉంటుంది. కోరికలతో సతమతమౌతూ ఉంటుంది. ఇదే అకర్మలో కర్మ చేయడం మానసిక కర్మలు కూడా బంధనములకు కారణం అవుతాయి. వాసనలను కలుగజేస్తాయి. మరుజన్మకు కారణం అవుతాయి. కాబట్టి మనసును కూడా నిరోధించడం ముఖ్యం కేవలం ఇంద్రియములను నిగ్రహించి నంత మాత్రాన ఏమీ కాదు. దీనికి పత్యక్ష నిదర్శనం మన బాబాలు, సన్యాసులు. వారు కేవలం కాషాయాలు ధరించి మఠంలో కానీ ఆశ్రమంలో కూర్చుంటారు. కాని వారి మనసులు ప్రాపంచిక విషయములలో విహరిస్తుంటాయి మానసికంగా విషయ సుఖములను అనుభవిస్తుంటారు.

కాబట్టి మనం తెలుసుకోవలసినది ఏమిటంటే ఈ బంధనములు, వాసనలు కలుగ చేసేది దేహముతో కానీ, ఇంద్రియములతో చేసే కర్మలు వలన కానీ కాదు, ఆ కర్మలు చేయడానికి సంకల్పించే మనస్సు, కేవలం ఇంద్రియములను ఒక చోట బంధించి, మనసును విషయవాంఛలలో విహరింపజేయడం కేవలం తనను తాను మోసం చేసుకోవడమే అవుతుంది. లోకాన్ని మోసం చేయడం కూడాను. ఇటువంటి వారు తాము పైకి ఏకర్మలు చేయకుండా కనిపించినా అన్ని కర్మలు చేస్తూనే ఉంటారు. వీరు మిధ్యాచారులు. పేద వాళ్లు వయసు మీరిన వాళ్లు పుణ్యక్షేత్రములు దర్శించలేరు. ఎక్కడికీ పోలేరు. వారికి కడుపే కైలాసం. ఇల్లే వైకుంఠం వాళ్లు ఇంట్లో కూర్చుని, ధ్యానంలో ఉండి. ఏ కర్మా చేయకుండా .

కేవలం మనసుతో అన్ని పుణ్యక్షేత్రాలు చుట్టి రావచ్చు. అన్ని దేవుళ్లను మనసులోనే దర్శించవచ్చు. మనసులోనే ఎన్నోపుణ్యకార్యాలు చేసినట్టు ఊహ చేయవచ్చు. సమాజానికి పనికి వచ్చే ఎన్నోమంచి పనులు చేసినట్టు అనుభూతి పొందవచ్చు. ఎల్లప్పుడూ ఇతరుల క్షేమమును, సమాజహితమును కోరుకోవచ్చు. అటువంటి వారు కూడా అకర్మలో కర్మలు చేసినట్టే.

అమరనాధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఈ శ్లోకాన్ని ఇంకొంచెం వివరంగా తెలుసుకుందాము ఇటువంటివి గ్రంధిశ్లోకములు అని అంటారు. అంటే పైపైఅర్థం కావు. చాలా చిక్కుముడిగా ఉంటాయి. లోతుగా పరిశీలిస్తే అనంతమైన అర్థం గోచరిస్తుంది. ఈ శ్లోకం కూడా అటువంటిదే పైపైన చదివితే కర్మలో అకర్మను, అకర్మలో కర్మనుచూచేవాడు వివేకి, బుద్ధిమంతుడు అని అర్థం. ఇది ఎంత అసంబద్ధంగా ఉందో మీకే అర్థం అయి ఉంటుంది. సాధారణంగా తాడును చూచి పాము అనుకునేవాడు అజ్ఞాని, తాడును తాడుగానూ, పామును పాముగానూ చూసేవాడు జ్ఞాని ఇది సాధారణ అర్థము. కాని ఇక్కడ వ్యతిరేకంగా చెబుతున్నాడు పరమత్మ. కాని దీనిని లోతుగా పరిశీలిస్తే అసలు అర్థం గోచరిస్తుంది.

ఈ లోకంలో ప్రతి జీవికి రెండు లక్షణాలు ఉన్నాయి. అవే మృతం, అమృతం. ఈ రెండు కలిస్తేనే అది జీవి అవుతుంది. దీనినే నేను నాది అనే భావన అని అంటారు. ఇందులో మృతస్వరూపము అంటే దేహము, మనసు, బుద్ధి. ఈ మూడు కలిసి అహంకారము అని పిలుస్తాము. ఈ మూడు ప్రకృతిలో ఉన్న గుణములతో కలిసి ప్రవర్తిస్తుంటాయి. ఈ అహంకారము పుట్టగానే వస్తుంది. మరణించగానే పోతుంది. అంటే మృతస్వభావము కలిగినది. తరువాతది అమృత స్వభావము కలది. అంటే చావులేనిది. దాని గురించి మనం రెండవ అధ్యాయంలో చెప్పుకున్నాము. అదే ఆత్మ స్వరూపము. అస్త్ర శస్త్రములతోగాని, నీరు గాలి అగ్నితో గానీ అది మరణించదు. అదే అమృతస్వరూపము. ఈ రెండు కలిస్తేనే ఒక జీవి అవుతుంది. వీటినే క్లుప్తంగా అత్మ, అనాత్మ వివేచన అని కూడా అంటారు.

ఈ ఆత్మ అందరిలో ఉంటుంది. అందరిలో ఉన్న ఆత్మస్వరూపము ఒకటే వేరు వేరు కాదు. అన్నీ ఆ పరమాత్మ స్వరూపమే. ఎలాగంటే కుండలో ఉన ఆకాశము, రూములో ఉన ఆకాశము, పెద్ద హాలులో ఉన్న ఆకాశము, ఈ విశ్వంలో ఉన్న ఆకాశము అన్నీ ఒకటే. కాకపోతే ఏ ప్రదేశంలో ఉంటే ఆ ప్రదేశానికి పరిమితం అయినట్టు మనకు అనిపిస్తుంది. అలాగే అంతటా నిండి ఉన్న పరమాత్మ ఆత్మస్వరూపుడుగా ప్రతిజీవిలోనూ ఉన్నాడు. ఈ ఆత్మ పరమాత్మగా అంతటా నిండి, అనంతంగా, తుది మొదలు లేకుండా ఉంది కాబట్టి అచలంగా ఉంటుంది. ఒక డబ్బానిండా బియ్యంపోస్తే ఆ డబ్బాను అటుఇటు ఆడించినా అ బియ్యం కదలవు. ఎందుకంటే డబ్బా నిండుగా ఉన్నాయి కాబట్టి, అలాగే ఈ పరమాత్మ తత్త్వము అంతటా నిండి ఉంది. కాబట్టి కదలడానికి స్పేస్ లేదు కాబట్టి అచలము అని అన్నారు. అందువలన ఆత్మస్వరూపుడైన పరమాత్మ ఏకర్మ చేయలేడు.

చేయడు, కర్మచేయాలంటే కదలిక ఉండాలి. కదలికలేని వాడు కర్మచేయలేడు. ఇంక రెండవది మృతము. అంటే శరీరము, మనస్సు బుద్ధి. ఈ మూడింటిని అహంకారము అని అన్నాము కదా. ఇది నిరంతరము చలిస్తూనే ఉంటాయి. ఏదో ఒక పని చేస్తూనే ఉంటాయి.



# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము

మనం నిద్రపోతున్నా శరీరంలో జీర్ణక్రియ, గుండె కొట్టుకోవడం, గాలి పీల్చడం, వదలడం రక్తప్రసరణ జరుగుతూనే ఉంటుంది. పగలు సరే ఈ శరీరం ఎన్నోపనులు చేస్తుంటుంది. మనసు ఆలోచనలు, సంకల్పవికల్పాలు చేస్తూనే ఉంటుంది. భావోద్వేగాలు కలుగచేస్తుంటుంది. బుద్ధి తన విచక్షణను ఉపయోగించి మనసుకు మంచి చెడు చెబుతూనే ఉంటుంది. కాబట్టి ఈ శరీరము మనసు, బుద్ధి కర్మలు చేయడంలో ఉంటాయి. కాబట్టి ఆత్మ -- అకర్మ, శరీరము,మనసు,బుద్ధి --కర్మ కాబట్టి శరీరము,మనసు,బుద్ధి కర్మలను చేయకుండా ఉండలేవు అంటే కర్మలను వదలలేవు.. ఆత్మస్వరూపము ఎటువంటి కర్మచేయలేదు. చేయదు. కేవలం మనో బుద్ధి శరీరాలతో చేసే కర్మలను సాక్షీభూతంగా చూస్తూ ఉంటుంది.
ఈ శ్లోకం ప్రకారము దేహము, మనస్సు బుద్ధితో కలిసి అనేక కర్మలను చేస్తున్నా, ఆ కర్మల మీద ఆసక్తి లేకుండా, కర్మల మీద ఆధారపడకుండా, ఏ కర్మా చేయని ఆత్మస్వరూపాన్ని ఎవరు చూస్తున్నారో దర్శిసస్తున్నారో, అంటే తాను చేసే కర్మలలో అకర్మను అంటే ఆత్మస్వరూపాన్ని ఎవరు చూ స్తున్నారో వారిని బుద్ధిమంతుడు వివేకి అని అంటారు అని అర్థం చేసుకోవాలి. అలాగే దేహము, మనస్సు బుద్ధి పని చేయనపుడు కూడా అన్ని కర్మలు వాటంతట అవి జరుగుతుంటాయి. అని ఎవరు తెలుసుకుంటారో, వారే వివేకవంతులు. అంటే గాఢ సుషుప్తావస్థలో ప్రాపంచిక విషయాల వలన అనుభవించిన దానికన్నా ఎక్కువ ఆత్మానందాన్ని పొందడం గురించిన జ్ఞానం ఎవరు పొందుతారో, వారే వివేకవంతుడు.
సాధాగణంగా మనం ఏదో ఒక పని చేస్తే ఆనందం కానీ, దుఃఖం కాని వస్తుంది. కాని గాఢ సుషుప్తిలో ఏ పనీ చేయకపోయినా ఆనందం కలుగుతుంది. దానినే ఆత్మానందము అని అంటారు. ఎందుకంటే ఎల్లప్పుడూ ఆనందంగా ఉండటం ఆత్మయొక్క స్వభావము. ఆ ఆత్మను దర్శించడమే అకర్మలో కర్మ చూడటం. అటువంటి వాడు కృత్స్నకర్మకృత్ అంటే ఏ పనీ చేయకపోయినా అన్నిపనులు చేసినట్టే. అంటే మనకు కర్మలు చేస్తేనే ఫలితము, తృప్తి, ఆనందము కలిగేది. కాని జ్ఞానికి ఏ పనీ చేయకుండా మనసును ఆత్మలో చేర్చి రమిస్తుంటే, అన్ని పనులు చేసినదాని కన్నా ఎక్కువ తృప్తి ఆనందము కలుగుతాయి. ఈ జ్ఞానము అందరూ పొందవచ్చు అని పరమాత్మ బోధించాడు.

కేవలం వేదములు శాస్త్రములు చదువుకున్నంత మాత్రాన పండితులు కావచ్చేమోకానీ బుద్ధిమంతులు కారు. వారి బుద్ధి మానసికంగా పెడతోవ పడుతూనే ఉంటుంది పైకి సాత్వికంగా కనిపించినా, ఏమీ చేయకుండా ఉన్నా, వారి మనసులో చాలా వికృతమైన ఆలోచనలు సుడులు తిరుగుతుంటాయి. కాబట్టి బుద్ధిమంతుడు ఎవరు అనే పశ్న వస్తుంది. ఆ పశ్నకు జవాబు ఈ కింది శ్లోకంలో వివరిస్తున్నాడు పరమాత్మ.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



**19. యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః |**
**జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః || ||**

ఎవరైతే కోరికలతో కూడిన సంకల్పములు లేకుండా ఆసక్తి లేకుండా, నిష్కామంగా, కర్తృత్వభావన లేకుండా కర్మలు చేస్తాడో, అటువంటి వారి యొక్క కర్మలు, ఆ కర్మల ఫలములు, కోరికలు జ్ఞానము అనే అగ్నిలో దగ్ధము అయిపోతాయి. అటువంటి సాధకుడు, పండితుడు అని పెద్దలు, విజ్ఞానవంతుల చేత చెప్పబడతాడు.

కిందటి శ్లోకంలో మనం పండితుడు వివేకి బుద్ధిమంతుడు గురించి ప్రస్తావించు కున్నాము. ఆ పండితుడు ఎలా ఉంటాడు అతని అక్షణములు ఏమిటి అనే విషయం ఇక్కడ వివరించాడు పరమాత్మ.. పాండిత్యము అంటే కేవలము ప్రాపంచిక విద్యలు అధ్యయనం చేయడం కాదు. అవి ధన సంపాదన కొరకు, ప్రాపంచికిసుఖాలు అనుభవంచడానికి పనికివస్తాయి కాని అసలైన ఆత్మజ్ఞనమును, ఆనందాన్ని ప్రశాంతతను ఇవ్వలేవు. ఇవ్వవు. నిజమైన పండితుడు ఎవరంటే ఆత్మజ్ఞానము గురించి తెలుసుకున్నవాడు. హృదయము నిర్మలంగా ఉన్నవాడు. కామసంబంధమైన కోరికలు లేని వాడు. ప్రతిఫలాపేక్ష లేనివాడు. అటువంటి వాడిని పండితుడు అంటారు. అతను ఏ కర్మచేయడానికి సంకల్పించినా, ఏ కర్మ చేసినా, దాని వలన వచ్చే ఎటువంటి ఫలితమైనా ఆ పడితుడు సంపాదించుకున్న జ్ఞానము అనే అగ్నిలో దగ్గమైపోతుంది. ఏ ఫలితము అతనిని అంటదు.

ఈ శ్లోకంలో సమారమ్భా:అనే పదం వాడారు. ఆరంభం అంటే పనులు చేయడం మొదలుపెట్టడం. సమారమ్భం అంటే సమ్యక్ ఆరంభ: అంటే మంచి పనులు చేయడం అని అర్థం. ఏ పని అయినా ఆరంభిస్తేనే అది పని అవుతుంది. అంతకు ముందు అదిసంకల్ప రూపంలో ఉంటుంది. ఆరంభించిన తరువాత దానిని పని, కర్మ అంటారు. అందుకే సమారమ్భ: అంటే చక్కగా, ధర్మయుక్తంగా ఆరంభింపబడిన కర్మ అని అర్థం. వెంటనే మరొక మాట కూడా అన్నారు కామ సంకల్ప వర్జతా: కామము అంటే కోరికలు. సంకల్పం అంటే ఆ కోరికలు తీరడానికి కర్మలు చేయాలని, ఈ పని నేనే చేస్తాను అనే అహంకారంతో, మనసులో సంకల్పించడం పూనుకోనడం. మొదట సంకల్పం లేనిదే ఎవరూ ఏ పనీ మొదలు పెట్టలేరు. ఏ పనీ చేయలేరు. కాబట్టి సంకల్పం ముఖ్యం. కాబట్టి ఎవరైతే తాము చేసే కర్మల యందు ఏదో ఒక కోరిక గురించిన సంకల్పము కానీ, కర్తృత్వము గానీ, అహంకారము కానీ, ఫలాపేక్ష కానీ కలిగి ఉండరో వారికి ఆత్మజ్ఞానము తప్పక లభిస్తుంది. వారు చేసిన కర్మల యొక్క మంచి చెడులు అన్నీ వారు ఆర్జించిన జ్ఞానము అనే అగ్ని లో పడి మాడి పోతాయి. వారు ఎప్పటికీ పవిత్రంగానే ఉంటారు. అటువంటి వారిని జీవన్ముక్తులు అని అంటారు. అటువంటి వారిని మాత్రమే పండితులు అని పిలుస్తారు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



మానవులకు ఈ ఒక్క జన్మ కాదు కదా. ఎన్నో జన్మలు ఎత్తి ఉంటారు. ఆ జన్మలలో చేసిన కర్మల యొక్క వాసనలు వారిని అంటిపెట్టుకొని దూది కుప్ప లాగా పేరుకుపోయి ఉంటాయి. పైగా ఈ జన్మలో కూడా కొన్ని కర్మలు చేస్తుంటారు. ఈ కర్మల తాలూకు వాసనలు అన్నీ, దూది కుప్పలో ఒక్క అగ్ని కణం వేస్తే దూది కుప్ప మొత్తం మాడి మసి అయిపోయినట్టు, జన్మజన్మల వాసనలు అన్నీ కూడా జ్ఞానము అనే అగ్ని కణంతో మాడిపోతాయి. ఆమానవులు పునీతులవుతారు. మోక్షమునకు అర్హులు అవుతారు. ఈ జ్ఞానం రావడానికి ముఖ్య కారణం నిష్కామ కర్మ అంటే ఫలాపేక్ష లేకుండా కర్మలు చేయడం. ఈ చిన్ని పయత్నం చేస్తే మనం అనంతమైన లాభమును పొందుతాము.

ఇక్కడ మరొక మాట కూడా అన్నాడు పరమాత్మ. సర్వే సమారమ్భా:. అంటే ఏదో ఒక మంచి పని చేసి ఉరుకోవడం కాదు. మనం చేసే పనులు అన్నీ పనులు కూడా సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేవి, స్వార్ధము లేనివి, నిష్కామంగా ఉండేవి అయి ఉండాలి. అందుకే సర్వే అనే పదం ఉపయోగించబడింది. మనలో కొంత మంది నేను ఏ నాడు చేసినపాపమో ఈ నాడు అనుభవిస్తున్నాను. నా ఖర్మ ఇంతేనా బతుకు ఇంతే అనే నిరాశతో ఉంటుంటారు. భగవానుడు ఆ నిరాశను దూరం చేసుకోమంటున్నాడు. పాత సంగతి మరిచిపో ఈ జన్మలో అయిన నిష్కామ కర్మలు ఆచరించు. పదిమందికి ఉపయోగపడే కర్మలు చెయ్యి, అప్పుడు నీ పాత కర్మల వాసనలు నశించిపోతాయి అని అభయం ఇస్తున్నాడు. కాబట్టి మనం చేసే ప్రతిపనీ కూడా అహంకారం లేకుండా, కర్తృత్వభావన లేకుండా, నిష్కామంగా, సమాజశ్రేయస్సు కోరి చేస్తే ఆత్మజ్ఞానం కలుగుతుంది. ఈ అత్మజ్ఞానము ఇదివరకు జన్మలలో చేసిన కర్మల యొక్క వాసనలను నాశనం చేస్తుంది అని. పరమాత్మ ఈ శ్లోకంలో వివరిస్తున్నాడు.

ఈ శ్లోకం గురించి ఇంకొంచెం వివరంగా తెలుసుకుందాము. ఇది వరకు శ్లోకంలో కృత్స్న కర్మకృత్ అంటే అన్ని కర్మలను ఆచరించిన వాడు. అంటే ఇంక ఆయనకు కోరతగ్గ కోరికలు ఆ కోరికలు తీరడానికి చేయతగ్గ కర్మలు ఏమీ లేవు. ఆయన పరిపూర్ణుడు, తృప్తిపొందినవాడు అని అర్థం. కాని ఈ శ్లోకంలో కామ సంకల్పములు, ఆరంభింపబడిన కర్మలు, అన్నీ కూడా జ్ఞానము అనే అగ్నిలో పడి దగ్ధం అయిపోతాయి అని అంటున్నారు. పరిపూర్ణత్వము సాధించిన వాడికి కోరికలు సంకల్పములు. కర్మలు ఏముంటాయి? అని మనకు ఒక చిన్ని సందేహము రావచ్చు, సాధారణంగా మానవులు తమ స్వార్ధం కొరకు కర్మలు చేస్తారు. వాటి ఫలితాలు అనుభవిస్తారు. కాని జ్ఞాని, పరిపూర్ణుడు తన కోసం ఏమీ చేయడు. చేసుకోడు. సమాజం కోసం చేస్తాడు. సమాజం బాగుపడడానికి కర్మలు చేస్తాడు. సాటి మానవుల మీద దయతో, కరుణతో, ప్రేమతో, వారంతా బాగుపడాలి అనే సత్సంకల్పంతో కర్మలు చేస్తాడు. ఆ కర్మలు చేయడానికి తగిన సంకల్పం చేస్తాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఈ నాడు మనం ఎన్నో సౌకర్యాలు అనుభవిస్తున్నాము. కాని వాటిని ఆవిష్కరించిన వారు ఎటువంటి స్వార్థబుద్ధితో చేయలేదు. లోకోపకారం కొరకు చేసారు. వ్యాసుడు, భారత భాగవతాలు, పురాణాలు సమాజం బాగుపడాలని రాసి పెట్టాడు. ఆయుర్వేద శాస్త్రం మన ఆరోగ్యం కోసం చరకుడు రాసి పెట్టాడు, అచ్చుయంత్రము, రైలు, విమానము, ఆటోమోటివ్వ అన్నీ ఎవరో మహానుభావులు ఆవిష్కరిస్తే, వాటిని మనం ఈనాడు అనుభవిస్తున్నాము. ఈ పనులన్నీ ఆ మహానుభావులు తమ కోరికలు తీర్చుకోడానికి వారి స్వార్థానికి వినియోగించుకోడానికి చేయలేదు అటువంటివారికి సమాజశ్రేయస్సు తప్ప స్వార్థం లేదు. జ్ఞానులు తాము చేసే పనిలో ఆనందం పొందుతారు. అజ్ఞానులు తను ఆనందం కోసమే పనిచేస్తారు. తమకు లాభం లేకపోతే ఏ పనీ చేయరు. కాబట్టి జ్ఞానులు నిష్కామంగా చేసే సంకల్పములు, కోరికలు, కర్మలు, వాటి వలన వచ్చే ఫలములు ఆ జ్ఞానిని బంధించలేవు. ఆ కర్మ ఫలములు, వాటి వలన కలిగే ఫుణ్యము, పాపము అన్నీ ఆయన ఆర్థించిన జ్ఞానము అనే అగ్నిలో పడి దగ్ధం అయి పోతాయి. ఆ జ్ఞానికి ఎటుపంటి బంధనములు, వాసనలు కలిగించవు. అటువంటి వారిని పండితులు అని అంటారు. రెండవ అధ్యాయం 11వ శ్లోకంలో "గతాసూన గతాసూంశ్చ నానుశోచన్తి పణ్డితా"అని అన్నారు. అంటే మరణించిన వారి గురించి మరణించబోయే వారి గురించి పండితులు శోకించరు అని అర్థం. ఆ పండితులు ఎవరంటే ఈ శ్లోకంలో వివరించారు. స్వార్థాన్ని వదిలిపెట్టి పరార్థం కోసం పాటుపడేవాడే పండితుడు. కాబట్టి అర్జునా! నీవు నీ కోసం నీ స్వార్థంకోసం ఆలోచించకుండా, ధర్మం కొరకు సమాజశ్రేయసు కొరకు యుద్ధం చెయ్యి అని బోధించాడు కృష్ణుడు.
(సమాజం కొరకు, సమాజశేయస్సు కొరకు కొత్త విషయాలను ఆవిష్కరించిన వారిని సమాజం మొదట ఎన్నోబాధలు పెట్టింది. వారు చెప్పిన విషయాలను ఎవరూ నమ్మలేదు. తరువాత ఆ విషయాలు లోకము చేత కీర్తింపబడ్డాయి.)

20. త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః |
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః || ||

ఎవరైతే కర్మఫలముల మీద ఆసక్తిని వదిలివెడతారో, ఎవరైతే దొరికిన దానితో తృప్తిపడుతూ ఎవరిమీదా, దేని మీదా ఆధారపడరో, అటువంటి వారు కర్మలు చేసినప్పటికినీ, ఏ కర్మాచేయనట్టే అవుతుంది.

పైశ్లోకంలో స్వార్థం వదిలిపెట్టి, సమాజ శ్రేయన్సుకొరకు కర్మలు చేస్తారో, ఆ కర్మఫలములు వారిని బంధించవు, అటువంటి వారిని పండితులు అని బుద్ధిమంతులు గుర్తిస్తారు అని చెప్పారు.

అమరనధ్ అమర్

సనాతన-ధర్మం
SANATANA DHARMAM

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఈ శ్లోకంలో దానిని ఇంకొంచెం వివరంగా చెబుతున్నాడు. కర్మఫలముల యందు ఆసక్తి లేకుండా, ఉన్నదానితో తృప్తిపడుతూ, ఎవరి మీదా ఆధారపడకుండా జీవించేవాడు, ఏ కర్మ చేసినా ఆ కర్మచేయనట్టే అవుతుంది. అటువంటి వారు దేవుడిమీద తప్ప ఎవరిమీదా ఆధారపడరు ఎవరినీ దేని కొరకు ఆశ్రయించని వాడు. ఇతడే పండితుడు.

ఈ శ్లోకంలో పండితుడికి చెప్పబడిన లక్షణాలు మరొకసారి చూస్తే

1. కర్మఫలముల యందు అసక్తి లేని వాడు.

2 .ఎల్లప్పుడూ ఉన్నదానితో తృప్తిగా ఉండేవాడు.

3. ప్రాపంచిక విషయములను ఆశ్రయించని వాడు. ఆ లక్షణములు ఉన్న మానవులు ఎన్ని కర్మలు చేసినా వారికి ఆ కర్మఫలములు అంటవు. అతడు ఆ కర్యలను చేయనట్టే అవుతుంది. ఈ స్థితిని జీవన్ముక్త స్థితి అని అంటారు. ఈ స్థితికి చేరుకున్న మానవునికి ఏ కర్మ చేయనవసరం లేదు. శరీరపోషణార్ధము చేసినా దాని ఫలితము దాని వాసనలు అతనికి అంటవు.

ఇంకా వివరంగా చెప్పాలంటే వారు కూడా కర్మలు చేస్తారు కానీ తాను చేసే కర్మల ఫలము మీద ఎటువంటి ఆసక్తి లేకుండా చేస్తారు. తాను చేసే ఏ కర్మ అయినా ఈశ్వరునికి అర్పిస్తారు. దొరికిన దానితో తృప్తిగా జీవిస్తారు. నిరంతరం ఆత్మానందంలో మునిగితేలుతుంటారు. వారి ఆనందం పరిమితం కాదు అపరిమితం. అటువంటి ఆనందం ఎల్లప్పుడు సకల కాలములలో ఉంటుంది కానీ బాహ్య వస్తువులనుండి పొందిన ఆనందం మాదిరి ఈ రోజు ఉండి రేపు పోయేది కాదు. ఇటువంటి వారు దేనినీ ఆశ్రయించుకొని ఉండరు. స్వతంత్రంగా ఉంటారు. బయట ప్రపంచంలో దొరికే ఏ వస్తునవులను కోరుకోరు. ఏ వస్తువు మీదా ఆధారపడరు. వస్తువు లేకపోతే నేను బతకలేను అనే భావం కలుగదు. ఎల్లప్పుడూ ఆత్మ స్వరూపాన్ని ఆశ్రయించుకొని ఉంటారు. అటువంటి వాడు ఎన్ని కర్మలు చేసినా చేయనట్టే ఉంటాడు. ఇంతకు ముందు శ్లోకంలో చెప్పిన కర్మయందు అకర్మను చూడటం అంటే ఇదే ఇటువంటి వారు సన్యాసులే కానక్కరలేదు. కేవలం కాషాయాలు కట్టుకొని దండం చేతపట్టుకున్నంత మాత్రాన, మఠాధిపతులు, వేలకొద్ది భరక్తులు ఉన్న స్వామీజీలు అయినంత మాత్రాన జ్ఞానులు కారు. కాకపోతే పై శ్లోకములో చెప్పబడ్డ లక్షణాలు గృహస్థాశ్రమంలో ఉంటూ, ప్రాపంచిక విషయాలలో సంచరిస్తూ, నిత్యం కర్మలు చేస్తూ ఉండే వాళ్ల గురించి చెప్పారు. అటువంటి వారు కర్మలు చేసినా ఆ కర్మఫలములు ఆశించకూడదు. దొరికినదానితో తృప్తిపడాలి. ఒక్క పరమాత్మనుతప్ప, ఎవరినీ దేని కొరకు ఆశ్రయించకూడదు. ఇటువంటి వారు ఏ కర్మచేసినా చేయనట్టే అవుతుంది. ఎందుకంటే ఆ కర్మకానీ, కర్మఫలములు కానీ అతనిని బంధించవు అని పరమాత్మ బోధించాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత

# నాలుగవ అధ్యాయము

# జ్ఞాన యోగము



**21. నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః |**
**శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ || ||**

ఆశలేని వాడు, ఇంద్రియములను, మనస్సును నిగ్రహించినవాడు, ఎవరి వద్ద నుండి ఎటువంటి వస్తువును ఉచితంగా గానీ, అనవసరంగా గానీ తీసుకోని వాడూ, అయిన సాధకుడికి తాను ఈ శరీర పోషణ కోరకు చేసిన కర్మల వలన ఎటువంటి బంధనములు, పాపములు అంటవు

ఈ శ్లోకంలో ఆత్మజ్ఞానము సంపాదించడానికి పాటుపడే సాధకుడికి ఉండవలసిన లక్షణములను వివరించాడు పరమాత్మ. అంటే ఒక విధంగా సర్వసంగపరిత్యాగి, సన్యాసి అని అనుకోవచ్చు, అటువంటి వాడికి ఏవస్తువు కావాలని ఆశ ఉండకూడదు. ఆశ లేకుండా ఉండాలంటే మనో నిగ్రహపు ఇంద్రియ నిగ్రహము ముఖ్యము. తరువాత ఎవరి వద్ద నుండి ఎటువంటి వస్తువును అనవసరంగా కానీ, ఉచితంగా గానీ స్వీకరించరాదు. దీనిని అపరిగ్రహము అని అంటారు. ఎందుకంటే ఇతరుల వద్దనుండి ఏమైనా స్వీకరిస్తే దానికి బదులు తీర్చాలి లేకపోతే వారికి ఋణపడి ఉంటాము. ఆ ఋణం తీర్చడానికి మరొక జన్మ ఎత్తాలి. అందుకని ఎవరి వద్దనుండి ఏమీ తీసుకోకూడదు అని చెప్పాడు పరమాత్మ. అటువంటి వారు చేసే కర్మలు ఎలా ఉండాలి అంటే కేవలం శరీరమును నిలుపు- -కోడానికి మాత్రమే కర్మలు చెయ్యాలి. అంటే జీవించడానికి సరిపడా మాత్రమే సంపాదించు కోవాలి అంతే కానీ కూడబెట్టుకోకూడదు. అందుకే రెండు సార్లు మితంగా భోజనం చేసేవాడు నిత్యం ఉపవాసం చేసినట్టు అని అంటారు. మానవుడు ఈ మూడు లక్షణములు కలిగి ఉండాలి. కేవలము శరీర పోషణకు మాత్రమే సంపాదించుకోవాలి. అటువంటి వాడు ఏ కర్మచేసినా చేయనట్టే లెక్క. అతనికి ఆ కర్మఫలము అంటదు.

దీనిని కొంచెంవివరంగా చెప్పుకోవాలంటే ఆశ లేని వాడికి ప్రాపంచిక విషయముల మీద మోహము ఉండదు. ఏదీ కావాలని కోరుకోడు. ఏదీ దాచుకోవాలని అనుకోడు. తనకు ఎంత కావాలో అంతే సంపాదించుకుంటాడు. అంటే తనది అంటూ ఏమీ ఉంచుకోకూడదు. అన్నిటినీ వదిలివెయ్యాలి. ఏ పూటకు ఆ పూట ఏది దొరికితే అది తిని జీవితం గడపాలి. మనసులో కూడా అది కావాలి, ఇది కావాలి, అది దొరికితే బాగుండు, ఇది ఉంటే బాగుండు అనే ఆలోచనలు అంటే ఆశలు ఉండకూడదు. ఎందుకంటే వాటిని ఆశాపాశములు అన్నారు. ఆశలు పాశముల వంటివి. అవి సాధకుని బంధిస్తాయి. కాబట్టి ఎటువంటి ఆశలు మనసులోకి రానీయకూడదు ఈ ఆశ్రమం నాది అని అనుకోవడం కూడా ఒక విధంగా ఆశపడటమే. తనది అంటూ ఏదీ లేని వాడిని మాత్రమే సన్యాసి అని అంటారు.

అమరనధ్ అమర్



# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము

(సర్వసంగ పరిత్యాగి అయిన  భరతుడు కేవలం మానవత్వంతో ఒక జింకపిల్ల మీద వ్యామోహం పెంచుకున్న కారణంగా మరు జన్మలో జింకగా పుట్టాడు.)

శరీరమును మనస్సును సాధకుడు తన స్వాధీనంలో ఉంచుకోవాలి. తాను చెప్పినట్టు శరీరము, మనస్సు వినాలి కానీ, అవి చెప్పినట్టు తాను చేయకూడదు. ఎల్లప్పుడూ మనస్సును భగవంతుని యందు లగ్నం చెయ్యాలి. అటువంటి సాధకుడు ఫలితములను ఆశించకుండా కర్మలు చేస్తాడు. అన్ని కర్మలు భగవంతుని వరంగా చేస్తాడు. ఈ శరీరము భగవంతుని ప్రసాదము ప్రాణములు ఉన్నంత కాలము ఈ శరీరమును కాపాడటం ప్రతివ్యక్తి ధర్మం. కాబట్టి ఈ శరీరపోషణకు శరీరం శుభ్రంగా ఉండటానికి, శరీరంలో ప్రాణములు నిలవడానికి అవసరమైన కర్మలను మాత్రమే చేస్తాడు. కాబట్టి ఆ కర్మఫలములు అతనికి అంటవు. అదే మాదిరి అతడు తన ఇంద్రియములు మనస్సు నిగ్రహించుకుంటే అతడు చేసే కర్మలలో కర్తృత్వభావన ఉండదు. ఎటువంటి ఆసక్తి ఉండదు.

తరువాత లక్షణము అపరిగ్రహము . ఇక్కడ సర్వ అపరిగ్రహః అన్నాడు పరమాత్మ అంటే ఏ కాలంలో కూడా ఎవరి వద్ద కూడా ఏదీ ఉచితంగా తీసుకోకూడదు. అంటే ఏదో ఒకటిరెండు సార్లు కాకుండా, ఈ అపరిగ్రహము ఎల్లప్పుడూపాటించాలి అని అర్థం. ఎదుటి వాడి వద్దనుండి ఏమీ తీసుకోనప్పుడు, ఎదుటి వాళ్ల వస్తువుల మీద ఆశపడనప్పుడు, అతడు చెడు కర్మలు చేసే ప్రసక్తే లేదు. అన్నీ విహిత కర్మలే చేస్తాడు. కర్మలో ఆకర్మను చూస్తాడు. అందుకే అతనిని సన్యాసి అని అన్నారు. సమ్యక్ న్యాసము అంటే అన్నిటినీ దూరంగా ఉంచినవాడు. మనసును ఆత్మయందు ఉంచినవాడు సన్యాసి అని అర్థం. యమ నియమములలో, యమములు ఐదు.

1. .ఆహింస,  2. సత్యము, 3 .అస్తేయము4.బ్రహ్మచర్యము, 5. అపరిగ్రహము. ఈ అపరిగ్రహము యమములలో ఒకటి.

22.  యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః |
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే || ||

యాదృచ్ఛికంగా అంటే అనుకోకుండా లభించినదానితో తృప్తిపడేవాడు, సుఖము,దు:ఖము మొదలగు ద్వంద్వములకు అతీతంగా ఉండేవాడు. ఇతరుల పట్ల ఎటువంటి మాత్సర్యము లేని వాడు, అందరి పట్ల తాను చేసే అన్ని కర్మ ఫలముల పట్ల, సమభావము కగినవాడు, అటువంటి సాధకుడు ఏ కర్మచేసినా ఆ కర్మఫలము అతనిని బంధించదు. ఈ శ్లోకంలో పరమాత్మ ఎటువంటి వారు, తాము చేసిన కర్మలచేత బంధించబడరో వివరిస్తున్నాడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



మొదటి లక్షణం లభించిన దానితో తృప్తి చెందడం, మనం సాధారణంగా ఏదో ఒక దాని కొరకు, ఏదో ఒక ఫలితాన్ని ఆశించి, కర్మలు చేస్తుంటాము. ఆ ఫలితం వస్తుంది. కానీ తృప్తి ఉండదు. ఇంకా ఏదో కావాలని ఆరాటం. దాని కొరకు మరొక కర్మ. అ కర్మఫలంతో కూడా తృప్తి పడము. ఈ ప్రకారంగా దొరికిన దానితో సంతుష్టి చెందక, దొరకని దాని కొరకు ఆరాటపడటం మానవ లక్షణం కాని ఆత్మజ్ఞానము సపాదించే సాధకుడు మాత్రం అపయత్నంగా తనకు లభించిన దానితో తృప్తి పడతాడు. దేని కొరకూ ఆశపడడు. దేని కొరకూ పయత్నం చేయడు. ఏ పూటకు ఏది దొరికితే దానితో తృప్తి పడతాడు. ఈ ప్రపంచంలో అత్యంత ధనవంతుడు ఎవరు అంటే దొరికిన దానితో సంతుష్టి చెందేవాడు అని యక్షప్రశ్నలలో చెప్పబడింది. కాబట్టి ప్రతి మానవుడు ఉన్నదానితో, దొరికిన దానితో తృప్తిపడటం అవలంబించాలి.

రెండవ లక్షణం ద్వంద్వములకు అతీతంగా ఉండటం. ద్వంద్వాలు అంటే సుఖము దు:ఖము, లాభము నష్టము, వేడి, చలి, జయము అపజయము, మొదలైనవి. ఈ ద్వంద్వాలు ప్రతి మానవుడికి ఉంటాయి. సంసారికి సన్నాసికి కూడా తప్పవు. ప్రతి వాడి జీవితంలో ఈ ద్వంద్వాలు వస్తుంటాయి పోతుంటాయి. ఎందుకంటే అవన్నీ పకృతి లక్షణాలు. సాధకుడు వీటికి అతీతంగా ఉండాలి. వీటికి ప్రభావానికి లోనుకాకూడదు. సుఖం వచ్చినా దుఃఖం వచ్చినా పట్టనట్టే ఉండాలి కానీ ఉద్వేగాలకు లోను కాకూడదు. సూఖం వచ్చినపుడు ఎగిరి గంతులేయడం నా అంతవాడు లేడని అంతా నా వల్లే జరిగిందని రొమ్ము విరుచుకోవడం, దు:ఖం వచ్చినపుడు నా అంత దురదృష్ట వంతుడు లేడని కుంగి పోవడం, దానికి కారణం అయిన వారిని, దేవుడిని నిందించడం, తాను చేసిన తప్పులను ఇతరుల మీదికి నెట్టివేయడం ఇవన్నీ సాధారణంగా మానవ లక్షణాలు. గృహస్థు కానీ సన్యాసి గానీ వీటికి అతీతంగా ఉండాలి అప్పుడే ప్రతివాడూ మనశ్శాంతిగా ఉండగలుగుతాడు.

మూడవ లక్ష్మణం ఎదుటి వారి మీద మాతృర్యము లేకుండా ఉండటం. ఈ మాత్సర్యమును మానవునికి ఉన్న ఆరు శత్రువులలో అంటే కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యములు, వీటిలో ఒకటిగా చేర్చారు. అంటే మాత్సర్యము మానవునికి శత్రువు లాంటిది. దానికి విరుగుడు క్రీడాస్ఫూర్తి. ఆటలో ఈ రోజు ఒకడు గెలుస్తాడు. రేపు మరొకడు గెలుస్తాడు. గెలిచిన వాడిని ఓడిన వాడు మనస్ఫూర్తిగా అభినందించడం క్రీడాస్ఫూర్తి. అదే మత్సారాన్ని దూరం చేస్తుంది. కాబట్టి సాటి మానవుడి మీద మాత్సర్యము పనికిరాదు అని పరమాత్మ బోధిస్తున్నాడు.

నాలుగవ లక్షణం అన్నిటినీ సమంగా దర్శించడం. తాను చేసిన పనికి ఎటువంటి ఫలితం వచ్చినా, అసలు ఫలితం వచ్చినా, రాకపోయినా, సమభావంతో ఉండటం.

అమరనథ్ అమర్

సనాతన-ధర్మం
SANATANA DHARMAM

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



జయము అపజయము, సుఖము దుఃఖము వీటిని సమంగా స్వీకరించేవాడు సాధకుడు అనిపించుకుంటాడు. ఇవన్నీ ప్రశాంతంగా జీవించాలి అని అనుకునే గృహస్థుకు, జ్ఞానులకు, జీవన్ముక్తులకు ఉండవలసిన లక్షణములు ఇటువంటి వారు ఏకర్మచేసినా, చేయనట్టే లెక్క. తాము చేసే కర్మలు అన్నీ లీలగా చేస్తుంటారు కానీ ఆసక్తితో చేయరు ఏదో ఫలితం వస్తుందని చేయరు. ఒక వేళ ఫలితం వచ్చినా ఆ ఫలితాన్ని పరమాత్ముడికి అర్పిస్తారు కానీ తాము ఉంచుకోరు. కాబట్టి కర్మ జ్ఞానము ఒకదానితో ఒకటి పెనవేసుకొని ఉన్నాయి. నిష్కామ కర్మ చేస్తే కానీ జ్ఞానం రాదు. జ్ఞానం కలిగితే కానీ, అపరిగ్రహము, ద్వంద్వములకు అతీతంగా ఉండటం, అన్నిటినీ సమానంగా చూడటం సాధ్యంకాదు. జ్ఞానము కర్మ ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉంటాయి. కాబట్టి పరమాత్మ కర్మయోగము తరువాత జ్ఞానయోగము బోధిస్తున్నాడు. క్లుప్తంగా చెప్పాలంటే ముందు నిష్కామకర్మ ద్వారా జ్ఞానం సంపాదించాలి. ఆ జ్ఞానం ద్వారా తృప్తిగా జీవించడం, అపరిగ్రహము, ఇంద్రియ నిగ్రహము,మనో నిగ్రహము అలవరచుకోవాలి. అప్పుడు అతడు ఏ కర్మ చేసినా చేయనట్టే అవుతుంది. అతడు ఆ కర్మఫలములతో బంధించబడడు. ఇది పరమాత్మ బోధ.

23. గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః |
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే || ||

తాను చేసే కర్మల యందు సంగము అంటే ఆసక్తిని వదిలినవాడు, ప్రాపంచిక విషయముల యందు కోరికలను వదిలిపెట్టినవాడు, ఆత్మజ్ఞానమందు మనసు నిలిపిన వాడు, అన్ని కర్మలను న్యాయంగా, ధర్మంగా, ఒక యజ్ఞం చేసినట్టు సమాజ శ్రేయస్సు తొరకే చేసేవాడు, అటువంటి వాడు, ఏ పని చేసినా ఆ కర్మఫలము అతని అంటదు.

ఈ శ్లోకంలో సంగము. ముక్తస్య, జ్ఞానము. యజ్ఞము. అనే పదాలు వాడపడ్డాయి సంగము అంటే కలపడం. ఒక మనిషితో కానీ, తాను చేసే పనితో గానీ, దాని మీద వచ్చే ఫలముతో గానీ అపరిమితంగా అనుబంధం పెంచుకోవడం. ఏ కర్మ చేసినా, ఆ కర్మను ఏదైనా ఫలితం కోరి చేస్తేనే అది బంధనం కలిగిస్తుంది. మరొక జన్మకు కారణం అవుతుంది. అందుకని సంగరహితంగా అంటే కలపడం. లేకుండా కర్మలు చేస్తే అది అతని ముక్తికి దోహదం చేస్తుంది ఈ శ్లోకంలో జ్ఞానావస్థిత చేతస: అని చెప్పాడు. అంటే జ్ఞాన మందు మనసును నిలిపిన వాడు నిలకడైన మనసు కలవాడు, అటువంటి వాడు మాత్రమే సంగము లేకుండా ఉండగలడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



జ్ఞానమందు మనసు నిలిపిన వాడు, ప్రపంచంలో దొరికే వస్తువుల మీద ఆధారపడడు. వాటి మీద అనవసరమైన ఆసక్తిని, అనుబంధాన్ని పెంచుకోడు. అటువంటి వాడు చేసిన కర్మల యొక్క ఫలములు అతడు సంపాదించుకున్న జ్ఞానము అనే అగ్నిలో పడి కాలి పోతాయి. తన మనసును జ్ఞానమందు నిలిపిన వాడు ఏ కర్మచేసినా ఒక యజ్ఞము మాదిరి చేస్తాడు. అంటే ఈ శ్వరార్థణ బుద్ధితో చేస్తాడు. సగమాత్మ సరంగా చేస్తాడు కానీ నేను చేస్తున్నాను అనే అహంకారభావనతో చేయడు ఆ కారణం చేత అటువంటి సాధకుడు చేసే కర్మలన్నీ పరమాత్మలో లీనమై పోతాయి కాని అతనిని బంధించవు. మరి మనం చేసే పుణ్య కర్మలు పాపకర్మలు అన్నీ పరమాత్మలో లీనం అయితే అవి పరమాత్మను బంధించవా అనే సందేహము రావచ్చు, పరమాత్మ బంధనములకు అతీతుడు. గుణాతీతుడు. ఆయనకు ఏ బంధనములు అంటవు అని ఇదివరకే తెలుసుకున్నాము. కాబట్టి కర్మఫలములు నశించి పోవాలంటే జ్ఞానము అత్యావశ్యకము అని చెప్పాడు పరమాత్మ ఆత్మ విద్య గురించి సాధన చేసే వారికి, భక్తులకు, ఇది చాలా ఊరటనిస్తుంది ఎందుకంటే ఎవరు కోరుకున్నా ఈ కర్మశల నుండి, నంసార బంధనముల నుండి బయట పడి మోక్ష మార్గంలో ప్రయాణం చెయ్యడమే కదా. ఆ మార్గంలో ప్రయాణం చెయ్యడానికి ఏం చెయ్యాలో ఈ శ్లోకంలో వివరంగా చెప్పాడు పరమాత్మ. అకర్మ అంటే ఏమీ చేయకుండా సోమరిగా కూర్చుని ఉండటం కాదు. ఏ కర్మ చేసినా అది బంధనములు కలిగించకుండా ఉండటమే ముఖ్యం.

ఈ శ్లోకంలో చెప్టబడిన నాలుగు లక్షణములు అంటే సంగము అంటే కలపడం లేకుండా ఉండటం రాగద్వేషములను వదిలిపెట్టడం, మనస్సును జ్ఞానంతో కలపి ఉంచుకోవడం ఏపని చేసినా భగవంతుని కొరకు, సమాజశ్రేయస్సు కోరకు పరహితము కొరకు చేయడం. ఈ నాలుగు లక్షణములు అలవరచుకుంటే అతను చేసే కర్మలన్నీ పరమాత్మలో కలిసిపోతాయి. ఇలా చేస్తే వచ్చే స్వల్పకాలిక ఫలం..అతని మనసు పశ్రాంతంగా ఉంటుంది దీర్ఘకాలిక ఫలం అయిన ముక్తిమార్గము సులభము అవుతుంది.

24.. బ్రహ్మార్పణం బ్రహ్మ హవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ |
బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా || ||

యజ్ఞం చేసేటప్పుడు ప్రధానంగా చేసే కార్యం హెూమం చేయడం హెూమం చేసేటప్పుడు, హెూమం చేయడానికి ఉపయోగించే సాధనములు, హెూమం చేసే ద్రవ్యములు, హెూమములో ప్రజ్వలించే అగ్ని హెూమము చేసే యజమాని, హెూమం చేయించే ఋత్విక్కులు, ఇవి అన్నీ కూడా బ్రహ్మస్వరూపాలే అంతా బ్రహ్మమే అనుకుంటూ ఏకాగ్రచిత్తంతో యజ్ఞము మొదలగు కర్మలను చేసేవాడు తుదకు బ్రహ్మలో ఐక్యం అవుతాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఈ భగవద్గీత ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పాడు. ద్వాపర యుగంలో యజ్ఞములు, నిత్యాగ్నిహోత్రములు ఎక్కువగా చేసేవారు. కాబట్టి ఆ యజ్ఞముల గురించి హోమముల గురించి వివరిస్తున్నాడు పరమాత్మ, యజ్ఞములలో హోమం చేస్తారు. అంటే నలుపక్కలా చదరంగా హోమ కుండము తయారు చేసి అందులో అగ్నిని పుట్టించి, సమిధలు, హోమద్రవ్యములు వేసి హోమం చేస్తారు. ఇది ద్వాపర యుగంలో సర్వసాధారణం. అందరికీ తెలిసిన విషయం. కాబట్టి యజ్ఞము గురించి ఇక్కడ చెప్పాడు పరమాత్మ. దీని అర్థం పరమాత్మ యజ్ఞము గురించి మాత్రమే చెప్పాడు ఇతరకర్మల గురించి చెప్పలేదు అని అనుకోకూడదు. ఆరోజుల్లో యజ్ఞము ఆందరికీ తెలిసిన విషయం కాబట్టి యజ్ఞమునే ఉదాహరణగా తీసుకొని అలా చెప్పాడు. ఈ యజ్ఞము అనే మాట మనం అన్ని కర్మలకు అన్వయించుకోవచ్చు.
ప్రస్తుత కాలంలో యజ్ఞములు అరుదుగా జరుగుతున్నాయి. కాబట్టి మనం చేసే ప్రతి కర్మ ఒక యజ్ఞంగా భావించాలి. గీతాజ్ఞానయజ్ఞం అనే మాట మీరు వింటూనే ఉంటారు. అంటే గీతను చదవడం, ఇతరులకు బోధించడం కూడా ఒక యజ్ఞమే. న్యాయంగా, ధర్మంగా, నీతిగా, నిజాయితీగా, సమాజహితం కొరకు చేసే ప్రతి కార్యం కూడా ఒక యజ్ఞంగానే భావించాలి. యజ్ఞం చేయడంలో హోమం ముఖ్యం అని చెప్పుకున్నాము కదా. ఆ హోమం లో యజ్ఞం చేసేవాడు అంటే యజమాని హోమ కుండములో పజ్వరిల్లే అగ్ని అందులో వేసే హవిస్సులు అంటే నెయ్యి మొదలగు హోమద్రవ్యములు ఇవిఅన్నీ బ్రహ్మ స్వరూపాలే అని అంటున్నాడు పరమాత్మ అలాగే మనం చేసే ప్రతి పనిలో కూడా పని చేసేవాడు, చేసే పని, ఆ పనికి ఉపయోగించే వస్తువులు ఆ పని చేసినందువలన వచ్చేఫలము ఉంటాయి. అని అన్నీ కూడా బహ్మస్వరుపులే. కాబట్టి ఈ ప్రపంచంలో మనకు కనపడే ప్రతి వస్తువు బహ్మ స్వరూపమే అని తెలుసుకోవాలి. అంటే ఈ ప్రపంచము మొత్తం పరబ్రహ్మ స్వరూపమే. బహ్మ తానిది అంటూ ఏదీ లేదు. అందుకే విష్ణువును సర్వవ్యాపి అన్నారు. "అందుగలడిందులేడని సందేహము వలదు చక్రి సర్వోపగతుండు. ఎందెందు వెదకి చుచిన అందందే కలడు"

అని పోతన గారు అన్నారు. మరొక పద్యంలో " సర్వముం తాను అయిన వాడు ఎవ్వడు" అని కూడా అన్నాడు. కాబట్టి ఈ చరాచర సృష్టిలో ప్రతిదానిలో కూడా పరమాత్మను చూడగలిగిన వాడు ధన్యుడు ప్రతి వస్తువులో బ్రహ్మను చూడగలిగినపుడు మనసంతా బ్రహ్మ భావనతో నిండి పోతుంది. కాబట్టి మనం ఏ పని చేసినా అది దైవకార్యము అని చేయాలి. కానీ నేను చేస్తున్నాను నా కోసం చేస్తున్నాను అనే భావనతో చేయకూడదు.
ఇక్కడ మరొక విషయం మనం తెలుసుకోవాలి. ఈ సమస్త సృష్టి అందులో ఉన్న అన్ని వస్తువులు బ్రహ్మ స్వరూపము ఎలా అవుతాయి. ఈ ప్రపంచంలో కనవడే ప్రతి వస్తువుకు జీవికి ఒక పేరు, ఒక రూపము ఉంటాయి కదా! అని మనకు అనుమానం రావచ్చు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



కాని ఈ జగత్తు సత్యము కాదు మిథ్య అంటే నిరంతరం మార్పుచెందేది అని కూడా మనం తెలుసుకున్నాము. కాని ఇదే నిజము సత్యము శాశ్వతము అని మనం అనుకుంటూ ఉంటాము. ఇక్కడ ఒక విషయం మనం గమనించాలి. బ్రహ్మ ఒక్కడే సత్యము బ్రహ్మ తక్కమిగిలిన వస్తువులు అన్నీమార్పు చెందేవే. ఈ ప్రకృతి అంతా బహ్మ నుండి వచ్చిందే.

ఉదాహరణకు బంగారంతో ఎన్నో ఆభరణాలు తయారు చేస్తాం. మరలా వాటిని కరిగించి, బంగారు ముద్ద చేసి, దాని నుండి వేరు రకాల ఆభరణాలు తయారుచేస్తాం. కాని అన్నీ బంగారం అనే మూల పదార్థం నుండి వచ్చినవే. కాబట్టి అన్నీ బంగారమే. కాని చూచే దృష్టి వేరుగా ఉంటుంది. ఉదాహరణకు ఒక భార్య భర్త బంగారు నగలు కొనడానికి వెళ్లారు అనుకుందాము. భార్యకు వివిధ రకాల డిజైన్లుఉన్న నగలు కనిపిస్తాయి. మామిడి పిందెల హారం, చంద్రహారం సన్నజాజి మొగ్గల హారం, కంఠహారం, పొడుగుహారం, మొన్న రిసెప్షన్లో ఫలానా ఆవిడ వేసుకున్న హారం ఇలా వివిధ రీతులలో కనిపిస్తాయి. కాని భర్తకు అందులో ఉన్న బంగారము దాని బరువు తన పాకెట్ లో ఉన్న పర్సు బరువు కనిపిస్తాయి. అంతా బంగారమే, డిజైన్లు వేరు అనే ఆత్మతత్వన్ని తెలుసుకున్న వాడు భర్త. ఆ బంగారాన్ని వివిధ ఆభరణాల రూపాలలో చూచి దృష్టి భార్యది. అంతే తేడా. అదే విధంగా ఈ ప్రకృతి అంతా పరమాత్మ నుండి ఉద్భవించింది. నిరంతరం మార్పు చెందుతూ ఉంటుంది కాని ఈ ప్రకృతి పరమాత్మే కన్నా వేరు కాదు కదా ఎందుకంటే ఆయనలో నుండే వచ్చింది కాబట్టి కాబట్టి ఈ ప్రకృతి అంతా బ్రహ్మ మయం అనే వాదన కూడా సరిఅయినదే. ఆ విషయాన్నే ఇక్కడ యజ్ఞమును ఆధారంగా చేసుకొని చెబుతున్నాడు పరమాత్మ. యజ్ఞము, అందులో వేసే హవిస్సులు, యజ్ఞం చేసే యజమాని, ఋత్విక్కులు, యజ్ఞంలో వాడే వస్తువులు అన్నీ బ్రహ్మమే. యజ్ఞం కూడా బ్రహ్మ స్వరూపమే.

ఇక్కడ " బ్రహ్మ కర్మ సమాధినా" అనే పదం వాడారు. అంటే బ్రహ్మను ఉద్దేశించి బ్రహ్మకోరకు చేసే యజ్ఞము "సమాధినా" అంటే ఏకాగ్రతతతో శ్రద్ధతో భక్తితో చేయాలి. అప్పుడు ఆ కర్మ జ్ఞాన కర్మ అవుకుంది. కాబట్టి చేసే ప్రతి పనీ బ్రహ్మ స్వరూపంగా ఏకాగ్రభావంతో, దైవీభావంతో చేస్తే ఆ పని ఒక యజ్ఞంగా మారి పోతుంది. ఈ ప్రకారంగా కర్మలు చేస్తే ఏమి ఫలితము? అంటే ఆ పనికి వచ్చే ఫలితం కూడా బ్రహ్మస్వరూపమే అవుతుంది. అంటే బహ్మ సాయుజ్యము కలుగుతుంది. కాబట్టి మనం ఏ కర్మ చేసినా దానిని ఒక యజ్ఞంగా చేయాలి అంటే శ్రద్ధగా, భక్తితో చేయాలి. భగవంతుని పరంగా చేయాలి. భగంతుని సేవిస్తున్నట్టు చేయాలి. ఆ పనిని బహ్మ స్వరూపంగా చేయాలి. అప్పుడు ఆ పని సత్ఫలితాలను ఇస్తుంది. మనం ప్రతి పనీ చేసే ముందు ఈ శ్లోకాన్ని గుర్తు చేసుకుంటే చాలు, చెడ్డ పనులు చేయము. నిష్కామంగా శ్రద్ధతో చేస్తాము.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఈ శ్లోకాన్ని గురించి ఇంకొంచెం వివరంగా తెలుసుకుందాము. మనము రెండు విషయాల గురించి ప్రాధమికంగా తెలుసుకున్నాము. అవి ఆత్మ, అనాత్మ. ఆత్మ నాశము, మార్పు లేనిది. అనాత్మ అంటే మార్పుచెందేది. తరువాత నీవు అనాత్మవు కాదు, నీవు ఆత్మస్వరూపానివి అని తెలుసుకోవడం. ఇది మాధ్యమిక విద్యగా చెప్పుకోవచ్చు. ఇంక ఉన్నత విద్య ఏమిటంటే అనాత్మ అంటూ ఏమీ లేదు అంతా ఆత్మస్వరూపమే, అంతా పూర్ణమే రెండవ విషయానికి స్థానం లేదు. అదే బ్రహ్మసత్యం, జగన్మిధ్య అనే సూత్రం. ఈ సూత్రాన్ని అంటే ఉన్నత విద్యను మొదటే చెబితే ఎవరికీ అర్థం కాదు. పైగా తికమక అవుతాడు. కాబట్టి మొదట అనాత్మ గురించి చెప్పి, తరువాత ఆత్మ తత్వం గురించి చెప్పి, రెండవ దశలో నీవే ఆత్మవు అని బోధించి, చివరి దశలో అంతా ఆత్మస్వరూపమే అనాత్మ అంటూ ఏమీ లేదు అని చెప్పాలి. ఈ దశకు చేరుకోవడానికి నేతి సిద్ధాంతమ ఉపకరిస్తుంది. అనాత్మ వస్తువులను అన్నిటినీ క్షుణ్ణంగా పరిశీలించి ఇది ఆత్మ కాదు, ఇది అత్మ కాదు (న ఇతి న ఇతి.ఇది కాదు ఇది కాదు)అనుకుంటూ అసలైన ఆత్మ గురించి విచారణ చేయాలి. ఈ విచారణ చేయడానికి గురువులను ఆశ్రయించడం, శాస్త్రములను అధ్యయనం చేయడం, ఏకాగ్రత ముఖ్యము.

ఈ విషయాన్ని సులభంగా తెలుసుకోడానికి మనకు ఒక ఉపమానము చెబుతారు అదే కల. కలలో మనం ఒక గుర్రం ఎక్కి ఒక అందమైన రాజకుమారిని ఎక్కించుకొని, రాజమహల్ లో స్వారీ చేసాము. ఇక్కడ మీరు, రాజకుమారి, గుర్రము, రాజమహల్, స్వారీచేయడం ఉన్నాయి మీ కలలోకి ఏ గుర్రమూ రాలేదు. రాజకుమారి లేదు. అంతా మీరే మీ మనసే రాజకుమారి, గుర్రం, రాజమహల్, స్వారీచేయడం అనే కర్మ అన్నీ మీరుగానే ఉన్నారు. మనం సాధారణంగా అంటూ ఉంటాము. నిన్న రాత్రి మీరు నా కలలో కనపడ్డారు అని. ఆ కలలో కనపడ్డాయన ఎక్కడో తన ఇంట్లో రుములో పడుకొని ఉంటాడు. మీ కలలోకి ఎలా వస్తాడు. అంటే మీ కలలోకి వచ్చి నాయన మీరే అన్న మాట. అంటే మీ మనసు సృష్టి.మనం కలలో చూచేది,చేసేది, అనుభవించేది అంతా నా భావనలే. అంతా నా సృష్టి, నా మనసు సృష్టించేది అని తెలుసుకోవాలి.

చాలా మంది అంటూ ఉంటారు. నాకు ఫలానా దేవుడు కలలో కనిపించి నా సమన్యలకు పరిష్కారం చూపించాడు అని. ఇంకా కొంత మంది నారు ఫలానా స్వామీజి కలలో కనిపించి నా సమస్యలు అన్నీ పరిష్కరించాడు అని అంటూ ఉంటారు. నిజం ఏమిటంటే ఏ దేవుడూ ఏ స్వామీజీ కలలోకి రాడు. సాధారణంగా మన బుద్ధి చెప్పే మాట మనం వినము. మన సమస్యకు పరిష్కారం మనకు తెలిసినా మనం పట్టించుకోము. మనకు ఒక దేవుడి మీద, స్వామీజి మీదా ఎంతో నమ్మకం ఉంటుంది. ఆయన చెబితే వింటాము. అప్పుడు కలలో మీరే ఆ దేవుడిగా, స్వామీజీగా కనపడి మీకు తెలిసిన పరిష్కారాన్ని ఆ దేవుడి ద్వారా, స్వామీజీ ద్వారా పొందుతారు. అప్పుడు మీరు నమ్ముతారు. కాబట్టి కలలో కనపడేదంతా మన మనసు యొక్క సృష్టి కానీ వేరు కాదు అని తెలుసుకోవాలి.

అమరనధ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



కల నిద్రలో వస్తుంది, మనం మెలుకువలో ఉండి ఈ ప్రపంచాన్ని చూస్తుంటాము నిద్రపోయినపుడు కలలో ఎలా రకరకాల వ్యక్తులను, వస్తువులను చూస్తున్నామో అలాగే మెలుకువలో ఉండి మనం చూచే ఈ ప్రాపంచిక వస్తువులు కూడా ఒక స్వప్నమే. ఇదంతా ఒక కల. ఇది అంతా పరమాత్మ మయం. నాలో ఉన్న ఆత్మ ఈ కల కంటూఉంది. ఈ ప్రపంచం అంతా ఒక కల. నేను ఆత్మస్వరూపుడను. ఈ కల నేను కంటున్నాను. ఈ కలలో ప్రపంచాన్ని నేను చూస్తున్నాను ఈ ప్రపంచం అంతా పరమాత్మ స్వరూపము. మనకు వివిధ రూపాలలో కనిపిస్తూ ఉంది అని అనుకోవడమే జ్ఞానము. ఇది కల కాదు ఇదే నిజము అని అనుకోవడం, ప్రాపంచిక విషయములలో మునిగిపోవడం, సంసారసాగరంలో ఈదులాడడం. అజ్ఞానము. జ్ఞానికి ఈ ప్రపంచం అంతా బహ్మమయం. ఆయన చేసేది అంతా బ్రహ్మ మయం. ఉపయోగించే వస్తువులు అన్ని బ్రహ్మ మయం ఆ ప్రకారంగా జ్ఞాని భావిస్తాడు.

ఈ విషయాన్ని మనకు అర్థం అయేటట్టు చెప్పడానికి పరమాత్మ ఒక చక్కని ఉదాహరణ ఇచ్చాడు. ఒక గృహస్థు పొద్దుటే లేచి స్నానం, సంధ్య మొదలగునవి ముగించుకొని నిత్యాగ్నిహొత్రం చేయడానికి కూర్చున్నాడు. ముందే చెప్పాను. ఈ గీత ద్వాపరంలో చెప్పబడింది. ఆ రోజుల్లో ప్రతి గృహస్థు ప్రతి రోజూ అగ్నిహొత్రం చేయాలి. దానినే ఔపోసనా కార్యక్రమం అంటారు. ఇప్పుడు కేవలం శ్రద్ధకర్మలలో మాత్రమే చేస్తున్నారు. ఆ ప్రకారంగా నిత్యాగ్నిహొతం చేయడానికి

కూర్చున్న గృహస్తు ముందు ఒక కర్రతో మరొక కర్రను మథించి నిప్పు చేస్తాడు. ఆ రెండు కర్రలు బ్రహ్మమే. వెలిగించిన అగ్ని బ్రహ్మమే. ఆ అగ్నిలో హొమద్రవ్యములు వేస్తాడు. అవి కూడా బ్రహ్మమే ఇదంతా చేస్తున్న గృహస్థు కూడా బహ్మమే. ఈ హూమం చేయడం ద్వారా కలిగి ఫలితంకూడా బ్రహ్మమే. అంటే అంతా బ్రహ్మమయం. కాని మనం వేరు వేరుగా చూస్తున్నాము. అందుకే అన్నమయ్య బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే అని ఎలుగెత్తి పాడాడు. ఆ పాటను రాగయుక్తంగా పాడతాము కానీ దాని అర్థం తెలుసుకోడానికి ప్రరయత్నం చేయము. ఆ ప్రకారంగా మనం చేసే ప్రతి కర్మా ఒక యజ్ఞమే. ఆ యజ్ఞములన్నీ బ్రహ్మస్వరూపాలే. పరమాత్మస్వరూపాలే. పరమాత్మకానిది ఏదీ లేదు.

మనం ప్రతిరోజూ ఒక యజ్ఞం చేస్తున్నాము. అదే భోజనం చేయడం, కడుపు ఒక హొమగుండం అందులో ఉన్న జఠరాగ్నిలో వివిధ రకములైన ఆహార పదార్థములను సమిధలుగా వేస్తున్నాము. హొమం చేసేటప్పుడు అగ్నిలో హవిస్సులు వేసేటప్పుడు స్వాహా మంత్రంతో వేస్తాము. అలాగే అన్నం తినే ముందు ఓం ప్రాణాయ స్వాహా, అపానాయస్వాహా, వ్యానాయ స్వాహా, ఉదానాయస్వాహా, సమానాయస్వాహా అని అన్నం కొంచెం కొంచెంగా తింటాము. మధ్యే మధ్యే పానీయం సమరయామి అంటూ నీరు తాగుతాము.

అమరనధ్ అమర్

సనాతన
SANATANA DHARMAM

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



పరమాత్మకు నివేదన చేసేటప్పుడు కూడా ఇవే మంత్రాలు చదువుతాము. అంటే మనం ఆహారం తీసుకోవడం కూడా ఒక యజ్ఞమే. మనం తినే అన్నము, ఆహార పదార్థాలు, తాగే నీరు అంతా బ్రహ్మ మయం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపము, అన్నం పారేయకండి అని పెద్దలు చెబుతుంటారు.

తరువాతి శ్లోకాలలో వివిధములైన యజ్ఞముల గురించి వివరించాడు. మనం ఏ కర్మచేసినా నేను చేస్తున్నాను, నా కొరకు చేస్తున్నాను అని చేస్తే అది కర్మ అవుతుంది. అదే కర్మ పరమాత్మ కోసం, పరమాత్మపరంగా సమాజహితం కోరి చేస్తే అది యజ్ఞము అవుతుంది. ఆ యజ్ఞాలు ఎన్ని విధములు అని పరమాత్మ వివరిస్తున్నాడు.

25. దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే |
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి || ||

కొంత మంది దైవ యజ్ఞము చేస్తారు. దైవ యజ్ఞము అంటే దేవతలను పూజించడం, ఆరాధించడం, దేవతలను ఉపాసించడం, ధ్యానం చేయడం, వివిధ వస్తువులను కైంకర్యం చేయడం, దేవతలను ప్రార్థించడం మొదలగు కార్యము లన్నీ దైవయజ్ఞాలే. కాకపోతే ఇవన్నీ భక్తితో శ్రద్ధతో కర్మత్వభావము విడిచిపెట్టి, ఫలాపేక్ష లేకుండా, భగవంతుని పరంగా కర్తవ్య నిష్టతో చేయాలి. వీరినే కర్మయోగులు, భక్తియోగులు అని అనవచ్చు. ఇంక రెండవ యజ్ఞం పేరు బ్రహ్మ యజ్ఞము. దీనినే జ్ఞాన యజ్ఞము అని కూడా అంటారు. ధ్యానంలో కూర్చోవడం. మనస్సును బుద్ధిని ఆత్మయందు నిలపడం. తానే బ్రహ్మగా భావించడం. చివరకు బ్రహ్మలో ఐక్యం కావడం.. నిరంతరం బ్రహ్మను గురించి ఆలోచిస్తూ, విచారిస్తూ, మనస్సు బుద్ధి పవిత్రంగా ఉంచుకుంటే, తుదకు బ్రహ్మగా మారిపోవడం సులభమే. అప్పుడు మనోబుద్ధిఅహంతారాలకు ప్రతిరూపమైన చిత్తము పరమాత్మవైపు మళ్లుతుంది. చిత్తము పరమాత్మలో లీనం అవుతుంది. దానినే మోక్షమార్గము అంటారు. నిరంతరం పరమాత్మను గురించి ధ్యానిస్తూ ఆలోచిస్తూ పరమాత్మగురించి మాట్లాడుకుంటుంటే మనస్సు బుద్ధి ప్రాపంచిక విషయముల నుండి పరమాత్మ వైపుకు మళ్లుతుంది. చిత్తము సాత్వికంగా మారి పోతుంది. దుష్టఆలోచనలు మనసులోకి రావు.

మనం ఏ వస్తువు అగ్నిలో వేసినా అది అగ్నిరూపాన్ని పొందుతుంది. ఒక ఇనప గుండు వేసినా అది కాలి ఎర్రగా అగ్నిగోళం మాదిరి అవుతుంది. అదే ప్రకారము మనము ప్రాపంచిక విషయములలో మునిగి ఉన్న మనసును, అహంకారమును, పరమాత్మ వైపు మళ్లించి పరమాత్మ అనే అగ్నిలో హోమం చేస్తే, ప్రాపంచిక విషయములు, పూర్వజన్మవాసనలు అన్నీ కూడా ఆ అగ్నిలో పడి, తమ అస్తిత్వాన్ని కోల్పోయి,

అమరనధ్ అమర్

SANATANA DHARMAM

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



పరమాత్మ స్వరూపంగా మారిపోతాయి. సూక్ష్మంగా చెప్పాలంటే మనస్సును. బుద్ధిని ఆత్మలో లీనం చేయడం. దానినే బ్రహ్మయజ్ఞము లేక జ్ఞానయజ్ఞము అని అంటారు. భక్తితో, శ్రద్ధతో, ఏకాగ్రతతో, వేదాలను, శాస్త్రములను చదవడం, అధ్యయనం చేయడం, అర్థం చేసుకోవడం, జ్ఞానం సంపాదించడం. ఆ జ్ఞానాన్ని ఆచరించడం. తాను ఆర్జించిన జ్ఞానాన్ని పదిమందికీ పంచడం. ఇవన్నీ కలిపితే జ్ఞాన యజ్ఞము అవుతుంది. గీతా జ్ఞాన యజ్ఞము ఇలాంటిదే ఈ జ్ఞానయజ్ఞము అన్ని యజ్ఞములకు మూలము. జ్ఞానమే మోక్షమునకు సాక్షాత్ సాధనము మిగిలినవి అన్నీ జ్ఞానము పొందడానికి ఉపకరించే సాధనాలే•

అందరికీ ఈ జ్ఞానయజ్ఞము చేయడం కూడరదు కాబట్టి, ప్రాధమికంగా దైవయజ్ఞము చేస్తారు. దైవ యజ్ఞము అంటే ఒక అర్చనా మూర్తిని ఎదురుగా పెట్టుకొని, పూజించడం, అర్చించడం ఉపచారాలు చేయడం, నివేదనలు సమర్పించడం, హారతులు ఇవ్వడం ఇలాంటివి. దీని వలన ముందు భగవంతుని మీద భక్తి, శ్రద్ధ నిష్ఠ కలుగుతాయి. క్రమక్రమంగా చిత్తము ప్రాపంచిక విషయముల నుండి వెనక్కు మళ్లి పరమత్మవైపుకు తిరుగుతుంది. కాబట్టి, ఈ దైవయజ్ఞముతో ప్రారంభించి, క్రముక్రమంగా జ్ఞానము సంపాదించి, బ్రహ్మయజ్ఞము వైపు మళ్లడం సాధకుని కర్తవ్యం.

( ఈ రోజుల్లోకూడా చాలామంది యజ్ఞాలు చేస్తున్నారు. నిత్యాగ్నిహెూత్రము అంటే పరిశుభ్రమైన ప్రాణవాయువుతో నింపవలసిన తమ ఊపిరితిత్తులను పొగతో నింపుతారు. మరి కొంత మంది ప్రాణాగ్నిహెూతయజ్ఞం చేస్తారు. అంటే వేళాపాళా లేకుండా తింటూ ఉంటారు. కడుపులో ఉన్న జఠరాగ్నిలో ఏదో ఒక పదార్థము.

26. శ్రోత్రాదీనీంద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి |
శబ్దాదీన్విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి || ||

కొంతమంది చెవులు మొదలగు ఇంద్రియములను, సంయమము అంటే నిగ్రహము అనే అగ్నిలో హెూమం చేస్తారు. మరి కొందరు శబ్దము, రూపము, రసము, గంధము మొదలగు విషయములను ఇంద్రియములు అనే అగ్నులలో హెూమం చేస్తున్నారు.


ఈ శ్లోకంలో భగవానుడు ఇంద్రియ నిగ్రహము అంటే ఇంద్రియములను బాహ్య ప్రపంచము నుండి అంతర్ముఖం చేయడం కూడా ఒక రకమైన యజ్ఞమే అని అంటున్నాడు. ఇంద్రియ నిగ్రహం అంటే ఇంద్రియనులయు అణిచివేయడం కాదు. ఒకరు చెబితే చేయుడం కాదు. మనకు మనము మన ఇంద్రియములను ఒక క్రమశిక్షణలో ఉంచగలగాలి. ఇతరులు చెప్పినట్టు చేస్తే అది ఇంద్రియములను అణిచిపెట్టడం అవుతుంది.

మనం పొద్దున లేచినప్పటి నుండి ఎన్నో విషయాలను చూస్తుంటాము, వింటుంటాము, తాకుతుంటాము వీటి వల్లన ఆనందం పొందుతుంటాము దుఃఖం కూడా పొందుతుంటాము. ఇది సర్వసాధారణం. ఏ విషయాన్ని చూచినా, వినినా, తాకినా, అది మంచిదా కాదా, దీనిని మనం అనుభవించవచ్చునా లేదా అనే విచక్షణను ఉపయోగించి సరైననిర్ణయం తీసుకోవాలి. అంతేకానీ చూచిందల్లా, విన్నదల్లా, తాకిందల్లా నాకు కావాలంటే కష్టాలలో పడతాడు. ఇవి హవిస్సుల లాంటివి. వీటిని ఇంద్రియములు అనే అగ్నిలో వేసి దగ్ధం చేయాలి. అప్పుడే ఇంద్రియములు చూచిన ప్రతిదానివెంటా పరుగెట్ట కుండా నిగ్రహంగా ఉంటాయి.

మొదట చెప్పిన యజ్ఞము అంటే ఇంద్రియములను సంయమాగ్నిలో హోమం చేయడం బహ్మచర్య ఆశ్రమంలో ఉన్న వాలకీ, రెండవ యజ్ఞము అంటే ఇంద్రియ విషయములను ఇంద్రియములలో హోనం చేయడం గృహస్థులకు నిర్దేశించబడింది. ఎందుకంటే బ్రహ్మచర్య ఆశ్రమంలో పూర్తిగా ఇంద్రియములను నిగ్రహించాలి లేకపోతే విద్య రాదు. కాని గృహస్థుగా ఉన్నప్పుడు ఇంద్రియములతో పరిమితంగా సుఖాలు అనుభవించాలి కానీ ఇంద్రియ విషయములను తన స్వాధీనంలో ఉంచుకోవాలి. ఇదే ఈ శ్లోకం యొక్కసారాంశము.






www.sanatanadharm.com

సనాతన ధర్మ గ్రంథాలను ప్రతి ఒక్కరికి చేరువ చేసేందుకు అమర్నాథ్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ప్రారంభించడం జరిగింది. ఇందులో హిందూ ధర్మానికి చెందిన అన్ని గ్రంథాల సమాచారం ఉంటుంది. మన గ్రంథాల్లోని ప్రతి విషయాన్నీ విపులంగా వివరిస్తూ.. అందరికి అర్ధమయ్యే విధంగా తయారు చేయడం జరిగింది. అనేక గ్రంథాలను చదివి.. అందరికి అర్ధమయ్యే రీతిలో దీనిని రాయడం జరిగింది. మీరందరు ఆదరిస్తారని, ఆశిస్తున్న ఇట్లు మీ అమర్నాథ్ అమర్ ........ అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



**27. సర్వాణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే |**
**ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే || ||**

ఇది మరొక యజ్ఞము. ఈ యజ్ఞములో ఇంద్రియములతో చేసే కర్మలు అన్నిటినీ, ప్రాణములతో అంటే మనస్సుతో చేసే కర్మలు అన్నిటినీ, జ్ఞానముతో వెలుగుతున్న ఆత్మసంయమము అనే యోగాగ్నిలో వేసి భస్మం చేయాలి.
ఇక్కడ పరమత్మ ఆత్మ సంయమ యజ్ఞము లేక శమయజ్ఞము అనే దాని గురించి చెబుతున్నాడు. ఈ యజ్ఞములో పంచ తన్మాత్రలు, పంచజ్ఞానేంద్రియములు, పంచ కర్మేంద్రియములు అనే గుర్రములను, మనసు అనే బలమైన కళ్లెముతో కట్టి రథమును సక్రమంగా అనుకున్నదారిలో నడుపుతూ గమ్యం చేరుకోవడం. ఇంద్రియాలు మనమాట వినక పోవడానికి కారణం మన మనసు బలంగా లేకపోవడమే. మనసు బలంగా శక్తివంతంగా ఉంటే ఇంద్రియములు, మనసు మాట వింటాయి. యజమాని చేతకాని వాడయితే, బలహీనుడయితే, ఆ ఇంట్లో ఉన్న సేవకులు తమ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తారు. యజమాని మాట లెక్కచేయరు. ఇక్కడ కూడా అంటే మనసు బలహీనంగా ఉంటే, ఇంద్రియములు మనను చెప్పిన మాట లెక్కచేయవు.
ఆత్మ అంటే నానార్థాలు ఉన్నాయి. చిత్తము, మనసు, బుద్ధి, హృదయము ఇవన్నీ కూడా ఆత్మకు పర్యాయ పదాలు. ఆత్మ అంటే నేను అనే అర్థం కూడా ఉంది. ఆత్మ సౌందర్యము ఆత్మానుభవము , నిజం వాడి ఆత్మకు తెలుసు అనే పదాలు, ఆత్మనిగ్రహం ఇవన్నీ కూడా మననుకు చిత్తమునకు పర్యాయపదంగా వాడుతుంటారు. ఇక్కడ ఆత్మ అంటే మనసు, బుద్ధి అని కూడా అర్థం. మోక్ష సాధనకు ప్రధానంగా అడ్డం వచ్చేది మనస్సు. మనస్సు బలంగా లేకపోతే ఒకచోట నిలువదు. అటు ఇటు పరుగెడుతూ ఉంటుంది. దానిని పూర్వజన్మలలోని సంస్కారములు పట్టుకొని ఉంటాయి. వాటి ప్రభావం మనసు మీద బలంగా ఉంటుంది. అటువంటి మనస్సును బలోపేతం చేయాలి. దీనినే ఆత్మసంయము యోగము అని అంటారు.

ఈ శ్లోకంలో ఈ ఆత్మ సంయమము అనే అగ్నిలో మనం జ్ఞానేంద్రియములతోనూ కర్మేంద్రియములతోనూ చేసే కర్మలన్నీ హెూమం చేయబడతాయి. ఆహుతి చేయబడతాయి అని అంటాడు పరమాత్మ. ఈ శ్లోకంలో పరమాత్మ జ్ఞానదీపితే అనే పదం వాడాడు. దీనికి అర్థం జ్ఞానము అనే దీపము ప్రకాశము, ఆత్మసంయమము కలిగితే ఆత్మజ్ఞానము మనలో ప్రకాశిస్తుంది. ఆ జ్ఞానము మనసుతో కలిసి ప్రకాశిస్తూ మనలోని ఇంద్రియ మనో నిగ్రహములను ఇంకా పెరగడానికి దోహదం చేస్తుంది. ఒకదానితో ఒకటి సహకరించుకుంటాయి. నేను ఎవరు, ఎందుకుపుట్టాను ఈ శరీరం ఎవరు, నేను ఈ శరీరం ఒకటేనా లేక వేరా. నేను చూచేవి శాశ్వతములా లేక ఈ రోజు ఉండి రేపు పోయేవా. నేను ఏమి చెయ్యాలి.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఇలా మనలో మనం ప్రశ్నించుకుంటూ సమాధానాలు రాబట్టుకుంటూ జ్ఞానం సంపాదించుకోవాలి. వాటికి మూలం ఆత్మ సంయమం. ఆత్మ సంయమం కలిగితే మనస్సు విషయ వాంఛల యందు లగ్నం కాకుండా పరమాత్మవైపు మళ్లుతుంది. దానికి జ్ఞానం తోడ్పడుతుంది. ఇవి ఒకదానితో ఒకటి సహకరించుకొని మనలను మోక్షమార్గంలో నడిపిస్తాయి. దీనినే ఆత్మసంయమ యజ్ఞము అని అంటారు.

28. ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే |
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః || ||

ద్రవ్యయజ్ఞము, తపోయజ్ఞము, కర్మయోగము, స్వాధ్యాయము అనే జ్ఞానయజ్ఞము వ్రతములు పూజలతో కూడిన దైవయజ్ఞము కొంత మంది ఆచరిస్తూ ఉంటారు. మనం కర్మలు చేస్తాం. ధనం సంపాధిస్తాం. ఆస్తులు సంపాధిస్తాం. వాటిని కూడబెడతాం. అవి వృద్ధి చెందుతుంటే ఆనందం. అవి పోతే విషాదం. మనం సంపాదించిన ధనం వలన కేవలం ఆనందం మాత్రం కలగాలంటే ఒకటే మార్గము. దానం. తనకు అవసరమైనంత వరకు ఉంచుకొని మిగిలిన దానిని ఇతరులకు దానం చేయడం దాని వలన తృప్తి, ఆనందం కలుగుతాయి. దానం కూడా ఒక విధమైన యజ్ఞము అని అన్నాడు పరమాత్మ, దీనినే ద్రవ్యయజ్ఞము అని అన్నారు. దవ్యయజ్ఞము అంటే తాను ఆర్జించినధనమును ఇతరులకు, దానం చేయడం మంచి విషయములకు వినియోగం చేయడం దానము ధర్మము కూడా యజ్ఞంగా భావించాలి. ధనము, ఆస్తులు, ఒకరినుండి ఒకరికి మారుతూ ఉండాలి కానీ ఒకే చోట నిలకడగా ఉండకూడదు. దానం వలన ధనము, వస్తువులు, ఆస్తులు, విద్య ఒకరి నుండి ఒకరికి సంక్రమిస్తాయి. ధనం ఆర్జించిన దానికి ఫలితం కూడబెట్టడం కాదు. దాని వలన దు:ఖము వస్తుంది. ఆర్జించిన ధనాన్ని ఇతరులకు, మంచి కార్యాలకు దానం చేస్తే, మనసుకు ఆనందం కలుగుతుంది. సమాజ శ్రేయస్సు కలుగుతుంది. అలాగే విద్య నేర్చుకున్న దానికి ఫలితం ఆ విద్యను పది మందికి దానం చేయడం అంటే చెప్పడం. దానివలన పది మంది విద్యావంతులు తయారాతారు. ఆ విధంగా విద్యావ్యాప్తి జరుగుతుంది. కాబట్టి హిందూ సంస్కృతిలో దానం అత్యంత ఉన్నత స్థానాన్ని సంపాదించుకుంది. కాబట్టి దానాన్ని ఇక్కడ ఒక యజ్ఞంగా చెప్పాడు పరమాత్మ.

రెండవది తపోయజ్ఞము. అంటే మనకు గాను మనం ఇష్టపూర్వకంగా, స్వీయక్రమ శిక్షణ పాటించడం. ప్రాపంచిక విషయాల మీద వాటిని అనుభవించడం మీద స్వీయ నియంత్రణ కలిగి ఉండటం.

అమరనథ్ అమర్

సనాతన-ధర్మం
SANATANA DHARMAM

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



అంటే ప్రాపంచిక విషయాలకు మనం యజమానుల మాదిరి ఉండాలి కానీ వాటికి బానిసలు కాకూడదు. ఉదాహరణకు అయ్యప్పస్వామి మండల దీక్ష నియమ బద్ధంగా పాటిస్తే, అది ఈ తపోయజ్ఞము కిందికి వస్తుంది. అలాగే ఏకాదశి, శివరాత్రి, కార్తీకమాసము, మొదలగు పర్వదినములలో ఉపవాసములు ఉండటం, భగవంతునికి పూజలు, వ్రతాలు, ధ్యానము, దేవుని కథలు వినడం, సత్సాంగత్యము, ఎల్లప్పుడు దైవధ్యానము ఇవి కూడా తపోయజ్ఞము కిందికి వస్తాయి. వీటి వలన మనస్సు ఇంద్రియములు మన స్వాధీనంలో ఉంటాయి.
మూడవది యోగ యజ్ఞము అంటే యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము. ప్రత్యాహారము. ధారణ. ధ్యానము, సమాధి వీటిని అష్టాంగములు అంటారు. వీటిని ఆచరించడం యోగ యజ్ఞము అంటారు. వీటిని ఎక్కువగా యోగులు, సన్యాసులు అవలంబిస్తారు.
నాలుగవది స్వాధ్యాయ యజ్ఞము. దీనిలో వేదములను అధ్యయనం చేయడం, శాస్త్రములు, పురాణములు, ఇతిహాసములు చదవడం, అందలి అర్థమును గ్రహించడం, దానిని ఇతరులకు బోధించడం, అందులో చెప్పబడిన ధర్మములను ఆచరించడం.ఈ పనులన్నీ శ్రద్ధతో, భక్తితో చేయాలి కానీ ఏదో ప్రచారం కొరకు, చేయాలి కాబట్టి చేయడం, చేయకూడదు. దీనిని స్వాధ్యాయ యజ్ఞము అని అంటారు.

తరువాతది జ్ఞానయజ్ఞము అంటే జ్ఞానమును సంపాదించడం. పైన చెప్పబడిన స్వాధ్యాయ యజ్ఞములో కేవలం శాస్త్రములు పురాణములు చదవడం మననం చేయడం, వల్లెవేయడం చేసే వారు వాటిలో ఉన్న అర్థములను, అంతరార్థములను కూడా తెలుసుకోవడాని పయత్నించడమే జ్ఞానయజ్ఞము. దానికి గురువు అవసరము. గురుకులములలో ముందు విద్యార్థి చేత వేదములు వల్లెవేయిస్తారు. అప్పుడే అర్థములు చెప్పరు. వేదములు కంఠతా వచ్చిన తరువాత ఒక్కొక్క శ్లోకానికి అర్థం వివరించి చెబుతారు. అలాగే చదివిన వాటిని అర్థం చేసుకోవడమే జ్ఞానయజ్ఞము అని అంటారు.

ఈ యజ్ఞములు అన్నీ మానవులు వారి వారి పూర్వజన్మ సంస్కారములను అనుసరించి ఈ జన్మలో వారి వారి సామాజిక ఆర్థిక పరిస్థితులను అనుసరించి వారి వారి అభిరుచులను అనుసరించి, పై యజ్ఞములను ఆచరించాలి. దాని వలన చిత్తశుద్ధి కలుగుతుంది. ముక్తికి మార్గం సులువు అవుతుంది. ఈ దిశగా ప్రయత్నం చేయడం మానవుల కర్తవ్యము. ఈ యజ్ఞములు చేసేవారిని యతయ: అని అన్నారు. యతి అంటే సన్యాసి అని కాదు. సాధకుడు చక్కగా పరయత్నించేవాడు అని అర్థము. అంటే పైపైన సాధన చేయకుండా, ఏదో సాధించాలి అనే నిశ్చయాత్మక బుద్ధితో పట్టుదలతో చేయడం యత్నము అంటారు. ఆ యత్నమును ప్రకృష్టంగా చేస్తే అది ప్రయత్నము అవుతుంది.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



నిరంతరం యత్నము చేసేవాడు యతి.ఈ శ్లోకములో ఆఖరున ఒక పదం వాడారు. సంశితవ్రతాః అంటే పైన చెప్పబడిన దానాలు ధర్మాలు,కర్మలు అన్నీ ధృడమైన సంకల్పంతో నిశ్చయంతో చేయాలి కాని పేరు కోసం పేపర్లలో వేయించుకోడాని కోసం చేయకూడదు. ఏదైనా పూజ, వ్రతం, చేసేటప్పుడు కఠోరమైన నియమాలను పాటించాలి. బాహ్యవిషయములను మనస్సులోకి రానీయకూడదు. అంతఃకరణ పరిశుద్ధంగా ఉండాలి. అలాకాకుండా ఏదో చేసాం అంటే చేసాం అని చేస్తే ఏమీ ప్రయోజనం లేదు. ఇక్కడ దానము ధర్మము త్యాగము అంటే కేవలం దనము ఆస్తి అని కాదు ఇష్టమైన విషయములను కూడా త్యాగం చేయవచ్చును. దాని వలన మనస్సు పవిత్రం అవుతుంది. ఏ కార్యం చేసినా భక్తి శ్రద్ధ ప్రయత్నము ముఖ్యం. కాబట్టి ఏదో ఆషామాషీగా కాకుండా అన్ని నియమాలను పాటిస్తూ, చేసే పని మీద మనసు పెట్టి అంతఃకరణ శుద్ధిగా చేయాలి.

29.. అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాపరే |
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః || ||

దీనినే ప్రాణాయామము అని అంటారు. ప్రాణాయామం చేయడం కూడా ఒక యజ్ఞమే. అష్టాంగ యోగములలో ప్రాణాయామము నాలుగవది. మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి ఎక్కువ కాలము జీవించడానికి మనస్సు నిలకడగా ఉండటానికి దోహదపడేది ప్రాణాయమము. ఈ ప్రాణాయమము వలన శరీరంలో అంతర్గతంగా, నిద్రాణంగా ఉన్న అపరిమితమైన శక్తి మేల్కొంటుంది. సూక్ష్మ రూపంలో ఉన్న శక్తి ప్రకటితమౌతుంది. మానవుడిని ఉత్తేజితుడిని చేస్తుంది. ఏకాగ్రతను పెంపొదిస్తుంది. ఈ ప్రాణాయామంలో మూడు రకాలు పూరకము, కుంభకము, రేచకము. ఈ శ్లోకంలో చెప్పబడినట్టు అపానము నందు ప్రాణమును హోమం చేయడం అంటే పూరకము. ప్రాణములను అపానము నందు యజ్ఞం చేయడం అంటే రేచకము, ప్రాణమును అపానమును ఆపివేయడం అంటే కుంభకము, ఈ ప్రాణాయామం చేసేటప్పుడు ఓం కారమును జపిస్తూ చేయమంటారు పండితులు. అప్పుడు మనం చేసే ప్రాణాయామం దైవీభావమును సంతరించుకుంటుంది. లేకపోతే ప్రాణాయామం కూడా యాంత్రికంగా మారిపోతుంది. ఈ ప్రాణాయామం వలన మనస్సు చంచలత్వమును మాని నిశ్చలంగా ఉంటుంది.

ప్రాణములు మన శరీరంలోనే ఉంటాయి. మనస్సు బయట సంచరిస్తూ ఉంటుంది. ఎప్పుడైతే శ్వాసను అదుపు చేస్తూ ప్రాణాయామం చేస్తున్నామో,

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



మనసు ఎక్కడకు పోకుండా అక్కడే ఉంటుంది. ప్రాణాయామాన్ని చూస్తూ ఉంటుంది. ప్రాణములు మనస్సు ఒకదానితో.

ఒకటి పెనవేనుకొని ఉంటాయి. కాబట్టి మనస్సును అదువులో ఉంచడానికి ప్రాణాయామము అత్యావశ్యకము. కానీ ఈ ప్రాణాయామము సొంతంగా చేయకుండా గురువు గారి వద్ద అభ్యసించి చేయడం మంచిది.

30. అపరే నియతాహారాః ప్రాణాన్ప్రాణేషు జుహ్వతి |
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః || ||

మరి కొంత మంది ఆహార నియమములను నియంత్రించి దానిని ఒక యజ్ఞంగా చేస్తారు. అంటే ఉపవాసాలు చేయడం, శ్వాసను నియంత్రించడం ఇలాంటివి. బయట కనపడే వస్తువుల మీద ఎక్కువ ఆసక్తి కనపరచకపోవడం, ప్రాపంచిక విషయాలను విషయ వాంఛలను లోపలకు ఏమీ చొరబడనీయకుండా నియంత్రించి, లోపల ఉన్న ప్రాణాలను ప్రాణాలలో హొమం చేస్తారు. మనసును ఆత్మతో కలుపుతారు. ఇది ఆఖరు యజ్ఞము. సాధకుడికి ఆహారమును నియంత్రించడం చాలా ముఖ్యము. లేకపోతే ఏకాగ్రత కుదరదు. ఆహారాన్ని నియంత్రించడం. ఆహారం అంటే కేవలం తినే పదార్థాలు అనే కాదు బాహ్య ప్రపంచంలో నుండి మనలోకి వెళ్లే ప్రతిది ఆహారమే. తినే ఆహారం పీల్చే గాలి, తాగే నీరు, చూడటం, వినడం, తాకడం, జననేంద్రియములతో అనుభవం ఇవన్నీ ఆహారం కింద లెక్క, వీటిని నియంత్రించడం ద్వారా కూడా యజ్ఞం చేయవచ్చు. ఇదంతా కలిపితే ఇదివరకు చెప్పిన ఇంద్రియ నిగ్రహం, మనో నిగ్రహం, నిష్కామ కర్మ, అవుతుంది. ఇదన్నీ రాకుండా కేవలం ఆహారము పానీయములను మాత్రమే అనుకుంటే, మనం తీసుకునే ఆహారము పానీయముల ప్రభావము మన శరీరం మీదా, మనస్సు మీదా ఉంటుంది. సాత్వకాహారం అంటే సాత్వకమైన అణువులు ఏర్పడతాయి. మనస్సు సాత్వికంగా ఉంటుంది. జంతువుల మాంసం తినడం, మధ్యం సేవించడం లాంటివి చేస్తే ఆ లక్షణాలే మనకు సంక్రమిస్తాయి. రజోగుణము తమోగుణము ప్రధానంగా ఉంటుంది. ఈ తీసుకునే ఆహారం కూడా మితంగానూ, సాత్వికంగానూ, న్యాయార్థితంగానూ భగవంతునికి నివేదించినది కానూ, ఒక నియమిత కాలములో తీసుకొనేది గానూ ఉండాలి. వీటిలో కొన్ని పాటించమని నేడు డాక్టర్లు కూడా చెబుతున్నారు. ఇవి అన్నీ కూడా యజ్ఞముల కిందికి వస్తాయి. కాబట్టి ఆహార నియమాలను పాటించాలి. సాత్వికాహారం తీసుకోవాలి. అప్పుడు గతి తప్పిన ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన ప్రాణములను,

అమరనథ్ అమర్

సనాతన-ధర్మం
SANATANA DHARMAM

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఆహారనియమాలను పాటించడం ద్వారా, పరమమైన మార్గంలో మార్చడం జరుగుతుంది ఇదీ ఒక యజ్ఞమే. అప్పుడు ప్రాణములు అన్నీ సక్రమంగా ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా వేటి పని అవి సక్రమంగా చేస్తాయి. అప్పుడు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండగలుగుతాడు.

యజ్ఞము అంటే ఏదో హడావిడి చెయ్యాలని అది మన వల్లకాదనీ అనుకోనే వారికి యజ్ఞములు అంటే ఏమిటి అని ఈ శ్లోకంలో పరమాత్మ వివరంగా చెబుతున్నాడు. ఈ యజ్ఞములు అందరూ చేయవచ్చు అందరికీ సాధ్యమే అని భరోసా ఇస్తున్నాడు. ఈ ప్రకారంగా యజ్ఞములు చేసినందు వలగ జ్ఞానం కలుగుతుంది. గతజన్మలో పేరుకున్న పాపరాశి నశించి పోతుంది. మోక్షానికి మార్గం సులభం అవుతుంది. ఎవరు చేసిన పాపం వారు అనుభవించాలి లేకపోగొట్టుకోవాలి. ఎలా పోగొట్టుకోవాలంటే దానికి మార్గం పైన చెప్పబడిన యజ్ఞముల రూపంలో ఉంది అని భగవానుడు మనకు విశధీకరించాడు. ముందు గత జన్మపాపాలు పోవాలంటే పైన చెప్పిన యజ్ఞలు చెయ్యాలి. అప్పుడు మనస్సు శుద్ధిఅవుతుంది. ఆత్మజ్ఞానం కలుగుతుంది. అదే మోక్షానికి సోపానము. కాబట్టి పైన చెప్పబడిన యజ్ఞములలో కనీసం ఒక్కటైనా మనం ఆచరించగలిగితే, ఆ ప్రయత్నం చేయగలిగితే ఈ జన్మ సార్ధకం అయినట్టే. తరువాతి శ్లోకంలో ఈ యజ్ఞములు చేయడం వలన కలిగే లాభముల గురించి వివరించాడు పరమాత్మ.

**31. యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్ |**
**నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ || ||**

పైన చెప్ప బడిన యజ్ఞములు చేసిన తరువాత యజ్ఞ ప్రసాదమును స్వీకరిస్తే వారికి శాశ్వతమైన బ్రహ్మపదము లభిస్తుంది.యజ్ఞము చేసిన తరువాత చేసే భోజనము కూడా యజ్ఞఫలము, యజ్ఞశేషము అవుతుంది. అటువంటి యజ్ఞము కనీసం ఒకటైనా చెయ్యాలి అప్పుడు ఈ మానవ జన్మ ఎత్తినందుకు సార్ధకత కలుగుతుంది. ఏమీ చేయకపోతే ఈ లోకంలోనే కాదు పరలోకంలో కూడా అంటే మరుజన్మలో కూడా సుఖం కలుగదు. పైన చెప్పబడిన యజ్ఞములలో కొన్నిపూజలు, వ్రతాలు ఉన్నాయి. ఇవి చేసిన తరువాత భగవంతునికి నివేదించిన పదార్థాలను, భగవంతుని ప్రసాదంగా ఆరగించడం వలన శరీరము మనసు పరిశుద్ధం అవుతుంది. భగవంతునికి నివేదించిన పదార్ధములు అమృతంగా మారిపోతాయి అవి తింటే మనం కూడా అమృతత్వమును సంతరించుకుంటాము.

అమరనధ్ అమర్

సనాతన-ధర్మం
SANATANA DHARMAM

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



అందుకే భగవంతునికి నివేదించిన పదార్థములను ప్రసాదము అనీ, అమృతముతో సమానమనీ, మనం భక్తితో కళ్లకద్దుకొని మరీ తింటాము. (సత్యనారాయణవ్రత ప్రసాదము ఇటువంటిదే. శ్రద్ధతో, దీక్షగా వ్రతం చేసి, లేదా వ్రతం జరిగే చోట కూర్చుని, వ్రతం అయిన తరువాత ప్రసాదం స్వీకరించాలే కాని కేవలం ప్రసాదం పెట్టే సమయానికి వాలిపోయే ప్రసాద భక్తులం కాకూడదు.)

పైన చెప్పిన శ్లోకంలో యజ్ఞము, దానికి ఉపయోగించే వస్తువులు, ఆ యజ్ఞము చేసే వ్యక్తులు, ఆ యజ్ఞఫలము అంతా బ్రహ్మ పదార్థమే అని చెప్పారు. ఈ శ్లోకంలో యజ్ఞము చేసిన తరువాత మిగిలిన పదార్థములు కూడా బ్రహ్మమే. అవి ఆరగిస్తే వాళ్లు కూడా బహ్మ స్వరూపులు అవుతారు. మనం ఏదన్నా పని చేస్తే ఆ కార్యము యొక్క గొప్ప దనము దాని ఫలితము మీద ఆధారపడి ఉంటుంది. ఇక్కడ మనం యజ్ఞము అనే కర్మ చేస్తున్నాము. యజ్ఞము బ్రహ్మము అయి నపుడు ఆ యజ్ఞఫలము కూడా బ్రహ్మమే అవుతుంది కదా!.

మనం బాహ్య ప్రపంచములో అనేక కర్మలు చేస్తుంటాము. వాటికి తగిన ఫలితములను పొందుతుంటాము. ఆ ఫలితములన్ని కేవలం క్షణికములే. ఇలా వచ్చి అలా పోతాయి. కాని మనం చేసే కర్మ బ్రహ్మస్వరూపము అయినపుడు దాని ఫలితము కూడా బ్రహ్మమే అయినపుడు ఆ ఫలితము శాశ్వతముగా ఉండి పోతుంది మనకు శాశ్వతానందము కలుగజేస్తుంది. మనం ఈ జన్మ ఎత్తింది మోక్షం కోసం. మోక్షం అంటే ప్రాపంచిక విషయముల నుండి విముక్తి పొందటం. అటువంటప్పుడు మనం కేవలం క్షణికములు అయిన సుఖములు ఇచ్చే వాటి కోసం పాకులాడే కంటే శాశ్వతానందము ఇచ్చే బహ్మయజ్ఞము కోసం ఎందుకు ప్రయత్నించకూడదు. కాబట్టి మనం అందరం పైన చెప్పబడిన దేవ యజ్ఞము, బ్రహ్మ యజ్ఞము, ద్రవ్యయజ్ఞము, తపోయజ్ఞము, యోగ యజ్ఞము, స్వాధ్యాయ యజ్ఞము ఆహర సంయమనము వీటిలో ఏదో ఒక యజ్ఞమును శ్రద్ధాభక్తులతో, ఏకాగ్రతతో, నిష్కామంగా చేసి శాశ్వతానందమును ఎందుకు పొందకూడదు. కాబట్టి మనం మన పరిధిలో ప్రతిరోజూ దేవునికి పూజాకార్యకమమును నిర్వర్తించి వండుకున్న పదార్థములను దేవుడికి నివేదించి తరువాత భుజించాలి అనే నియమం పెట్టుకోవాలి అదే దేవ యజ్ఞము. అలా కాకుండా వండుకున్నది దేవుడికి అర్పించకుండా తింటే పాపము తింటున్నట్టు అని ఇదివరకే తెలుసుకున్నాము. అటువంటి వానికి ఈ లోకంలో సుఖంఉండదు. పరలోకంలో అంటే తరువాతి జన్మలోకూడా సుఖం ఉండదు. కాబట్టి ఉత్తమమైన మానవ జన్మను పొంది కూడా, కేవలం ప్రాపంచిక విషయముల కోసరం పాకులాడటం అవివేకము అని తెలుసుకోవాలి.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఈ శ్లోకంలో భగవానుడు యజ్ఞశిష్టామృతభుజో అని చెప్పాడు. ఏదో ఒక యజ్ఞము చేసి తరువాత ఆ యజ్ఞశేషము అనే అమృతమును భుజించువాడు అని అర్థము. మనకు చేతనైన ఏదో ఒక యజ్ఞము చేసి, భగవంతునికి నివేదించి, ఆ యజ్ఞశేషమును తింటే అది అమృతముతో సమానము. ఇక్కడ అమృతము అంటే మృతము లేని జ్ఞానము, వివేకము, శాంతి కలుగుతుంది. అంతే తానీ మనకు చావు రాదని కాదు. పుట్టినవాడు చావక తప్పదు అని గీతావాక్యము. కాబట్టి అమృతం అంటే అవ్యయము అయిన ఆత్మతత్వము, ఆత్మజ్ఞానము అని అర్థము.
ఇటువంటి యజ్ఞములు అంటే దేవతా కర్మలు, కనీసం ఒకటి అయినా చేయని వాడు అంటే ప్రతిరోజ దేవుడికి దీపంపెట్టి తాను తయారుచేసుకున్న భోజనము పరమాత్మకు నివేదించని వాడు, ఈ లోకంలో కాదు కదా, పరలోకంలో కూడా అంటే మరుజన్మలో కూడా సుఖపడడు. వాడికి సుఖము శాంతి అనేవి ఉండవు అని పరమాత్మ బోధించాడు.
ఇక్కడ మనకు ఒకసందేహము వస్తుంది. జ్ఞానయజ్ఞము, ఇంద్రియ నిగ్రహము, మనో నిగ్రహము, తపస్సు, ప్రాణాయాయము మొదలగునవి చేస్తే, యజ్ఞశేషము అనేది ఉండదు కదా అని. మనం ఏ పని చేసినా అవి తుదకు భోజనముతో సమాప్తి అవుతుంది. ఆ భోజనమునే భగవంతునికి నివేదించి, ఆ అమృతమును భుజించాలి అని అర్థం. పైన చెప్ప బడిన జ్ఞానయజ్ఞము, ఇంద్రియ నిగ్రహము, మనో నిగ్రహము, తపస్సు, ప్రాణాయమము మొదలగు యజ్ఞముల ఫలము దాని వలన మనశ్శాంతిని, సుఖశాంతులను పొందటం ఇవి కళ్లకు కనిపించే ఫలములు కాదు. మనస్సుతో అనుభవించేవి. అవి కూడా అమృతములే అంటే మృతము కానివి. శాశ్వతమైనవి.

**32.** ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే |
కర్మజాన్విద్ధి తాన్సర్వానేవం జ్ఞాత్వా విమోక్ష్యసే || ||

ఓ అర్జునా! ఈ ప్రకారంగా వివిధములైన యజ్ఞములు అన్నీ వేదములలో చెప్పబడ్డాయి. ఈ యజ్ఞములు అన్నీ కర్మల వలన ఏర్పడ్డాయి. కాబట్టి ఏ కర్మచేసినా అది ఒక యజ్ఞంలాగా భగవంతుని వరంగా చేయాలి. అప్పుడే నీకు ముక్తి లభిస్తుంది అని తెలుసుకో..అని పరమాత్మ బోధించాడు.

కర్మలలో పుట్టి పెరిగి, కర్మలు చేసే ప్రతి వాడూ ఈ యజ్ఞముల గురించ తెలుసుకోవాలి. ఆచరించాలి. శాశ్వతానందమును పొందాలి. అందరూ వేదములను చదవలేరు, చదివినా అర్థం కావు కాబట్టి పరమాత్మ మనకు వివరంగా క్లుప్తంగా ఈ యజ్ఞముల గురించి చెప్పాడు. కర్మజాన్ అంటే ఈ యజ్ఞములు అన్నీ కర్మల వలన పుట్టినవి.

అమరనధ్ అమర్



# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము

ఏ యజ్ఞము కానీ శ్రద్ధతో నిష్టతో, భక్తితో చేయాలి గానీ ఏ ప్రయత్నమూ చేయకుండా సోమరిగా కూర్చోకూడదు. కాబట్టి ఇంద్రియములను మనస్సును నిగ్రహించి ఏదో ఒక యజ్ఞము చేసి, జ్ఞానము సంపాదించి, మోక్షమార్గంలో ప్రయాణం చేయాలి కానీ ఏ ప్రయత్నమూ లేకుండా జ్ఞానం రమ్మంటే రాదు అని పరమాత్మ నిర్ద్వంద్వంగా చెప్పాడు.

ఒక్కసారి ఇప్పటి వరకు ఎన్నియజ్ఞములు చెప్పబడ్డాయో తెలుసుకుందాము. శ్లోకము.

25 లో దైవ యజ్ఞము, బహ్మ యజ్ఞము.
26 లో ఇంద్రియ సంయమనము, శద్దము మొదలగు విషయములను నిరోధించేయజ్ఞము.
27 లో మనో నిగ్రహ యజ్ఞము.
28 లో ద్రవ్య యజ్ఞము, తపోయజ్ఞము, యోగ యజ్ఞము, స్వాధ్యాయ యజ్ఞము, జ్ఞాన యజ్ఞము.
29 లో ప్రాణాయామము.
30 లో ఆహార నియమములు అనే యజ్ఞము, మొత్తము 12 రకములైన యజ్ఞములు చెప్పబడ్డాయి.
ఇవే కాదు వేదములలో ఇంకా చాలా విధములైన యజ్ఞముల గురించి చాలా విస్తారంగా, విపులంగా చెప్పబడింది. ఈ యజ్ఞములనన్నింటినీ స్థూలంగా రెండుగా విభజించవచ్చు అవే జ్ఞాన యజ్ఞము, కర్మయజ్ఞము. కర్మయజ్ఞములు కూడా జ్ఞాన సముపార్జనకు తోడుపడతాయి. అందుకని ముందు కర్మయజ్ఞనులు ఆచరించి వాటి వలన చిత్త శుద్ధి, మానసిక నిర్మలత్వను పొంది తరువాత జ్ఞాన యజ్ఞములు చేసి మోక్షమునకు మార్గం సుగమం చేసుకోవాలి.

33. శ్రేయాంద్రవ్యమయాద్యజ్ఞాజ్జ్ఞానయజ్ఞః పరంతప |
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే || ||

ద్రవ్యములతో కూడిన యజ్ఞము కంటే జ్ఞానము గురించి చేసే యజ్ఞము గొప్పది అని పరమాత్మ చెప్పాడు. ద్రవ్యములు అన్నీ శాశ్వతములు కావు. జ్ఞానము నాశనం అయ్యేది కాదు. పైగా ద్రవ్య యజ్ఞములు చేస్తే వచ్చేది జ్ఞానమే. జ్ఞానమునకు తొలి మెట్టు ద్రవ్యయజ్ఞము. కాబట్టి ద్రవ్యయజ్ఞము కంటే జ్ఞానయజ్ఞము గొప్పది. జ్ఞాన యజ్ఞము అంటే ఆత్మ తత్వమును గురించి విచారించడం, తెలుసుకోవడం, పరిశోధించడం. ఆత్మ అంటే ఏమిటి అనాత్మ అంటే ఏమిటి అని విచారించడం. మనం జ్ఞానేంద్రియములతో గ్రహించే విషయములను వివేకంతో పరిశీలించడం. భగవంతుని గురించి వినడం, మననం చేయడం, ఆచరించడం, ఇంద్రియములను, మనస్సును నిగ్రహించడం, పూర్వజన్మవాసనలను పూర్తిగా నిర్మూలించడం, మొదలగునవి జ్ఞానయజ్ఞము కిందికి వస్తాయి.

అమరనధ్ అమర్

సనాతన ధర్మం & SANATANA DHARMAM & DHARMO RAKSHATI RAKSHITAHA

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఇంక ద్రవ్యయజ్ఞము అంటే ధనముతో సంపాదించిన వస్తువులతోనూ, బంగారుముతో చేసిన వస్తువులను ఉపయోగించి చేసే యజ్ఞములు. ద్రవ్యము, వస్తువులు అశాశ్వతములు కాబట్టి జ్ఞానయజ్ఞమే శ్రేష్టము అని అన్నారు. ద్రవ్యయజ్ఞమునకు ధనం కావాలి, వస్తువులు కావాలి. కాని జ్ఞానయజ్ఞమునకు మన ప్రయత్నం తప్ప వేరే ఏదీ అక్కరలేదు. మనం విహిత కర్మలు చేసినా, కర్మలో అకర్మను చూచినా, అకర్మలో కర్మను చూచినా తుదకు అది జ్ఞానమునకే దారి తీస్తుంది కాబట్టి ఏదీ వృధా కాదు. ఏ కర్మయజ్ఞము చేసినా అది తుదరు మానవునికి చిత్తశుద్ధిని కలిగించి జ్ఞానమును సంపాదించి పెడతాయి. నదులన్నీసముద్రంలో కలిసినట్టు ఎన్ని కర్మలు చేసినా అవి తుదకు జ్ఞానము అనే సముద్రంలో కలుస్తాయి. అందుకే పరమాత్మ జ్ఞానే పలసమాప్యతే అనే పదం వాడాడు. మనం ఏ యజ్ఞము చేసినా తుదకు జ్ఞానంతో పరిసమాప్తం అవుతుంది అని అర్ధం. మనం చేసి సమస్తమైన కర్మలు, యజ్ఞములు వాటిఫలములు అన్నీ జ్ఞానంలో కలిసిపోతాయి శాశ్వతత్వాన్ని పొందుతాయి.

కాబట్టి మనం ఏదైనా మంచి పని శ్రద్ధతో, భక్తితో, దైవపరంగా, నిష్కామంగా చేస్తే అది యజ్ఞంతో సమానము.దానికిమంచి ఫలం ఎప్పుడూ వేంటె ఉంటుంది.అది జ్ఞానమునకు దారితీస్తుంది. కాబట్టి ప్రతి మానవుడు కూడా జ్ఞానమును పొందాలి అనే లక్ష్యంతోనే కర్మలు చేయాలి కానీ ఏవో తాత్కాలిక సుఖముల కోసం కాదు. కర్మ యజ్ఞముయొక్క లక్ష్యం జ్ఞానం పొందడం. దానికి సాయపడేదే కర్మ. అంతే కానీ ద్రవ్యయజ్ఞములే శాశ్వతం కాదు. మానవులు ఏ దేవుని పూజించినా, ఏ మార్గంలో ప్రయాణించినా, ఏ సాధన చేసినా, ఏ సంప్రదాయాన్ని పాటించినా, తుదకు జ్ఞానోదయమే అంతిమ లక్ష్యము. మెక్షల పోందడానికి ఈ జ్ఞానమే తుది మెట్టు. కాబట్టి జ్ఞానాన్ని సాధించడానికి కర్మ చేయాలి. ఆ జ్ఞానంతో మోక్ష మార్గం చేరుకోవాలి. కర్మ ఏం చేస్తుంది? మానవుని జ్ఞానము అనే భవనం వద్దకు తీసుకొని వెలుతుంది. అక్కడి నుండి జ్ఞానము మానవుని మోక్షమార్గంలో తీసుకెళుతుంది. కాబట్టి జ్ఞానము అనేది ఒకే సారి రాదు. సత్కర్మలు చేసి చేసి,చిత్తశుద్ధిని అలవరచుకొని,తరువాత జ్ఞానమును సంపాదించాలి కాబట్టి మొట్ట మొదటి మెట్టుగా మానవుడు కర్మయోగం అవలంబించాలి. సత్కర్మలు చేయాలి. సత్సంగములో ఉండాలి, నిష్కామ కర్మలు చేయాలి. నిరంతరము భగవంతుని ఆరాదించడం, దైవ చింతన చేయడం, శ్రవణం, మననం, కీర్తనం మొదలగునవి ఆచరించాలి. అప్పుడు మానవుడు జ్ఞానమునకు అర్హుడవుతాడు.కాబట్టి ప్రతి మానవుడు జ్ఞానసముపార్జనే లక్ష్మంగా కర్మలు చేయాలి జ్ఞానము, కర్మ రెండింటిలో జ్ఞానమే శ్రేష్ఠమనీ,కాని జ్ఞానము సంపాదించడానికి కర్మముఖ్యమనీ పరమాత్మ స్పష్టంగా చెప్పాడు. ఈ శ్లోకంలో జ్ఞానము యొక్క శ్రేష్టత, కర్మయొక్క ఆవశ్యకత నిరూపించబడ్డాయి. మరి ఆ జ్ఞానమును ఎలా పొందాలి అనే విషయాన్ని తరువాతి శ్లోకంలో చెప్పాడు పరమాత్మ.

అమరనధ్ అమర్

సనాతన-ధర్మం
SANATANA DHARMAM



# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము

**34.. తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా |**
**ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః || ||**

జ్ఞానము సంపాదించడానికి మార్గమేమిటి అనే విషయాన్ని భగవానుడు ఇక్కడ వివరిస్తున్నాడు. ముందు తత్వవేత్త అయిన గురువును వెతుక్కోవాలి. ఆయనకు సాష్టాంగ నమస్కారము చేయాలి. ఆయనకు సేవలు చేస్తూ సమయం కొరకు ఆయన పక్కన వేచి ఉండాలి. గురువు ప్రసన్నంగా ఉన్నప్పుడు ఆయనను జ్ఞానము గురించి ప్రశ్నించాలి. అప్పుడు గురువు ప్రసన్నుడై జ్ఞానోప దేశం చేస్తాడు. గురువు ఉపదేశములను శ్రద్ధతో వినాలి. విన్నది భక్తితో ఆచరించాలి. ఈ విధంగా జ్ఞానము సంపాదించాలి.

ఇక్కడ కృష్ణుడు ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాడు. ఈ ఆత్మజ్ఞానము అనేది ఎవరికి వాళ్లు తెలుసుకునేది కాదు. కేవలం గురువు ద్వారానే పొందదగినది ఎందుకంటే, మనము ఎంత పండితులము అయినా, సంస్కృతము బాగా అధ్యయనం చేసినా, శాస్త్రములలోనూ, వేదములలోనూ ఉపనిషత్తులలోనూ ఉండే విషయములను సరిగా అర్థం చేసుకోలేము. తప్పుగా అర్థంచేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గురువు ద్వారానే మనము శాస్త్రములను సరిగా అర్థంచేసుకునే అవకాశం ఉంటుంది.

ఆత్మజ్ఞానం గురించి అంటే తనను గురించి తాను తెలుసుకోడానికి ముందు శాస్త్రము గురించిన అవగాహన కావాలి. శాస్త్రము అంటే వేదములు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు మొదలైనవి. శాస్త్రముల సాయం లేనిదే మనం మన గురించి తెలుసుకోలేము. మన ముఖం మనం చూసుకోవాలంటే మనకు అద్దం కావాలి. అలాగే మన గురించి మనం తెలుసుకోవాలంటే మనకు శాస్త్ర ప్రమాణం అత్యవసరము. కేవలము శాస్త్రము ఉండి ప్రయోజనము లేదు. ఆ శాస్త్రాన్ని మనకు అర్థం అయేటట్టు చెప్పే గురువు ఉండాలి. మందుల షాపులో మందులు ఉన్నాయి. ఏ జబ్బుకు ఏ మందు వేసుకోవాలో, ఏ మోతాదులో వేసుకోవాలో చెప్పడానికి డాక్టరు కావాలి. అలాగే శాస్త్రములలో ఉన్న విషయాలను మనకు విడమరచి అర్థం అయేటట్టు చెప్పడానికి గురువు కావాలి. గురువు అంటే అంధకారమునుండి వెలుగులోకి నడిపించేవాడు, అజ్ఞానము అనే చీకటిలోనుండి జ్ఞానము అనే వెలుగులోకి నడిపించేవాడు అని అర్థము.

ఆ గురువులు ఎలా ఉండాలి. అంటే గురువుల యొక్క క్వాలిఫికేషన్ గురించి ఇక్కడ చెప్పాడు పరమాత్మ. వారు జ్ఞానులు అయి ఉండాలి. అంటే జ్ఞానం సంపాదించి ఉండాలి. జ్ఞానం సపాదించాలంటే వారు వంశపరంపరగా జ్ఞానసముపార్జన చేసిన వారు అయి ఉండాలి. గురు సంప్రదాయం కలవారుగా ఉండాలి.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఇంకా వారు తత్వదర్శనులు అయి ఉండాలి. అంటే పరమాత్మ తత్వమును బాగా తెలుసుకొని ఉండాలి. తత్వదర్శికాకుండా, కేవలం తత్త్వదర్శి అని పేరుపెట్టుకొని, ఉపన్యాసములు ఇచ్చేవారు. వేదాలను వల్లించేవారు. వేదాంతము చెప్పే వారు గురువులు కాదు.తత్వదర్శనుడు అయి ఉండి, తాను తెలుసుకున్నదానిని,దర్శించిన దానిని తన శిష్యలకు అర్థం అయేటట్టు బోధించే వాడు మాత్రమే జ్ఞానబోధకు అర్హులు. వారినే బోధగురువులు అని అంటారు.

గురువుల గురించి చెప్పిన తరువాత ఆ గురువులను ఆశ్రయించిన శిష్యులు ఏ విధంగా ఉండాలి అనే విషయాన్ని ఇక్కడ వివరంగా చెప్పాడు కృష్ణుడు. శిష్యుడికి శాస్త్రములను గురించి తెలుసుకోవాలనే జిజ్ఞాన ఉండాలి. శ్రద్ధ ఉండాలి, నేర్చుకోవాలనే బలమైన కోరిక ఉండాలి. దానికి తగ్గట్టు గురుము పట్లు వివయం విధేయత కలిపి ఉండాలి గురువు దగ్గరకు పోయినపపుడుశిష్యుడు తనలో ఉన్న వినయమును, విధేయతను, శ్రద్ధను గురువు ముందు ప్రకటించాలి. అది ఎలాగంటే...మొదటిది ప్రణిపాతము. జ్ఞానము నేర్చుకోడానికి గురువు దగ్గరకు వెళ్లిన సాధకుడు ముందు గురువుగారికి సాష్టాంగ నమస్కారము చేయాలి. దానినే ప్రణివాతము అని అంటారు. గురువుకు సాష్టాంగ ననుస్కారము చేస్తున్నాడు అంటే సాధకుడు తనలో ఉన్న గర్వము, అహంకారము, దర్పము, అభిమానము అంతా విడిచిపెట్టినట్టు లెక్క, లేకపోతే గురువు గారి పాదములకు నమస్కరించడు.దేహాభిమానము ఉన్నంతవరకు విద్య రాదు.గురువు చెప్పినది తలతెక్కదు ఎందుకంటే "ఈ గురువుకు ఏం తెలుసు. నా కన్నా ఈయనకు బాగా తెలుసా" అని మనసులో అహంభావము, అభిమానము ఉంటే ఆ శిష్యడు ఏమీ నేర్చుకోలేడు. కాబట్టి సాధకుడికి వినయము ముఖ్యము. పోనీ నిలబడి దండంపెడితే చాలదా... నేల మీద సాష్టాంగ పడాలా.. అని కొందరు అనుకుంటారు.గురువుగారి పాదములను తాకడం వలన అహంకారము నశించి వినయం,శ్రద్ధ గురువుగారి మీద భక్తిపెరుగుతాయి.గురువు ఎప్పుడూ శిష్యుడు తనకు ఇలా నమస్కారం చెయ్యాలి అని అనుకోడు. శిష్యుడిలో ఉన్న వినయము, విధేయత,భక్తి,విశ్వాసము, గురువు మీద నమ్మకము ఈ సాష్టాంగ ప్రణామంతోనే తెలిసిపోతాయి. ఇంకా వివరంగా చెప్పాలంటే మానవుడు గొప్ప వాడు కావచ్చు,చక్రవర్తి కావచ్చు. గొప్ప అధికారి కావచ్చు.అపరిమితమైన అధికారాలు కలిగి ఉండవచ్చు కాని భగవంతుని ముందు, గురువుల ముందు, తత్వవేత్తల ముందు సామాన్యుడే. పరమాత్మ దృష్టిలో ఈ ప్రాపంచిక మైవ, వ్యావహారికమైన పదవులకు, హెూదాలకు విలువ లేదు. ఎందుకంటే ఇవన్నీ ఈ శరీరానికిచెందినవి. పైగా కొంత కాలానికి పరిమితం అయ్యాయి. ఈ శరీరం శాశ్వతంకాదు. ఈ పదవులు శాశ్వతం కాదు.. శాశ్వతమైన పరమాత్మ ముందు అశాశ్వతములైన పదవులకు హెూదాలకు విలువ లేదు. బహ్మ బలమే విజమైన బలము హెూదా, అధికారము అన్నీ.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఉదాహరణకు విశ్వామిత్రుడు తనకు ఎంతో బలగము, హెూదా, కీర్తి, పరాక్రమము ఉండి కూడా వశిష్టుని, బ్రహ్మ బలాన్ని గెలువలేకపోయాడు. తుదకు వశిష్టునికి సాష్టాంగ నమస్కారము చేసి ఆయనచేత బ్రహ్మర్షి అని పిలిపించుకున్నాడు.పూర్వ కాలంలోకూడా చక్రవర్తులు, రాజులు తమ తమ రాణులతో కలిసి వనములకు వెళ్లి అక్కడ ఉన్న మునులను దర్శించి వారికి ప్రణిపాతము చేసి వారి ఆశీర్వచనములను పొందారు అని వింటూ ఉంటాము. ఈ రోజుల్లో కూడా ధనవంతులు,వ్యాపారవేత్తలు,రాజకీయనాయకులు,ఉన్నత పదవులలో ఉన్న వారు రమణ మహర్షికి పరమాచార్యకు ప్రణిపాతము చేసిన సంఘటనలు ఉన్నాయి. కాబట్టి గురువుల ముందు గర్వమును అహంకారమును వదిలిపెట్టి ప్రణిపాతము చేయాలి.
ఇంక రెండవది పరిప్రశ్నేన. గురువుగారికి సాష్టాంగ దండ ప్రణామము చేసిన తరువాత తనలో ఉన్న జిజ్ఞాసను, తపనను ఎలా ప్రకటించాలి అంటే గురువు గారు ప్రసన్నుడిగా ఉండగా చూచి, ఆయనను తనలో ఉన్న సందేహములను గురించి ప్రశ్నించాలి. దానినే పరిప్రశ్న,కటువుగా కాకుండా, వాద ప్రతివాదముల రూపంలో కాకుండా, వితండ వాదంగా కాకుండా, సౌమ్యంగా, భక్తిభావంతో గురువుగారిని ప్రశ్నించాలి. తానే వేయబోయే ప్రశ్న గురువు గారిని అడగవచ్చునా అని ఒకటికి రెండుసార్లు అలోచించి అప్పుడు అడగాలి. అయన ఇచ్చిన సమాధానములను భక్తితో అర్థం చేసుకోవాలి. అంతే కానీ "నీకేం తెలుసు నీ కన్నా నాకే బాగా తెలుసు" అనే భావన మనసులో రానీయకూడదు.


మూడవది.. సేవయా.. అంటే గురువుకుసేవ చేయాలి. అది ఈ రోజుల్లో సాధ్యం అయ్యేది కాదు. పూర్వము గురుకులములో ఉండే శిష్యులు గురువుకు సేవ, శిశ్రూష చేసే వాళ్లు., సేవ చేయడం అంటే గురువుకు దగ్గర అవడం.అప్పుడు గురువు గారికి నీ తత్వము,నీ స్వభావము అర్థం అవుతుంది నీకు ఎలా చెబితే అర్థం అవుతుందో గురువు గారికి అర్థం అవుతుంది. అంతే కాకుండా, గురువుగారి అనుగ్రహము, కటాక్షము పొందాలంటే శుశ్రూష చేయాలి. గురువుగారి కటాక్షము లేనిదే ఆధ్యాత్మికంగా శిష్యుడు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేడు.కాబట్టి గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః గురుసాక్షాత్ పరబ్రహ్మ అని అన్నారు. గురు సేవ, దైవ సేవ రెండు ప్రతి మానవుడికి అవసరమే.కాబట్టి గురువు గారి వద్ద విద్య నేర్చుకోడానికి ప్రణిపాతము, సేవ, పరిప్రశ్న గురించి పరమాత్మ ఈ శ్లోకంలో వివలంచాడు.

మరి గురువు బాధ్య త ఏమిటి. గురువు శిష్యునికి ఏమి ఉపదేశించాలి అని అంటే ఉపదేక్ష్యన్తి అంటే గురువు శిష్యునికి జ్ఞానమును ఉపదేశిస్తాడు. అజ్ఞానము అనే అంధకారంలో ఉన్న వాడిని జ్ఞానము అనే వెలుగులోకి తీసుకొని వెళతాడు.

అమరనధ్ అమర్

(అడిగాడు కదా అని తనకు తెలిసీ తెలియని విషయంలు అన్నీ చెప్పి, శిష్యుడిని మరింత అంధకారంలోకి నెట్టకుడదు) ఏది సత్యము ఏది అసత్యము ఏది శాశ్వతము ఏది అశాశ్వతము అనే విషయాన్ని ఉపదేశిస్తాడు. గురువు గారు ఉపదేశించిన జ్ఞానమును శ్రద్ధాభక్తులతో విని, ఆకళింపుచేసుకొని, ఆచరించడం శిష్యుడి కర్తవ్యము. ఈ మొత్తం ప్రక్రికయను జ్ఞానయజ్ఞము అని అంటారు.

ఇక్కడ ఒక విషయం మనం గమనించాలి. ముందు శ్లోకాలలో అర్జునుడు కృష్ణునితో కృష్ణా నాకు ఏమీ తోచడం లేదు. నా బుద్ధి పనిచేయడం లేదు. నన్ను నీ శిష్యునిగా స్వీకరించి నాకు జ్ఞానమును ఉపదేశించు అని అడిగాడు. అప్పుడు కృష్ణుడు అర్జునుడికి జ్ఞాన కర్మయోగముల గురించి చెప్పి ఇంకా పైవిధంగా ఉన్నాడు. అర్జునా! సాధకుడు మంచి గురువు వద్దకు పోయి ఆయనకు ప్రణిపాతము చేసి ఆయనకు సేవ చేసి జ్ఞానమును పొందాలి అని అన్నాడు. అంటే జ్ఞానము కేవలము గురు-శిష్యపరంపరగావస్తుందేకానీ, స్వంతంగా శాస్త్రములను అధ్యయనం చేయడం వలన రాదు అని చెప్పాడు కృష్ణుడు.





www.sanatanadharm.com

సనాతన ధర్మ గ్రంథాలను ప్రతి ఒక్కరికి చేరువ చేసేందుకు అమర్నాథ్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ప్రారంభించడం జరిగింది. ఇందులో హిందూ ధర్మానికి చెందిన అన్ని గ్రంథాల సమాచారం ఉంటుంది. మన గ్రంథాల్లోని ప్రతి విషయాన్నీ విపులంగా వివరిస్తూ.. అందరికి అర్థమయ్యే విధంగా తయారు చేయడం జరిగింది. అనేక గ్రంథాలను చదివి.. అందరికి అర్థమయ్యే రీతిలో దీనిని రాయడం జరిగింది. మీరందరు ఆదరిస్తారని, ఆశిస్తున్న ఇట్లు మీ అమర్నాథ్ అమర్ .........

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



**35.. యజ్ఞాత్వా న పునర్మోహమేవం యాస్యసి పాణ్డవ|**
**యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి||**

అర్జునుడు ఒక విధమైన మోహంలో, భ్రమలో ఉన్నాడు. వీళ్లంతా నా వాళ్లు వీళ్లందరినీ నేను ఎలా చంపాలి అనే మోహంలో ఉన్నాడు. కాబట్టి అర్జునుడు తెలుసుకోదగిన జ్ఞానం గురించి చెబుతున్నాడు పరమాత్మ. ఏది నీవు తెలుసుకుంటే, మరలా ఇటువంటి మోహంలో పడవో, ఏది తెలుసుకుంటే అన్ని ప్రాణులలో ఉన్న ఆత్మను నీలో నాలో చూడగలవో, అట్టి జ్ఞానమును మంచి గురువుకు శిశ్రూష చేసి తెలుసుకో అని ఉచిత సలహా ఇస్తున్నాడు.

పరమాత్మ ఇక్కడ జ్ఞానము వలన కలిగే లాభాలను వివరిస్తున్నాడు. మొదటిది జ్ఞానం కలిగి నందు వలన అప్పటి వరకు ఉన్న మోహం పోతుంది. సమస్త ప్రాణి కోటిని తనలో చూడగలడు. అంటే సమత్వభావన కలుగుతుంది. భేదభావన ఉండదు. నువ్వు నేను అనే భావన అంతరిస్తుంది. మనకు చూడటానికి కళ్లు ఉన్నాయి. ఎందుకు? చూచి నడవడానికి, గోతిలో పడకుండా ఉండటానికి, అలాగే జ్ఞానం ఉన్న దానికి లక్షణం మోహంలో పడకుండా ఉండటానికి. ఈ ప్రాపంచిక విషయములు, విషయ వాంఛలు అన్నీ అసత్యములు.ఒక్క ఆత్మయే సత్యము.ఇదే ప్రాథమిక జ్ఞానము. ఇటువంటి జ్ఞానము కలవాడు ప్రాపంచిక వస్తువులను చూచి వాటి మోహంలో పడి ఇవన్నీ నావి ఇవి లేకపోతే నేను బతకలేను, వీటిని నేను ఎలాగైనా పొందాలి, అని అనుకోవడం మోహం మామిడి కాయ మొదట వగరుగా ఉంటుంది. తరువాత పులుపుగా ఉంటుంది. బాగాపండిన తరువాత తియ్యగా ఉంటుంది. మామిడి పండు పూర్తిగా పండిన తరువాత, పూర్వపు వగరు, పులుపు మాయం అవుతాయి. అలాగే జ్ఞానంకలిగిన దానికి లక్షణం అజ్ఞానం, అవివేకం పోవాలి. ఈ ప్రపంచం అంతా మాయ అని తెలుసుకోవాలి. ప్రాపంచిక విషయములను వదిలిపెట్టి చిత్తమును పరమాత్మవైపు మళ్లించాలి. ఇప్పటి వరకు అర్జునుడు వీరంతా నా వాళ్లు, వీలని ఎలా చంపడం అని అనుకుంటూ తన కర్తవ్యమును మరిచిపోయాడు. వీరు వేరు, వీరి ఆత్మలు వేరు. వీరి శరీరాలు మాత్రమే చంపబడుతున్నాయి కాని వీరి ఆత్మలు కాదు అనే జ్ఞానాన్నిపొందమంటున్నాడు కృష్ణుడు.

ఈ కాలంలో కూడా చాలా మంది మేము జ్ఞానులము మీ కంతా జ్ఞాన బోధ చేస్తాము అను అంటుంటారు. అటువంటి వారు కూడా ప్రాపంచిక విషయములలో మునిగి తేలుతుంటారు అటునంటి వారి జ్ఞానము ఒకరికి చెప్పడానికే కానీ వారు ఆచరించడానికి కాదు. దానినే దాంబిక జ్ఞానము, మిడి మిడి జ్ఞానము అంటారు. వారు జ్ఞానులు కారు అజ్ఞానులు అని భగవంతుడు చెబుతున్నాడు. శుష్క వేదాంతములు వల్లించేవారు జ్ఞానులు ఎన్నటికీ కాలేరు. వారి వేదాంతము ఉపన్యాసములకే పరిమితము. కాబట్టి జ్ఞానులు అనిపిలిపించుకొనే వాళ్లు ముందు తాము చెప్పే వేదాంతాన్ని అర్థం చేసుకొని, ఆచరించి తరువాత ఇతరులకు బోధించాలి.

అమరనాధ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



భగవద్గీత ఎక్కువగా ఆచరణకే ప్రాధాన్యం ఇచ్చింది. కేవలం శాస్త్రజ్ఞానమునకు కాదు. కాబట్టి జ్ఞానము కొరకు సాధన చేసి జ్ఞాని అయిన వాడు ముందు కామమును, క్రోధమును, లోభమును జయించాలి. ఆత్మగురించిన జ్ఞానమును పొందాలి. ఒకరికి చెప్పేముందు తనకు తాను ఆత్మశోధన చేసుకోవాలి. తనలో ఇంకా ఏమైనా లోపాలు ఉంటే వాటిని వెంటనే నిర్మూలించాలి. అప్పుడే అతడు జ్ఞాని అవుతాడు.

జ్ఞాని అయ్యాడు అన్నదానికి లక్షణము ఏమిటంటే తనలో ఉన్న ఆత్మ, ఇతరులలో ఉన్న ఆత్మ ఒకటే అని తెలుసుకోవడం అందరూ సమానమే అని తెలుసుకోవడం. సమత్వభావన కలిగి ఉండటం. నేను వేరు నీవు వేరు నాకంతా తెలుసు నీకేమీ తెలియదు అని అనుకున్నంత వరకు ఎవరూ జ్ఞానికాలేరు. అంతే కాకుండా ఈ సమస్త జగత్తును జ్ఞాని తనలో చూడగలడు మనస్సును ఆత్మ యందు లీనం చేయగలడు. ఆత్మానందాన్నిపొందగలడు. అతడే జ్ఞాని. జ్ఞాని యొక్క తరువాతి లక్షణము భగవంతుని తనలో ఆపాదించుకోవడం, తనలో దైవత్మమును ఆపాదించుకోగలగడం. నేనే భగవంతుడు భగవంతుడే నేను అనే తాదాత్మ్య స్థితికి రావడం. అంటే నేను భగవంతుడిని అందరూ నన్నే పూజించండి" అని అహంకరించడం కాదు. తనలో ఆత్మ ఉంది. ఆత్మ వేరు శరీరం వేరు. నాలో ఉన్న ఆత్మ ఆ పరమాత్మ అంశయే అనే జ్ఞానము కలగాలి కానీ అహంకారము కాదు. అంటే ద్వైత భావన వదిలిపెట్టి అద్వైత భావన పెంపొందించుకోవాలి. ఆ భావన గలిగిన వాడే గురువు.

ఈ శోకంలో మోహము అనే పదం వాడారు. మోహము అంటే రెండు విషయముల గురించి సందిగ్ధత. ఏది చెయ్యాలో ఏది చెయ్యకూడదో తెలియని తనము. "అదీ కుదరదు, అమ్మో! ఇది కూడా కుదరదు మరి ఎలాగ?" అనే వ్యాకులత. దీనినే మోహము అంటారు. ఇది ప్రతి మానవుని జీవితంలో అనునిత్యము కలుగుతూ ఉంటుంది. ఆ కారణంగా మనం మన నిర్ణయాలను తొందరగా తీసుకోలేము. దాటవేస్తుంటాము. నాన బెడతాము. దానితో సమస్య జటిలం అవుతుంది. ఎందుకంటే కాలం మనకోసం ఆగదు కాబట్టి. కాబట్టి తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకోవడం మానన కర్తవ్యం చాలా మంది తప్పునిర్ణయాలు తీసుకొని జీవితాలను కష్టాలపాలు చేసుకుంటూ ఉంటారు. ఎందుకంటే సరైన నిర్ణయం తీసుకోడానికి అవసరమైన వివేకము,జ్ఞానము,అవగాహన లేకపోవడం వలన.

కాబట్టి ప్రతి మానవుడు ముందు వివేకము, జ్ఞానము, బుద్ధి, విచక్షణా శక్తిని పెంపొందించుకోవాలి. కొంత మందికి ఇవన్నీ ఉన్నా పొరపాట్లు చేస్తుంటారు. అదే అర్జునుడు చేస్తున్నాడు. మనం ఉన్నదాన్ని ఉన్నట్టు దాని స్వస్వరూపంతో చూడగలగాలి కానీ మోహంతో కాదు. అప్పుడు ఎటువంటి పొరపాటు నిర్ణయాలకు అవకాశం లేదు.శరీరం వేరు,ఆత్మ వేరు అని కాకుండా, అంటారు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



**36. అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః |**
**సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి || ||**

ఈ శ్లోకంలో పరమాత్మ ఒక ఊహాజనితమైన విశ్లేషణ చేస్తున్నాడు. అర్జునా! ఒక వేళ నీవు యుద్ధము చేసి వీళ్లందరినీ చంపి, అంతులేని పాపము మూటగట్టుకొని, తద్వారా జరగబోయే వర్ణసంకరమునకు బాధ్యుడవయి, ఈ లోకంలో ఉన్న పాపాత్ములందరి కంటే ఎక్కువ పాపం చేస్తాను అని నీవు అనుకుంటే కూడా, నీవు పైన చెప్పబడిన జ్ఞానం సంపాదిస్తే,జ్ఞానము అనే తెప్పసాయంతో ఈ పాప సముద్రాన్ని దాటగలవు. అలాగే నీ పాపము కూడా ఒక్క క్షణంలో పటాపంచలవుతుంది. అని అభయం ఇచ్చాడు. అందుకి పై శ్లోకంలో యుద్ధం అయిన తరువాత మంచి గురువును చూచి ఆయన వద్ద జ్ఞానమును సంపాదించు అని బోధిం చాడు. అంటే ఇంత చెప్పినా అర్జునుడికి జ్ఞానం తలకెక్కలేదు అని వ్యంగ్యంగా అంటున్నట్టు ఉంది. ఈ శ్లోకమును అర్జునుడి పరంగా కాకుండా మానవుల పరంగా కూడా అర్ధం చేసుకోవచ్చుఎలాగంటే... మానవుడు కర్మలు చేయడం, అందులో పాప కర్మలు చేయడం, పాపాలు మూటగట్టుకోవడం సర్వసాధారణం. కాబట్టి మానవుడు పాపాలు చేసినా కూడా గురువు గారి దగ్గర శిష్యరికం చేసి జ్ఞానమును పొందితే ఆ పాపాలు అన్నీ పోతాయి అని భావన. ఈ శ్లోకంలో కృష్ణుడు చెప్పతలచుకున్నది ఏమిటంటే ఎన్ని మహాపాపములు చేసినప్పటికినీ జ్ఞానం సంపాదిస్తే ఆ పాపాలన్నీ హరించి పోతాయి. అంటే ముందు పాపాలు చేసి తరువాత వాటిని పోగొట్టుకోమని కాదు. ముందు జన్మలో కానీ, ఈ జన్మలో కానీ తెలిసీ తెలియకుండా, అజ్ఞానం చేత, ఏమైనా పాపాలు చేసి ఉంటే, గురువు ఉపదేశమువలన అజ్ఞానము నుండి జ్ఞానము లోకి అనగా చీకటి లో నుండి వెలుగులోకి ప్రవేశించి, ఆ జ్ఞానముతో గత జన్మలోవి కానీ ఈ జన్మలోవి కానీ చేసిన పాపములను పోగొట్టుకొనే అవకాశము ఉంది. జ్ఞానము అంతగొప్పది అని చెప్పడమే ఈ శ్లోకము ఉద్దేశ్యము కానీ పాపములు చేయడానికి లైసెన్సు ఇచ్చినట్టు కాదు. నమద్రం ఎంత విశాలంగా ఉ న్నాదానిని దాటడానికి చిన్న పడవ చాలు అంతే కానీ సముద్రం అంత పడవ అక్కరలేదు. అలాగే మనం చేసిన పాపము ఎంత పెద్దదైనా దానిని ఇసుమంత జ్ఞానముతో ఆ పాపసముద్రమును దాటవచ్చు . అందుకనే ఈ శ్లోకంలో సంతరిష్మసి అనే మాట వాడారు. అంటే పాపము అనే సముద్రమును జ్ఞానము అనే తెప్పతో చక్కగా దాటగలవు అని అర్థం.

ఇంకా కొంతమంది ఒక దురభిప్రాయములో ఉంటారు పాపం చేసిన వాళ్లు వేదములు చదువరాదు. అసలు తాకనేకూడదు. ఓంకారము పలుకకూడదు. గీతను చదవకూడదు అనే ఆంక్షలు పెడుతుంటారు. అది శుద్ధ తప్పు. ఈ శ్లోకం ప్రకారము ఎంత గొప్ప పాపి అయినా జ్ఞానము సంపాదించడానికి అర్హుడు అని ఉంది. జ్ఞానము రావాలంటే పురాణములు శాస్త్రములు చదవాలి.కాబట్టి పాపులు కూడా అన్నీ చదవవచ్చు. ఏదోషము లేదు. బాగా

అమరనాధ అమర్



# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము

ఆరోగ్యంగా ఉన్న వాడికి మందు అక్కరలేదు. రోగికే మందు కావాలి. అలాగే పాపము చేసిన వాడికే దానిని పోగొట్టుకోవడానికి జ్ఞానం కావాలి. వాడే వేదములు శాస్త్రములు చదవాలి. కాబట్టి పాపాత్ములు కానీ పుణ్యాత్ములు కానీ, ఎవరైనా కానీ ఆత్మ జ్ఞానము పొందడానికి అర్హులు.

**37.** యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున |
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా || ||

బాగుగా మండుతున్న అగ్గి తనలో వేసిన కట్టెలను ఏ విధంగా భస్మం చేస్తుందో, అలాగే జ్ఞానము అనే అగ్నిసర్వ కర్మలను భస్మము చేస్తుంది. ఈ శ్లోకములో జ్ఞానము అంటే అగ్నిఅని అన్నారు జ్ఞానమును అగ్నితో పోల్చారు. అగ్ని ఎలా అయితే కట్టెలను కాల్చి బుడిద చేస్తుందో అలాగే, జ్ఞానము కుడా కర్మలను కాలుస్తుంది అని అన్నారు. ఇంతకు ముందు మనం చేసిన పాపములు ఎలా నాశనం అవుతాయో చెప్పబడింది. ఇప్పుడు ఈ జన్మలో మనం చేసిన కర్మలు ఎలా నాశనం అవుతాయో చెబుతున్నాడు పరమాత్మ.

మనం దుఃఖములో ఉన్నాము. ఆ దుఃఖము పోవాలంటే జన్మ రాకూడదు. జన్మ రాకూడదు అంటే కర్మలు, కర్మబంధనములు ఉండకూదు. కర్మబంధనములు ఉండకూడదు అంటే జ్ఞానం కలగాలి. ఆ జ్ఞానం అనే అగ్నిలో వేసి కర్మలను,కర్మబంధనములను కాల్చివేయవచ్చు. ఆ అగ్ని కూడా ఎటువంటిది అంటే సమిద్ధోగ్ని అంటే బాగా మండుచున్న అగ్ని, అంటే నివురు గప్పిన నిప్పు కాదు. జ్ఞానము కూడా మానవునిలో ఆ మాదిరి ప్రజ్వరిల్లుతూ ఉండాలి.
ఇంకొక పదం కూడా వాడారు సర్వ కర్మాణి అని. సకల కర్మలు, ఆ కర్మల వలన కలిగిన బంధనములు. అంటే మానవుడు ఎటువంటి కర్మచేసినా సరే ఆ కర్మల వలన కలిగే బుధనములను జ్ఞానము తొలగిస్తుంది జ్ఞానము అంటే ఏమిటి? ఆత్మతత్వమును తెలుసుకోవడం ప్రాపంచిక విషయములు అన్నీ అశాశ్వతములు అసత్యములు పరమాత్మ ఒక్కటే సత్యము. ఆ పరమాత్మ అందరి హృదయాలలో ఆత్మస్వరూపుడుగా వేలుగుతున్నాడు. కాబట్టి ప్రాపంచిక విషయములను వదిలిపెట్టి శాశ్వతుడు అయిన పరమాత్మలో మనసును లగ్నం చేయడం ఇదే అసలైన జ్ఞానము.

ఇంక కర్మలు మూడు రకాలు. 1. సంచిత కర్మ, 2.ప్రారబ్ద కర్మ, 3.ఆగామి కర్మ, ఒకసారి జ్ఞానం కలిగితే సంచిత కర్మ పూర్తిగా కాలి పోతుంది. అసలు మొలకెత్తదు.

SANATANA DHARMAM

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



రెండవది ఆగామి కర్మ. ఒక సారి జ్ఞానం కలిగితే ఆగామి కర్మలను మనం నివారించవచ్చు. ప్రారబ్ధ కర్మ జ్ఞానం కలిగే కొద్ది క్రమక్రమంగా క్షీణించి పోతుంది. ఈ ప్రారబ్ధ కర్మ జ్ఞానిని ఏమీ చేయలేదు. అంటే జ్ఞాని బయట ప్రపంచంలో ఏమిచేసినా అతనికి ఆ కర్మబంధనములు అంటవు. కాబట్టి ఈ జనన మరణ చక్రములో నుండి బయట పడదలచుకున్నవాడు ముందు కర్మయోగము తరువాత జ్ఞానయోగము అవలంబించి కర్మలను, ఆ కర్మల వలన కలిగే బంధనములను జ్ఞానము అనే అగ్నిలో దగ్ధం చేయాలి.

**38**. .న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే|
తత్స్వయం యోగసంసిద్ధ కాలేనాత్మని విన్దతి||

జ్ఞానం యొక్క విశిష్టతను గురించి ఇంకా వివరంగా చెబుతున్నాడు పరమాత్మ. ఈ ప్రపంచంలో పవిత్రమైన వస్తువులు ఎన్నో ఉన్నాయి కానీ జ్ఞానము వంటి పరమ పవిత్రమైనది మరొకటి లేదు. అన్నిటికంటే పరమ పవిత్రమైనది జ్ఞానము. మానవుని పవిత్రుడిని చేయడంలో జ్ఞానమును మించినది ఏదీ లేదు. మానవునిలో అజ్ఞానమును నిర్మూలించి ఆత్మానుభూతిని కలిగించేదే జ్ఞానము. అటువంటి జ్ఞానమును యోగసిద్ధిని పొందిన సాధకుడు కాలానుగుణంగా తనకు తానే స్వయంగా పొందుతున్నాడు.

మనకు కనిపించేది ఈ దేహము. దీనిని శుద్ధిచేయాలంటే గంగాస్నానము పవిత్ర జలాలలో స్నానము., పరిశభ్రుగాఉండటం, పూజలు వ్రతాలు చేయడం మొదలగునని చేస్తాము. కాని మనసుకు పట్టిన మకిలను వదల్చడానికి విహిత కర్మ ఆచరణ, ఉపాసన, ధ్యానము, యోగము జ్ఞానము ఇటువంటి సాధనములు ఎన్నో ఉన్నాయి. వాటి అన్నిటిలోకీ జ్ఞానము ముఖ్యమైనది. ఈ జ్ఞానము మన మనసులో ఉన్న అవిధ్యను తొలగిస్తుంది.
మరి ఈ జ్ఞానం ఎలా వస్తుందంటే కొనుక్కుంటే రాదు. స్వయమ్ అంటే ఎవరికి వారు సంపాదించుకోవాలి. జ్ఞానం కలగడానికి గురువు. ధైవము కేవలం తమ వంతు సాయం అందిస్తారు కానీ జ్ఞానం మాత్రం ఎవరికి వారు సంపాదించుకోవాలి. వచ్చిన జ్ఞానాన్ని అనుభవంలోకి తీసుకురావాలి. ఇవన్నీ ఎవరికి వారు చేసుకోవాలి. అందుకే స్వయమ్ అనే పదాన్ని వాడారు.

జ్ఞానం సంపాదించడానికి ముందు కర్మయోగమును చక్కగా అవలంబించాలి. నిష్కామ కర్మను అనుష్టించాలి. ఇంద్రియ నిగ్రహము పాటించాలి. చిత్తశుద్ధి కలగాలి. అప్పుడే జ్ఞానం సంపాదించడానికి అర్హుడు అవుతాడు. ఆ జ్ఞానం ఎక్కడపుడుతుంది అంటే ఎవడి హృదయంలో వాడికి జ్ఞానం పుడుతుంది. ఒకరి హృదయంలో పుట్టిన జ్ఞానము మరొకరికి పంచడం కుదరదు. ఎవడికి వాడే జ్ఞానం సంపాదించి అనుభవించాలి.

ఈ జ్ఞానం రావడానికి ఇంత సమయం అని లేదు. ఎంతో కాలం పట్టవచ్చు కొద్దికాలంలోనే రావచ్చు. చిత్తము ఎప్పుడు నిర్మలమై జ్ఞానం సంపాదించడానికి అనువుగా

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఉంటుందో అప్పుడే జ్ఞానోదయం అవుతుంది. అది వారు చేసే సాధనలను బట్టి, సాధనల తీవ్రతను బట్టి ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఇంత కాలము సాధన చేసాను. ఇంకా నాకు జ్ఞానం రాలేదే అని బాధ పడకూడదు. పయత్నం చేయాలి. ఎంతకాలమైనా వేచి ఉండాలి. ఓపికగా ఉండాలి. ఎవరి ప్రయత్నమును బట్టి వారికి ఎప్పుడో ఒకప్పుడు జ్ఞానోదయం అవుతుంది. కాయ పండాలంటే సమయం కావాలి. తల్లి గర్భంలో శిశువు తొమ్మిది నెలలు ఉంటేగానీ బయటకు రాడు ఇది అంతే మొక్క మాను కావడానికి ఎంతోకాలం పడుతుంది. కాబట్టి ఓర్పుతో, నిశ్చల మనస్సుతో నిష్కామకర్మలు చేస్తూ, ప్రాణాయామం లాంటి సాధనలుచేసి ఇంద్రియ, మనో నిగ్రహములను పాటిస్తే, హృదయం నిర్మలంగా ఉంచుకుంటే, జ్ఞనము తప్పకుండా కలుగుతుంది.

39. శ్రద్ధావాఁల్లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః |
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిమచిరేణాధిగచ్ఛతి || ||

శ్రద్ధకలవాడు, నిష్ఠ కలవాడు, ఇంద్రియములను అదుపులో ఉంచుకున్నవాడు జ్ఞానమును పొందుతున్నాడు. జ్ఞానము లభించిన తరువాత పరమ శాంతిని పొందుతున్నాడు. జ్ఞానము పొందడానికి ముఖ్యమైన మూడు లక్షణములను, ఆ జ్ఞానము పొందిన తరువాత కలిగే లాభమును వివరించాడు పరమాత్మ. మొదటిది శ్రద్ధ. ఏ కార్యం చేయాలన్నా శ్రద్ధ ముఖ్యము. ఒక్కజ్ఞానము సంపాదించడానికే కాదు
ఏ పని చేసినా శ్రద్ధతో చేయాలని మనం ఇదివరకే తెలుసుకున్నాము. ఏ కార్యము చేసినా శ్రద్ధతో చేస్తే ఫలితం చక్కగా వస్తుంది. పూజ చేసినా, విద్యాలయాలలో విద్యాభ్యాసం చేస్తున్నా, ఆఫీసులో పని చేసినా, వ్యాపారం చేస్తున్నా వృత్తిపని చేస్తున్నా, చిన్నది కానీ పెద్దది కానీ ఏ పనికి అయినా శ్రద్ధ ముఖ్యము. పైగా చేసే పని మీద నమ్మకము విశ్వాసము ఉండాలి. అంతే కానీ అయితే అవుతుంది లేకపోతే లేదు అనే నిర్లక్ష్యం పనికిరాదు. వస్తుందో రాదో అనే సందేహము కూడా ఉండకూడదు. తప్పక సిద్ధిస్తుంది అనే నమ్మకంతో చేసే పని పరిపూర్ణము అవుతుంది. కాబట్టి శ్రద్ధ అంటే కేవలం చేసే పని మీద కుతూహలము కాదు. నేను చేసే పని నాకు మేలు చేస్తుంది, నా ఉన్నతికి తోడ్పడుతుంది. నా భవిష్యత్తును ఉజ్వలంగా చేస్తుంది అనే నమ్మకము, విశ్వాసము కలిగి ఉండాలి. దానినే శ్రద్ధ అంటారు.

రెండవది... తత్పర: అంటే తదేకనిష్ట, ఏకాగ్రత, పట్టుదల. నిశ్చయాత్మక బుద్ధి. ఏ పని చేసినా త్రికరణ శుద్ధిగాచేయాలి. ఒకటి చెప్పి ఒకటి చేయడంవలన విరుద్ధ ఫలితాలు వస్తాయి ఎవరూ మనలను నమ్మరు. మనసు నిర్మలంగా ఉండాలి అప్పుడే ఏకాగ్రత కుదురుతుంది. కాబట్టి మానవులు ఏ పని చేపట్టినా ఏకాగ్రత ముఖ్యము. ఏకాగ్రతతో ఏ పని చేసినా అఖండమైన శక్తి లభిస్తుంది అనుకున్న లక్ష్యము సిద్ధిస్తుంది. కాబట్టి మనసును బయట ప్రపంచంలో ఉన్న విషయముల నుండి మరల్చి, ఆత్మవిచారణవైపు తిప్పితే, ఆత్మజ్ఞానము సిద్ధిస్తుంది.

అమరనాథ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



ఉదాహరణకు గీతాజ్ఞాన యజ్ఞమునకు వెళ్లాము. ఏదో చెప్పారు, విన్నాము అని కాకుండా, ఏకాగ్రతతో వినాలి. అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేయాలి. ఇంటికి పోయి విన్నదానిని మననం చేసుకోవాలి. మనసుకు పట్టేటట్టు చేసుకోవాలి. అవి ఆచరణయోగ్యము అవునో కాదో విచారించాలి. వీలైతే ఆచరించాలి. ఏమైనా సందేహాలు ఉంటే గురువులను అడిగి తీర్చుకోవాలి. ఇలా చెయ్యాలి కానీ, ఆయనేదో చెప్పాడు, మనం ఏదో విన్నాములే, ఇదేమన్నా మనకు వీలు అయ్యేదా ఏమన్నానా, అని అనుకుంటూ వెంటనే మరిచిపోకూడదు.

ప్రస్తుతానికి వస్తే విద్యార్థులు చాలా మందికి చదివే చదువు మీద నిష్ఠ ఉండదు. ఏకాగ్రత ఉండదు. ఎదురుగా టివి. పక్కనే సెల్ ఫోను.(పురాణ కాలాల్లో ఋషుల ఏకాగ్రతను భగ్నం చేయడానికి రంభ ఊర్వశి మొదలగు అప్సరసలను పంపేవాడని విన్నాము. ఈ రోజుల్లో మానవుల ఏకాగ్రతను భగ్నం చేయడానికి ఇందుడు స్మార్ట ఫోన్ ను కనిపెట్టి మన మీదికి వదిలాడు.) అందులో ఫేసుబుక్కు,వాట్స్ అప్ ఇన్నిటి మధ్య ఏకాగ్రత కుదిరే అవకాశం లేదు. అందుకని ఇవి అన్నీ పక్కన పెట్టి ఏకాగ్రతతో చదివితే పాసు, రాంకు ఖాయం. కాని ఈ రహస్యం తెలుసుకోలేక కృశ్చన్ బాంకుల మీద వేలకువేల ట్యూషన్లమీద ఆధారపడుతుంటారు. క్లాసురూములో చెప్పే పాఠం శ్రద్ధగా విని ఇంటికి రాగానే దానిని ఏకాగ్రతతో మననం చేస్తే, తెలియని విషయాలను మరునాడు టీచరును కానీ, లెక్చరరును గానీ అడిగి చెప్పించుకుంటే, అది మెదడులో శాశ్వతంగా రికార్డు అవుతుంది పరీక్షలలో ఎంతో సాయపడుతుంది. మీ గురువులకు మీకు ఇంకా ఇంకా బోధించాలనే ఉత్సుకత కలుగుతుంది. అందుకే అందరికీ నిష్ఠ, ఏకాగ్రత అవసరం.

మూడవది ఇంద్రియ నిగ్రహము. ఇంద్రియములు ఎల్లప్పుడూ బయట ప్రపంచంలో విహరిస్తుంటాయి. ప్రాపంచిక విషయములలో లీనం అయి ఉంటాయి. ఇంద్రియములు చూచిన వాటి గురించి మనసు ఆలోచిస్తుంది. అప్పుడు మనసులో కోరికలు పుడతాయి. ఆ కోరికలు తీరడానికి మరలా ప్రయత్నం మొదలవుతుంది. మనసు చంచలం అవుతుంది. అటువంటప్పుడు ఏకాగ్రత కుదరదు. కాబట్టి ఇంద్రియ నిగ్రహము చాలా ముఖ్యము. ఇంద్రియ నిగ్రహము లేకపోతే ఆత్మజ్ఞానము అలవడదు. సాధకుడికి ఇంద్రియములు ప్రబల శత్రువులు. వాటిని నిగ్రహిస్తేనే గానీ సాధకుడు ఆత్మజ్ఞానాన్ని పొందలేడు.

ఈ ప్రకారంగా శ్రద్ధ, తదేకనిష్ఠ ఇంద్రియనిగ్రహం అవలంబించి ఆత్మజ్ఞానము పొందితే కలిగే లాభం ఏమిటి అని ప్రశ్నించుకుంటే వచ్చేది ఒకటే సమాధానము. పరమశాంతి. ఈ రోజుల్లో మానవులకు లేనిది, కావాల్సింది అదే. ఎంత ధనం, భోగభాగ్యాలు, పదవులు ఉన్నా మానవునికి మనశ్శంతి కరువయింది. అటువంటి బారు ఆత్మ జ్ఞానంకోసం పయత్నించాలి పైవిధంగా పయత్నిస్తే ఆత్మను గురించిన జ్ఞానం కలుగుతుంది. ఆత్మజ్ఞానం లభించిన వెంటనే పరమశాంతి లభిస్తుంది. అందుకే ఆచిరేణ అనే పదం వాడారు, అంటే అచిరకాలంలోనే

అమరనాధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



పరమశాంతి లభిస్తుంది అని అర్థం. కాబట్టి బాహ్యప్రపంచంలో దొరికే వస్తువులతో కొంచెం సుఖం అనంతమైన దు:ఖం తప్ప మరేమీ దొరకదు. ఆత్మజ్ఞానం కలిగితే పరమశాంతి దొరుకుతుంది అని బోధించాడు పరమాత్మ.

**40. అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి |**
**నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః || ||**

సామాన్య జ్ఞానం(కామన్ సెన్స్) లేని వాడు అంటే విచక్షణా జ్ఞానం లేనివాడు చేసే పని మీద శ్రద్ధ, విశ్వాసము లేని వాడు, ఎల్లప్పుడూ ప్రతి దానినీ సందేహించేవాడు, ఎన్నటికీ బాగుపడడు. ఎల్లప్పుడూ ఏదో ఒకసందేహముతో సతమతమౌతూ ఉండేవాడు ఈ లోకంలో కానీ, పరలోకంలో కానీ సుఖాన్ని పొందలేడు. ఇటువంటి వాడికి గురువు మీద శాస్త్రము మీదా నమ్మకం ఉండదు. ఎవరి మీదా విశ్వాసం ఉంచడు. కాబట్టి అజ్ఞానికి, శ్రద్ధలేని వాడికీ, ముఖ్యంగా సందేహజీవికి ఎక్కడా సుఖం లభించదు.మనకు తెలియనపుడు ఏదో ఒకటి నమ్మలి. దాని మీద విశ్వాసం ఉంచాలి. పూర్వపు
మహాఋషులు, మునులు, ఎంతో ఆలోచించి, దర్శించి, శాస్త్రజ్ఞానమును మనకు అందించారు. మనకు ఉన్న మిడి మిడి జ్ఞానంతో అవి అన్నీ తప్పు అనడం సరికాదు. మానవులకు ఉన్న ఒకే ఒక జాడ్యం అల్లా."వాడికి తెలియదు. వాడికి తెలియదు అన్న విషయం వాడికి తెలియదు" అంటే అంతా నాకు తెలుసు అనుకుంటాడు. అదే అజ్ఞానం. తెలియకపోతే తెలుసుకోవాలి. గురువును ఆశ్రయించాలి. తన సందేహాలు తీర్చుకోవాలి. అంతే కానీ ఏమీ తెలుసుకోకుండా అంతా నాకు తెలుసు అని అనుకోవడం అవివేకము. పైగా అటువంటి వాడు ప్రతిదానినీ సందేహిస్తాడు. ఇది ఇలా ఎందుకుంది. అలా ఎందుకు ఉండకూడదు. ఇది నిజంగా జరిగిందా లేక పుక్కిటి పురాణమా! జరిగితే ఇలానే ఎందుకు జరిగింది. అలా ఎందుకుజరగకూడదు. వేదాలు ఉపనిషత్తులు ఎవరు రాసారు? వాళ్లు మగాళ్లు కాబట్టి వారికి అనుకూలంగా రాసుకొని ఉంటారు. గీతను కృష్ణుడు చెప్పాడా? 700 శ్లోకాలు యుద్ధభూమిలో ఎలా చెప్పగలడు? అసలు భారత యుద్ధం జరిగిందా! ఇలా అనునిత్యమూ ఏదో ఒక పనికిమాలిన సుందేహంతో బాధపడుతుంటాడు. అటువంటి వాడికి సుఖమూ, శాంతి అనేదే దొరకదు.

వేదాలలో గానీ, శాస్త్రాలలోగానీ, గీతలో గానీ మనకు ఉపయోగించేవాటిని తీసుకొని, చదివి, అర్థం కాకపోతే గురువు బోధిస్తే విని, విన్నదాన్ని అర్థం చేసుకొని,మననం చేసుకొని, అనుసరించాలి, ఆచరించాలి గానీ అనునిత్యం సందేహాలతో బాధపడితే వాడికి ఈ లోకంలోనే కాదు పరలోకంలో కూడా సుఖం లభించదు అని పరమాత్మ బోధించాడు.

**41. యోగసంన్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ |**
**ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ || ||**

నిష్కాను కర్మయోగమును అవలంబించి, తాను చేసిన కర్మల యొక్క ఫలములను

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



వదిలిపెట్టిన వాడిని, తాను సంపాదించుకున్న జ్ఞానముచేత తన సందేహములను అన్నిటినీ పోగొట్టుకున్నవాడినీ, ఆత్మజ్ఞానము కలిగిన వాడిని, అతడు ఏ కర్మలు చేసినా ఆ కర్మలు అతనిని బంధించవు.

మనం ఏ కర్మలు చేసినా ఆ కర్మఫలములు మనలను బంధింపకుండా ఉండాలంటే ముందు మనం నిష్కామంగా కర్మలు చేయాలి. కర్మలు చేసిన తరువాత, ఆ కర్మఫలములను పగమాత్మకు అర్పించాలి. సర్వం భరవదార్పణ చేయాలి. అప్పుడు ఆ కర్మలు మనలను బంధించలేవు. అలాగే శాస్త్రములు చదివి జ్ఞానము కలిగి నందువలన మనలో ఉన్న సంశయములు అన్నీ తొలగి పోతాయి.

మనసు నిర్మలంగా ఉంటుంది. ఏ పని చేసినా ఒక తపస్సులాగా చేస్తాడు. ఏకాగ్రతతో చేస్తాడు. ఎటువంటి అలసత్వము చూపడు. ఈ రెండు పనులు చేస్తే మనసు ఆత్మయందు లగ్నం అవుతుంది. అతనికి ఎటువంటి సంగము అంటే కలపడం ఉండదు. ప్రాపంచిక విషయములకు అతడు ఆకర్షితుడు కాదు. ఏదీ కావాలని కోరుకోడు. తనకు లభించిన దానితో, తనకు ఉన్నదానితో తృప్తి పడతాడు. లేని దాని కొరకు ఆరాటపడడు ఈ దేహము మీద అభిమానము, అహంకారము. వదిలిపెడతాడు. నేను వేరు ఈ దేహము వేరు అనే స్థితికి చేరుకుంటాడు.

కర్మబంధము అనేది కేవలం కర్మలు చేస్తే రాదు. కర్మఫలముల యందు ఆసక్తి కలిగి ఉండటం, ఈ కర్మ నేను చేస్తున్నాను, దీని ఫలితం నాకు రావాలి అనే కర్తృత్వ బావన కలిగి ఉండటం, చేసే కర్మల యందు విపరీతమైన ఆసక్తి, సంగము అంటే కలపడ కలిగి ఉండటం...వీటి వలన బంధనములు కలుగుతాయి. ఆత్మజ్ఞానము కల వాడికి ఇవేమీ ఉండవు. ఆత్మజ్జనము అంటే ఆత్మ స్వరూపాన్ని తెలుసుకోవడం ఆత్మనిత్యము, శరీరము అనిత్యము. నేను ఆత్మనే కానీ ఈ శరీరాన్ని కాదు అని తెలుసుకోవడం. నేను ఈ మనస్సు, బుద్ధి, శరీరాలతో చేసే అన్ని పనులకు కేవలం సాక్షిని మాత్రమే. ఈ కర్మలములతో నాకు సంబంధము లేదు. సుఖము దుఃఖము వస్తుంటాయి పోతుంటాయి. వాటిని నేను అనుభవించను. దీనినే ఆత్మజ్ఞానం అంటారు. ఇటువంటి అత్మజ్ఞానం కలవాడికి ఏ కర్మచేసినా ఎటువంటి బంధనము కలుగదు. అజ్ఞనములో ఉన్నంత వరకు సందేహములు తప్పవు. ఒకసారి జ్ఞానం కలిగిందంటే అన్ని సంశయములు తొలగిపోతాయి. తరువాత ఆత్మవన్తం అని కూడా అన్నారు. ఆత్మవస్తం అంటే ఎల్లప్పుడూ జాగరూకతతో ఉండటం, అది ఆధ్యాత్మిక విషయం అన్నా కానీ, ప్రాపంచిక విషయం అన్నా కానీ చేసే పని మీద ఏమరుపాటు, అలసత్వం ఉండకూడదు. నిరంతరం మేలుకునే ఉండాలి. అప్పుడే అనవసరమైన విషయాలు మన మనసులోకి చొరబడవు. కాబట్టి మనం అందరం అజ్ఞానాన్ని వదిలిపెట్టి, ఆత్మజ్ఞానం సంపాదించి, అన్ని సంశయములు పోగొట్టుకొని, ఎల్లప్పుడూ జాగరూకతతో ఉంటూ, మనం చేసిన కర్మఫలములు అన్నీ పరమాత్మకు అర్పిస్తే. మనకు ఆ కర్మబంధనములు అంటవు.

అమరనధ్ అమర్

# శ్రీమద్భగవద్గీత
# నాలుగవ అధ్యాయము
# జ్ఞాన యోగము



**42. తస్మాదజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః |**
**ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత || ||**

ఓ అర్జునా! నీలో అజ్ఞానం ఉంది. ఆ అజ్ఞానం నీ మనసులో అనేక సందేహములను లేవదీస్తూ ఉంది. ముందు నీలో ఉన్న అజ్ఞానాన్ని వదిలిపెట్టు. జ్ఞానం అనే కత్తితో నీలో చెలరేగే సందేహములను నరికెయ్యి, అలా నిరుత్సాహంగా కూలబడకు.
లే. ఆయుధం పట్టు. నీవు క్షత్రియుడవు క్షత్రియ ధర్మం అయిన యుద్ధం చెయ్యి, నీవు చేసే కర్మ అంటే యుద్ధము నిష్కామంగా ఆచరించు నీకు ఏ బంధనములు అంటవు. ఇదీ పరమాత్మ బోధ.
ఈ శ్లోకంలో కొన్ని పదాలు వాడారు. "అజ్ఞానసద్భూతమ్" అంటే అజ్ఞానము వలన పుట్టినవి. సంశయములు, మోహము, మొదలైనవి అజ్ఞానం నుండి పుడతాయి. మనలో ఉన్న సకల దుర్గుణములు, అనుమానాలు, దుష్టసంకల్పాలకు మూలము మనలో ఉన్న అజ్ఞానమే. అజ్ఞానము అంటే ప్రతిదానినీ దాని వాస్తవిక స్వరూపంతో కాకుండా మనం అనుకున్నట్టు మనకు అనుకూలంగా అర్థం చేసుకోవడం. అన్నీ మనకు అనుకూలం అవుతాయని భ్రమపడటం. అన్నీ మనకే కావాలని అనుకోవడం .అన్నిటికీ నేనే మూలం నావలననే జరుగుతున్నాయి అని భావించడం.

జ్ఞానాసినా" అంటే మనలో ఉన్న అజ్ఞానాన్ని జ్ఞానము అనే కత్తితో నరికెయ్యాలి. అంటే జ్ఞానము కత్తి వంటిది. అది అజ్ఞానాన్ని కోసేస్తుంది .చీకటి పోవాలంటే వెలుగు రావాలి. అజ్ఞానం పోవాలంటే జ్ఞానము అనే కత్తి కావాలి.

'హృత్థ్యమ్' అంటే ఈ అజ్ఞానము, అనుమానాలు, మోహము ఇవన్నీ ఉండే స్థావరము ఎక్కడో కాదు మనహృదయమే దానినే మనను, చిత్తము అని కూడాఅంటారు. మన శత్రువులు ఎక్కడో లేరు మనలోనే ఉన్నారు అని అర్థం చేసుకోవాలి. మనం చేసే పొరపాట్లకు ఇతరులను నిందించే కంటే మనకు మనం ఆత్మవిమర్శ చేసుకోవాలి. హృదయములో తిష్టవేసుకొని ఉన్న అజ్ఞానాన్ని అనుమానాలని మనమే నివృత్తి చేసుకోవాలి కానీ మరొకరు నివృత్తి చేయలేరు. ఎలాగంటే మన నెత్తమీద బరువును మరొకరు దించగలరు. మన అప్పు మరొకరు తీర్చగలగు. కాని మన కడుపులో ఉన్న ఆకలిని మనమే తీర్చకోవాలి. మరొకరు తింటే మన ఆకలి తీరదు. అలాగే మన హృదయంలో ఉన్న అజ్ఞానాన్ని అనుమానాలని మనమే నివృత్తి చేసుకోవాలి దానికి జ్ఞానం సంపాదించాలి.

ఆ జ్ఞానాన్ని సంపాదించడానికి "యోగమాతిష్ట" అంటే యోగమును ఆచరించాలి. అంటే నిష్కామ కర్మ యోగమును అవలంబించాలి. మనలో ఉన్న అజ్ఞానం, సందేహములు పోవడానికీ, జ్ఞానం రావడానికీ, అవసరమైనది నిష్కామ కర్మయోగము. ఎటువంటి సంగము అంటే కలపడం లేకుండా, నిస్వార్థంగా, కర్తృత్వభావన లేకుండా, ఏకాగ్రచిత్తంతో కర్మలు చేయడం. వీటిని ఆచరిస్తే ఎటువంటి కర్మబంధనములు అంటవు.

అమరనధ్ అమర్

SANATANA DHARMAM

అందుకే ఓ అర్జునా! నేను యుద్ధం చేస్తే నా చేతుల్లో వీళ్లంతా మరణిస్తారు. వర్ణ సంకరం అవుతుంది. ఆ పాపం నేను భరించలేను. అందుకని నేను యుద్ధం చేయను సన్యాసం తీసుకుంటాను, భిక్షాటన చేసి జీవిస్తాను, ఈ రక్తపు కూడు తినలేను అనే పనికిమాలిన మాటలు కట్టిపెట్టి 'ఉత్తిష్ఠ" అంటే లే. ఆయుధం పట్టు. నిష్కామంగా, కర్తృత్వభావన లేకుండా యుద్ధం చెయ్యి ఫలితాన్ని పరమాతమకు వదిలిపెట్టు అని ప్రబోధించాడు కృష్ణుడు. అయినా అర్జునుడిలో ఏమీ చలనం కలగలేదు. అందుకే పరమాత్మ తన బోధను కొనసాగించాడు.

ఉపనిషత్తులయొక్క, బ్రహ్మవిద్యయొక్క,
యోగశాస్త్రము యొక్క సారమయిన భగవద్గీతలో,
జ్ఞాన యోగము అను నాలుగన అధ్యాయను సంపూర్ణము.
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్








Editing
C. AMARANATH AMAR
AMR
సవరణ
అమరనాథ్ అమర్

www.sanatanadharm.com

సనాతన ధర్మ గ్రంథాలను ప్రతి ఒక్కరికి చేరువ చేసేందుకు అమర్నాథ్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ప్రారంభించడం జరిగింది. ఇందులో హిందూ ధర్మానికి చెందిన అన్ని గ్రంథాల సమాచారం ఉంటుంది. మన గ్రంథాల్లోని ప్రతి విషయాన్నీ విపులంగా వివరిస్తూ.. అందరికి అర్ధమయ్యే విధంగా తయారు చేయడం జరిగింది. అనేక గ్రంథాలను చదివి.. అందరికి అర్ధమయ్యే రీతిలో దీనిని రాయడం జరిగింది. మీరందరు ఆదరిస్తారని, ఆశిస్తున్న ఇట్లు మీ అమర్నాథ్ అమర్ ........

భారతీయ-సనాతన-ధర్మం

అమరనధ్ అమర్